Registered No. 1118

విడివర్తిక అణా.

ఆంధ్రపత్రిక

314883

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor:
S. SAMBHU PRASAD

Vol. 27 ★ మదరాసు 20-3-41 గురువారము MADRAS, THURSDAY MARCH 20, 1941 ★ No. 342

సరములు - గ్రంథులు



అకాలవార్ధక్యమును నిల్పును. కాయ గ్రంథులకును, శరీరమందలి మిగత అవయవములకును, బలమును, జీవశక్తి నొసంగును. బలహీనత, క్రుంగుబాటులను బోగొట్టి జాపక శక్తిని ఎక్కువచేయును. వార్ధక్యమును బోగొట్టి యౌవనము నొసంగును.

ఈస్టర్న్ చేంబర్ ఆఫ్ మెడిసన్,
తపాలుపెట్టె 250, మద్రాసు.

మదరాసు ఏజంట్లు:-
దాదా అండ్ కంపెనీ,

బెజవాడ యేజంట్లు:-
బెజవాడ మెడికల్ స్టోర్సు,
బెజవాడ.

మా స్టాలును చూడుడు
స్టాల్ నెం. 91 ఓంపోనా
ఎ. యస్. ఐ. ఐ. ప్రదర్శనము
బెజవాడ.

అన్నిఊరుల మందుపాపులలో దొరకును.

అమ్మకానికి పుస్తకములు

శతకమంజరి ప్రాచీన తెలుగు శతకములు వెల రూ. 1-0-0. భక్తిసంపుటము. ప్రాచీనశతకముల క్రోడీకరణము.

బసవపురాణము పాలకురికి సోమనాథ కవి రచించిన ద్విపదకావ్యము. నేటూరి ప్రభాకరశాస్త్రిగారు రచించిన చక్కని, విపులమయిన టీకితో సహితము.
వెల 2-8-0.

అళియరామభూపాలుడు టి. శివశంకరముగారు రచించినది విజయనగరపు రాజుల అళియరామరాయల సమగ్ర జీవితచరిత్ర. త్రివర్ణ, ద్వివర్ణ, ఏకవర్ణ, చిత్రములతో సర్వాంగసుందరముగా ప్రకటితమైన చరిత్ర గ్రంథము. వెల 1-0-0

భగవద్గీత సంస్కృతము వెల రూ-6-0-0, శంకరభాష్యమును, దానికిటీకాతాత్పర్యసహితము బెల్లంకొండ రామారావుగారి చేవ్రాయబడిన భాష్యార్థ ప్రకాశమును విపుల సంస్కృత వ్యాఖ్యానమును గలవు నాలుగు సంపుటములు.

జీర్ణవిజయనగరచరిత్ర కుందూరు ఈశ్వరదత్తుగారు రచించినది. కృష్ణదేవరాయల రాజధానియైన హంపీ విజయనగరము యొక్క ప్రాచీన వైభవమును కన్నులకు కట్టినట్లు వివరించుచున్న చారిత్రకగ్రంథము. అనేక చిత్రములతో సంకలితమైనది.
వెల 1-0-0.

తంజావురాంధ్రనాయకరాజవంశ చరిత్ర పరుగంటి సీతారామయ్యగారు రచించినది. తంజావూరును పరిపాలించిన ఆంధ్రనాయకరాజుల చరిత్రోదంతములు సవిస్తరముగా వివరింపబడియున్నవి. అనేక చిత్రపటములతో సంకలితమై యున్నది
వెల 1-0-0.

ఆత్మకథ గ్రంథకర్త: మహాత్మాగాంధి వెల రూ 1-12-0 నేటి కాలమునకు యుగపురుషుడుగా పరిగణింపబడుచున్న గాంధీమహాత్ముని యొక్క సమగ్రమైన జీవితచరిత్రఇది. శతావధాని నేలూరి శివరామశాస్త్రిగారు దీనినిసరళమై మృదుమధురమైనశైలిలో ఆంధ్రీకరించి యున్నారు. రెండు సంపుటములు.

చెలియలికట్ట (గ్రంథకర్త: విశ్వనాథసత్యనారాయణ) వెల రూ 0-8-0 ఇది యొక సాంఘికనవల. స్త్రీ విద్య, స్త్రీ స్వాతంత్ర్యము మొదలైన మహిళాసమస్యలు దీనిలో చర్చింపబడియున్నవి. మనోహరమైన కథ. రచనయందును, పాత్రపోషణయందును క్రొత్త పోకడలు గలిగి ఈ నవల చదువుటకు ఇంపుగా నుండును.

ఆంధ్రగ్రంథమాల
7, తంబుశెట్టివీధి, మద్రాసు.

మద్రాసు
గవర్నరు
యుద్ధనిధి

"మనము చేసినదానికన్న చేయగల్గినది యింకను యెక్కువ కలదు. యుద్ధము జయప్రదముగా ముగియుటకు యింకను మనము యెట్లు తోడ్పడగలమో అట్లు చేయుభారము మన అందరిపైన కలదు."

హెచ్. ఇ. వైస్రాయి.

దయచేసి మాసవారి చందాలను పంపుడు.

రు 10,000 బహుమతి
జలంధర్ సిటీలో బంగారం తులం 1-కి రు. 2/8-/
ఎవరైనాసరే ఈదిగువ వ్రాసేదాన్ని అబద్ధమని రుజువుపరిస్తే
వారికి రు. 10,000 లు బహుమతి

ఈ బంగారాన్ని తెప్పించుకొన్నవారు మళ్లీ మళ్లీ దీనికోసం వ్రాస్తున్నారు. త్రియుతులైన హజారీలాల్ చాల్లాగారు పశాకోటనుంచి వ్రాసినదాన్ని చూడండి: "మీరు పంపిన 'ప్యారిస్ కొత్త బంగారం' పార్సిలు అందినది. ధన్యవాదాలు. ప్యారిస్ కొత్త బంగారానికీ అసలు బంగారానికీ లేశమైన భేదం లేకపోవడం చూసి చాలా సంతోషమైంది."

ఈ బంగారాన్ని ఒరపిడి రాతిమీద గీస్తే అసలుబంగారంలాగే గీతపడుతుంది. అసలుబంగారాన్నిలాగే దీన్ని తెగగొట్టవచ్చు, కరిగించవచ్చు. అన్నిరకాల ఆభరణాలనూ దీనితో చేయించుకోవచ్చు. తు॥ 1-కి రు 2-8-0 ఇస్తున్నాము. 3 తు॥ బంగారం రు 7. 6 తు॥ రు 13. 40 తు॥ రు. 80 లు. పంపినది పసందు కాకపోతే ఖరీదు వాపసు చేస్తాము. త్వరగా తెప్పించుకొనండి.

ముఖ్యగమనింపు:—3 తులాలుగాని 6 తులాలుగాని తెప్పించుకొనేవారికి పోస్టుఖర్చు ఉచితము.

Sole Agents:
AMERICAN TRADING CO, (A. P.) JULLUNDUR CITY.



ఆంధ్రవాఙ్మయసూచిక

1927 - వ సంవత్సరము వరకును ముద్రితములై నట్టియు, అముద్రితములై వివిధభాండాగారము లందున్నట్టియు ఆంధ్రగ్రంథముల పట్టిక. వెల 1-0-0

ఆంధ్ర గ్రంథమాల, 7, తంబుశెట్టి వీధి, జి. టి. మదరాసు.

ఆంధ్రపత్రిక చందా
6 నెలలకు ... రు. 12-0-0
12 నెలలకు ... రు. 21-0-0

ఆంధ్రవారపత్రిక
సం॥ చందా రూ. 4-0-0
సంవత్సరమునకు తక్కువచందాకు పంపబడదు.

ఆంధ్రపత్రికా కార్యాలయము, నెం. 7, తంబుశెట్టివీధి, మద్రాసు.

ఆంధ్రపత్రిక

వృష సంవత్సరాది సంచిక

[కొన్ని ముఖ్య వ్యాసాలు]

నన్నయకు పూర్వము ఆంధ్రభాష, పూర్వపు తెలుగు శాసనములు	—శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ
ఆంధ్రోద్యమము, పూర్వాపరములు	—శ్రీ భావరాజు వెంకటకృష్ణారావు
ద్రావిడభాషలలో ఏది పురాతనమైనది?	—కీ॥ శే॥ కొమర్రాజు లక్ష్మణరావు
జీవుడి యిష్టం (కథ)	—శ్రీ విశ్వనాథ సత్యనారాయణ
కూచిపూడి భాగవతులు	—శ్రీ తాండవకృష్ణ
బాల [నాటిక]	—శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి
న్యాయశాస్త్ర చరిత్రము	—శ్రీ పేరి లక్ష్మీనారాయణశాస్త్రి
హైదరాబాద రాష్ట్ర విద్యాసమస్యలు	—శ్రీ సురవరము ప్రతాపరెడ్డి
కాకతీయులు, దక్షిణదేశపాలకులు	—శ్రీ మారేమండ రామారావు
ఆంధ్రుల అడుగుజాడల్లో సింహళదేశము	—శ్రీ రంగారావు నిప్పాణి
అమాయకుడు [కథానిక]	—శ్రీ కొడవటిగంటి కృష్ణమూర్తి
భారతజాతీయత, భూతభవిష్యత్తులు	—శ్రీ ఇట్టాభి సీతారామయ్య
వైదికుల పరిభాషలు	—శ్రీ రుక్మిణీనాథశాస్త్రి
చెన్నపట్టణము, దాని పూర్వచరిత్ర	—శ్రీ దిగవల్లి వెంకటశివరావు
చిలక [కథానిక]	—శ్రీ నోరి నరసింహశాస్త్రి
ఆంధ్రదేశంలో ఆయుర్వేదోద్యమం	—'వైద్యశాస్త్రి'
చేతికాగితపు పరిశ్రమ	—శ్రీ భావరాజు వీరాజు
ఆంధ్రదేశంలో అద్దకపు పరిశ్రమ	—శ్రీ ఆచంట లక్ష్మీనరసింహము
వ్యవసాయము, పశుపతి	—శ్రీ మోచెర్ల దత్తాత్రేయులు

ప్రతులకు త్వరపడండి; ఆలస్యం ఆశాభంగానికి కారణం కావచ్చు.

ఆంధ్రపత్రిక ::: తపాలాపెట్టె 212 ::: మద్రాసు.

ఆంధ్రపత్రిక

ఫిలింబాలటు

1940 లో విడుదల అయిన చిత్రాలలోనూ, అందులో పనిచేసిన డైరెక్టరు, నటీనటులలోనూ నాకు అధికంగా నచ్చిన వారు:

(1) నటి.....
(2) నటుడు.....
(3) డైరెక్టరు.....
(4) చిత్రం.....

సంతకం, చిరునామా

.....

.....

ఈఫారంమీదగాని, దీనికి నకలు ఫారంమీద గాని మీకు నచ్చినపేర్లు వ్రాసి అవి మీ ఊరిలోవుండే ఆంధ్రపత్రిక ఏజెంటుకు అందజేయండి. లేదా ఈ క్రిందిఅడ్రసుకు మాకు నేరుగా పంపండి.

ఫిలింబాలెట్, ఆంధ్రపత్రిక,
7, తంబుశెట్టివీధి, మద్రాసు.

కావలెను

సిల్కు, నూలు, వులెన్ గుడ్డలకు ఏజంట్లు కావలెను. మరతులు సరసము. శాంపిల్సు ఉచితం. అల్లికవస్తువులుకూడా శాంపిల్సుతో పంపబడును.
Girson Knitting Works, Ludhiana.

అద్భుతమైన 2 వ వారము
శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
16-3-41 ఆదివారం
మొదలు
డాక్యుమెంటరీవారి
మహాత్మాగాంధి
(తెలుగులో)
ఇందలి పాటలు శ్రీ నాగయ్య, శ్రీమతి కన్నాంబ, సూర్యకుమారి గార్లచే పాడబడినవి.

మహాసూర్యావర్తి
వైద్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్షరసాయనశాల, ముక్త్యాల.

కావలెను

పటాలమువద్ద లోటీలు (మలము, మురికి శుద్ధిచేయువారు) కావలయున్నది. నెలకు జీతము రు. 15-0-0 భోజనము, బట్టలును ఉచితముగా ఇవ్వబడును. యుద్ధము తీరిన పిమ్మట, డిస్చార్జులో పోవువారికి, ఒక్కొక్క సంవత్సరము, సేవచేసి యుండిన యెడల, ఒక్కనెల జీతము గ్రాట్యూఇటీ (ఇనాము)గా ఇవ్వబడునట్లు తెలియుచున్నది. పని కావలసినవారు రిక్రూటింగు ఆఫీసు బెంగళూరుకి అర్జీ వ్రాసుకొనవలయును.

నోటీసు

కాకినాడ డి॥ ము॥ కోర్టులో
స్మాల్ 390 ఆఫ్ 1940
వాది:—ది మద్రాసు పీపిల్స్ బ్యాంక్, లిమిటెడ్ (In Liquidation).
ప్రతివాదులు:—భద్రా అండ్ కో.

ఈనంబరులో వాది రు 179-7-9 లకు ప్రతివాదులపైన దావా చేసియున్నారు. ఈ దావా claim ను సరించిన్ని వాది I. A. 628/40 రుద పెట్టిన పిటీషను సరించిన్ని ది 17-4-1941 సం॥రం తేదిని 2-వ ప్రతివాది appearance సు హీరింగు అయివున్నది. ఆ తేదికి 2-వ ప్రతివాది యినుమర్తి రామచంద్రరాజు హాజరుకానియెడల కోర్టువారు లా ప్రకారం తీర్మానించెదరు.

కాకినాడ, 17-3-41. } దువ్వూరి కృష్ణమూర్తి, వాదిప్లీడరు.

నోటీసు

గుడివాడ డి॥ ము॥ కోర్టులో
O. S. 51/1941,
Between,
వాది:—తాడికొండ శ్రీరామమూర్తిగారు.
And
ప్రతివాదులు:—ఉప్పలపాటి సాగన్నపంతులు.

ఈనెంబరు దావాలో 2-వ ప్రతివాది అయిన జన్ను నాగభూషణమునకు దావా సమ్మను యీపత్రికలో ప్రచురపరిపించగలందులకు వుత్తరువులు అయినవి. గనుక వాయిదాఅయిన ది 1-4-1941 తేది పగలు 10 గంటలకు సదరు 2-వ ప్రతివాదికి గల ఆక్షేపణలు సదరు కోర్టువారితో మనవి చేసికోవచ్చును. లేనియెడల 2-వ ప్రతివాదిని యక్సుపార్టీ చేయబడునని పెల్లడించుటమైనది.

కూచిభొట్ల మార్కండేయశాస్త్రి,
వాదితరపున వకీలు.

ప్రకటన

సామర్లకోటలో నావల్ల యింతవరకు నడుపబడుచున్న బోన్సు మిల్లు (Bone Mill) & ట్యానరీయున్ను (Tannery) ది 31-3-1941 తేదీతో ఆపుచేసి అద్దెకు యిచ్చివేయ నైయున్నాను గావ వలయువారు స్వయముగా వచ్చి నన్ను కలసి మరతులు మాట్లాడుకొనవచ్చును. ఇంతవరకు నిలవలోవున్న యెముకల ముక్కలు (Crushed Bones sizes) సైనుచేయబడిన చర్మములు తగు ధరలకు విక్రయించబడును. కావలసినవారు స్వయంగా వచ్చిగాని కరస్పాండెన్సుద్వారాగాని వివరములు తెలిసికొనగలరు.

ఇట్లు,
సౌదాగర్ షేక్ అబ్దుల్లా సాహేబు,
సామర్లకోట,
తూ॥ గోదావరిజిల్లా.

మహాత్మాగాంధిగారి జీవితము
(తెనుగు చిత్రము)
వెలువడు తేది 27-3-41, గురువారము
చిత్తూరు శ్రీ గురునాథ టాకీసులో
(తప్పక చూచి విని ఆనందింపదగినది.)

ఇన్ ఫెన్ టోన్

ఇన్ ఫెన్ టోన్ యేపాలలో కలిపి యిచ్చినను శిశువులకు తల్లిపాలతో సమానముగా బలమిచ్చును. చంటిపిల్లలకు వచ్చు వ్యాధులను రానీయకుండ చేయును. కమిస్టు లందరి వద్ద దొరుకును.

వ్యసనపాసలేహ్యం

క్షయ, దుర్బలత్వము, దగ్గు, కఫము మొదలైనవాటిని లండించి రక్తవృద్ధినిచ్చును. తు॥ 20 కి॥ రు 1/4 స్పెషల్ ప్రత్యేకము. పి. శ. ఏ. అండు కో ఆయుర్వేదసమాజం, పెరిదేసి, నెల్లూరుజిల్లా, నెం. 4

ఆంధ్రదేశ వార్తలు

మదనపల్లి

మార్చి 18:—మదనపల్లి తా॥ కురబలకోట గ్రామములో ప్రముఖపౌరుడైన కామశెట్టి చిన్నరాగప్పగారు మొన్నటి దినము స్వర్గస్థులైరని తెల్పుటకు విచారముగ ఉంది. వీరికి ఇద్దరు కుమారులు ఒకకూతురు ఉన్నారు. (స్వ వి)

గుంటూరు

మార్చి 18:—గుంటూరుజిల్లా రెడికల్ డెమాక్రాటిక్ పార్టీ, నిన్న స్థాపింపబడెను శ్రీయుతులు పి. నాగేశ్వరరావుగారు అధ్యక్షులుగను, శ్రీయుతులు యల్. యస్. రావు, జనరల్ కార్యదర్శిగను, శ్రీయుతులు జి. వి. కృష్ణరావు, యం రంగయ్య, కార్యదర్శులుగా ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

ఎలమంచిలి

మార్చి 17:—నిన్న సాయంత్రం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు తా॥ మహాజనసభ డిలిగేట్ ప్రెసిడెంటు అగు శ్రీ అప్పలనీ భట్టంగారి అధ్యక్షతను జరుపబడి 1939-40 సం॥ రం తా॥ ఆడిట్ రిపోర్టు అంగీకరింపబడి, బ్యాంకునకు వచ్చిన నికరలాభము రు 609 లు లోను రు 152-4-0 లు రిజర్వు ఫండు క్రిందను, మిగిలిన రు 456-12-0 లు షేరుహోల్డర్లకు డివిడెండుక్రింద పంచిపెట్టుటకును, ప్రస్తుతము అమలునందున్న రు 100 కి రు 6-4-0 లు వడ్డీరేటు హెచ్చింపకుండుటకు తీర్మానింపబడెను. (స్వ వి.)

నంద్యాల

మార్చి 18:—లైసెన్సు లేని తుపాకులు మున్నగు ఆయుధముల స్వాధీనపర్చుకొనుటలో "బ్రాస్-పై" విధానమునుపరించి, పార్నిపాడు గ్రామమున గత మాసమునందు 3 రివాల్వర్లు, ఒక సింగిల్ బ్యారల్ మజిల్ లోడింగు తుపాకి, 5 కర్నాటిక్ తుపాకులు మొత్తము 9 ఆయుధములు పోలీసువారిచే స్వాధీనపరుచుకొనబడెను. జనవరి మాసము నుండి ఇయిలకుంట్ల సర్కిలునందు 20 ఆయుధములు స్వాధీనపరచుకొనబడినట్లు దెలియనగుచున్నది.

శ్రీయుత ప్రభాకర ఉమామహేశ్వర శాస్త్రి గారు గత వారంరోజులనుండియు యూపురమున హిందూమత ధర్మోపన్యాసముల గావించిరి. (స్వ. వి.)

బందరు

మార్చి 18:—బందరులోని బృందావన టాకీస్ లిమిటెడ్ వారి షేరుహోల్డరులసభ 16 వ మార్చి సాయంకాలము టాకీభవనమందు జరిగెను. యిట్టి టాకీహక్కునుపంటిది మనరాష్ట్రములో నెక్కడాలేదు. యీ టాకీస్ షేరుహోల్డరులు చాలాకాలము తగాదాలుపడి, సంస్థను సక్రమముగా జరుపుట కవకాశమిచ్చుటకు యావత్తు భారమును శ్రీ నాగపోతరావు సాహుకారిగారిపై వైచుటకు తగాదాపడుతున్నవారు తమ పేర్లను శ్రీ నాగపోతరావుగారికి ట్రాంసుఫరు చేసినట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

గుడివాడ

మార్చి 18:—నిన్నరాత్రి గుడివాడ మునిసిపలుసంఘ సమావేశము శ్రీ తుమ్మల రామబ్రహ్మంగారి అధ్యక్షతక్రింద సమావేశమై, గుడివాడయందున్న పార్కునందు మునిసిపలు చిత్రపటశాలయమును స్థాపించుటకు తీర్మానించిరి.

గుడివాడపట్టణ విస్తీర్ణంగా సర్వేచేయుటకుగాను ప్రభుత్వమువారు వేసిన రు 9000 లు అంచనాను మునిసిపాలిటీవారు మంజూరుచేసిరి.

మునిసిపలు సభ్యత్వమునకు రాజీనామా లంపిన నలుగురు కాంగ్రెసు కౌన్సిలరులు రాజీనామాలను అంగీకరించుమా తీర్మానింపబడెను. (స్వ. వి.)

భీమవరం

మార్చి 18:—శ్రీ గొలగానిరాములు పిల్లిగారి ఆహ్వానమీద భీమవరం గాంధీచౌకునందు, శ్రీ బొండాడ సింహాచల ఆచార్యులు గారి అధ్యక్షతను భీమవరం కూలీల మహాజన సభ జరిగినది.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు చాల ప్రతికూలముగా ఉన్నందువల్ల, కూలీలు కష్టజీవులు తిండిలేక మలమల మాడిపోవుచున్నారనిన్నీ కష్టజీవుల యిక్కట్టును పరిశీలించి, వారికి భుక్తికి యిబ్బందిలేని పరిస్థితులు కల్పించవలసిందనీ ప్రభుత్వమును కోరుతూన్నూ, మరికొన్ని తీర్మానాలు గావింపబడెను.

భీమవరం తాలూకా త్రోవ్విడి గ్రామంలో, పెద్ద భూకామందుల సమావేశము శ్రీ టి. లక్ష్మీపతిగారు (అగ్రికల్చరలిస్టు మాజిస్ట్రేటరు గారి అధ్యక్షతను సమావేశమై, ఆకుమళ్లు, అభివృద్ధి, విత్తనములు, నివిధరకముల పంటలు, వీటిని అభివృద్ధిచేయు విషయమై చర్చ జరిగినది. (స్వ. వి.)

బెజవాడలో తక్కరు బాబాగారు

బెజవాడ, మార్చి 17:—ఆల్ ఇండియా హరిజనసేవక్ సంఘ కార్యదర్శి తక్కర్ బాబాగారు తూర్పు గోదావరిజిల్లా ఎజన్సీలోగల మాడుగులయందు జరుగబోవు అడివిజాతుల వారి సభకు గాను వెళ్లుటకుగాను డిల్లినుంచి ఈరోజున బెజవాడ వచ్చిరి. తక్కరు బాబాగారు బెజవాడ తన పాకీవారిని గురించి మునిసిపల్ కమీషనరుగారితో మాట్లాడి పాకీవారు నివసించు స్థలములున్ను, హరిజన హాస్టలు అంజనాదేవి ఆదిఆంధ్ర బాలికావసతిగృహము మొదలుగాగలవి చూచి బుద్ధవరం వగైరా గ్రామాదులలో హరిజనసేవక సంఘము వారిచే హరిజనుల నిమిత్తం త్రవ్వించబడిన బావులు చూచివచ్చిరి. ఈరాత్రి రాజమండ్రి వెళ్లు పాశింజెరులో ఎజన్సీ సభలకు వెళ్లెదరు. (స్వ. వి.)

* * *

బెజవాడ భారత మహిళా మండలి

మార్చి 16:—బెజవాడ భారత మహిళా మండలివారి 13 వ వార్షికోత్సవము బెజవాడ భారత మహిళా మండలియొక్క భవనమందు కనుపర్తి వరలక్ష్మమ్మగారి అధ్యక్షతను జరిగెను. ప్రథమమున సదరు మండలియొక్క గౌరవ కార్యదర్శిని తుర్లపాటి రాజరాజేశ్వరమ్మగారు వారి కార్యదర్శి రిపోర్టును చదివిరి. అందు రాబడిన ఆదాయ ఖర్చులున్ను, మొదటినుండి ఈసంఘమునకు చ్చిన స్థిరాస్తి వివరములున్ను వుండెను. (స్వ. వి.)

* * *

బెజవాడలో నూలువడకు పోటీ

మార్చి 16:—బెజవాడ అన్నదాన సమాజభవనమందు బెజవాడచర్కాపాఠశాలవారి నూలువొడుకు పోటీ పరీక్షలు జరిగెను. అందు గెలుపొందినవారికి బహుమతు ఇచ్చుటకుగాను అయిదు రాటనులు పోలంగిసతిగారు ఇచ్చిరి. ఈ వడుకు పోటీపరీక్ష కేంద్రమునకు శ్రీ దేశభక్త కొండ వెంకటప్పయ్యపంతులుగారు అధ్యక్షతవహించిరి. బెజవాడ మునిసిపల్ చైర్మెన్ సి. రాజగోపాలాచారిగారు ప్రారంభోత్సవము జరిపిరి.

ఈ నూలు వొడుకు పోటీయందు మల్లెల అనుసూయగారికి ప్రథమ బహుమతి, గొల్లపూడి వెంకటసుబ్బయ్యగారికి రెండవ బహుమతి వచ్చెను. వీరి వుభయులకి పోలంగి సతిగారు బహుమతి ఇచ్చినవాటిలో రెండు రాటనులు దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులుగారిచే బహుమతులు యివ్వబడెను.

వెనుకొండ

మార్చి 17:—స్థానికబోర్డు హైస్కూలు యొక్క వార్షికోత్సవము నిన్నటిదినం జరుపబడెను. రావు సాహెబు యస్. వెంకటేశముగారు అధ్యక్షత వహించిరి.

ప్రధానోపాధ్యాయులు శ్రీ. పి. రాఘవేంద్రాచార్యులు పాఠశాల వార్షిక నివేదికను చదివిరి. పోటీలయందు గెలచిన బాలురకు బహుమతులు పంచిపెట్టబడెను.

వెనుకొండ బీదబాలుర సంఘపు పదునెనిమిదవ వార్షికోత్సవము నిన్నటిదినము ఈవార్షికోత్సవము తోపాటుజరుపబడెను.

నిన్నటిదినం, యీ యూరి కో ఆపరేటివు టౌనుబ్యాంకునందు, వెనుకొండ కో ఆపరేటివు యూనియన్ మహాజన సభ శ్రీ పాణ్యం వెంకట రమణశాస్త్రులు బి. ఎ. బి. యల్ గారి అధ్యక్షతను జరిగి, పై యూనియనుకు శ్రీ. డి. వెంకటరావుగారిని అధ్యక్షులుగను, శ్రీ. పి. అప్పిరెడ్డిగారిని శెక్రటరీగను, జి. అణ్ణెప్ప, కే. శ్యామరావు, కె. శంకర రావుగార్లను గవర్నింగుబాడీ మెంబరులుగాను ఎన్నుకొనిరి.

అనంతపురం జిల్లా బ్యాంకుకు శ్రీ. డి శేషప్పగారు టెలిగేటుగా ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

కర్నూలు

మార్చి 18:—కర్నూలు మున్సిపల్ హైస్కూలుయొక్క 81 వ వార్షికోత్సవము మొన్న సాయంత్రం స్కూలుభవనములో అతి వైభవముగా జరుపబడెను. మున్సిపల్ కమీషనరగు వై. గురురెడ్డిగారు అధ్యక్షత వహించిరి. వీరు స్కూలుయొక్క పాత విద్యార్థి.

స్కూలు ప్రధానోపధ్యాయుడగు జి. శివరావుగారు 1940-41 సంవత్సరపు నివేదికను చదువుచు పాఠశాలయొక్క విద్యార్థుల సంఖ్య ప్రతి సంవత్సరము హెచ్చుగుచున్నదనిరి.

ఈ పాఠశాలలో 26 మంది బాలికలు కూడ విద్యనభ్యసించుచున్నారు. పరీక్షలలో ప్రథమమున వచ్చినవారికి బహుమతులు పంచిపెట్టబడెను. (స్వ. వి.)

శ్రీ దుర్భా సుబ్రహ్మణ్యశర్మ

నెల్లూరుపౌరుల అఖండ సన్మానము

కృతిసమర్పణ మహోత్సవము

చిత్రపటము బహిరంగపరుపబడుట

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, మార్చి 18:—ఈనెల 16 వ తేది ఆదివారము, పండిత కవిప్రకాండులును, ఉపాధ్యాయవతంసులును అగు బ్రా॥ దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారిని సన్మానించుటకు పురమందిరమున ఉదయమును, సాయంకాలమును, బ్రహ్మాండమైన సభలు జరిగెను. ఈరెంటికిని మద్రాసు పచ్చయప్పకళాశాల ప్రిన్సిపాలు రావుబహద్దర్ దిట్టకవి సుబ్రహ్మణ్యశర్మగారు అధ్యక్షత వహించిరి. పురప్రముఖులును, పండితులును గాక, మండలాంతరములనుండియు పండితులు విచ్చేసియుండిరి.

సభ మంగళవాద్యములతో 8 గంటలకు ప్రారంభమయ్యెను. శ్రీ శర్మగారు అధ్యక్షపీఠ మలంకరించి, తమకు ఆంధ్రమున మాటలాడుట యలవాటు లేదనియు, తాను జెప్పదలచుకొన్న విశేష విషయము లేమైనన్ను, కడపట నింగ్లీషులోనే చెప్పెదననియు, దెలిపిరి.

కృతి సమర్పణము

మోచర్ల రామకృష్ణకవిగారు (వకీలు) తన గురువు దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారి వలన దనకొదవిన కవిత్వసాహిత్యాది లాభము నుడువుచు, 'ఆత్మబోధ' నుండి పదిపద్యములు చదివి, యర్థము జెప్పి, అంకితముగా దాను వ్రాసిన రెండుపద్యములు పఠించి పుస్తకము శర్మగారికి ఫలపుష్పతాంబూల వస్త్రాద్యమూల్యోపహార పూర్వకముగా సమర్పించిరి. శర్మగారును గ్రహించిరి.

ప్రశంసలు

పిమ్మట శ్రీ కళాప్రపూర్ణ జనమంచి శేషాద్రిశర్మగారు వేటూరు ప్రభాకరశాస్త్రిగారు, మండలిక వెంకటశాస్త్రులుగారు, ఒంగోలు వెంకట రంగయ్యగారు, పర్యాగ వెంకటరామశాస్త్రిగారు కోటనరసింహం పంతులుగారు శ్రీ శాస్త్రిగారి పాండిత్యమును ప్రశంసించుచు శ్రీ రామకృష్ణయ్యగారి కవిత్వమును శ్లాఘించుచు మాట్లాడిరి.

సాయంకాలము సభలో డా॥ సి. ఆర్. రెడ్డిగారు, పానుగల్ రాజాగారు మామిడిపూడి వెంకట రంగయ్యగారు మలాది సూర్యనారాయణశాస్త్రిగారు (వాల్తేరు) డా॥ చిలుకూరు నారాయణరావుగారు (అనంతపురం) టి. వేంకటరత్నం (గుంటూరు) యం. రామానుజులునాయుడుగారు (మధురాసు) గరిమెళ్ళ కృష్ణమూర్తిగారు యం. ఏ. బి. యల్. (తిరుపతి) కే. మల్లికార్జునాచార్యులు, రాయసం వెంకట శివుడుగారు (రిటైర్డు ప్రిన్సిపాలు), డాక్టరు డి. రాఘవరావు (వాల్తేరు) మొదలగువారు సభావిజయము కోరుచు పంపిన సందేశములు చదువబడెను.

చిత్రపట ఆవిష్కరణము

శ్రీయుతులు ముంగమూరు సుబ్బారావు పంతులుగారు శర్మగారి యద్భుత ప్రతిభను గొనియాడి, గౌరవనీయులగు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి C. B. E. గారిని శర్మగారి చిత్రపటము నావిష్కరింపుడని కోరిరి. రెడ్డిగారు జీవితచరిత్రమున గొన్ని ముఖ్య ఘట్టములు జదివి వీరిని సింహపురి పౌరులు కొంత విలంబనమైనను నేటికేని యథాశక్తి సమ్మానింప గలుగుట చేత ధన్యులైరనిరి. శర్మగారిది విద్వద్వైదిక వంశమనియు, వారిచెంత కవితాభ్యాసముచేసిన వారిలో పెక్కురు సుప్రసిద్ధులు కలరనియు, వారు దిద్దిపెట్టిన ఉపోద్ఘాతములు వ్రాసిన, కృతి కర్తలు వారిని గురువుగా బేర్కొన్న గ్రంథములు అనేకములనియు, శర్మగారికి ఆబాల్యము చతుర్విధ కవిత్వములలో నభ్యాసము కలదనియు, భాషాత్రయమున బహువిధముల పరిశ్రమించి కవితా విమర్శనాదికర్తలచే నెల్లూరి కీర్తి పెంపొందజేసినారనియు, స్వయం కృషిచే నింత ప్రజ్ఞబడయుట శర్మగారి వంటివారికే సాధ్యమనియు, వారి లౌకికోద్యోగము నాటి కొన్ని విషయములను తాను విన్నవానిని. వివరించిచెప్పి సభ్యజనుల కరతాళధ్వనులు మిన్నుముట్టుచుండ శర్మగారి రూపపటము బహిరంగపఱచిరి.

కాలేజి ప్రిన్సిపాలు యం. యస్. రాఘవగారు శర్మగారి యొజ్జనమువల్ల వారికే కాక పండితపదవికే గౌరవము లభించెననిరి.

సన్మానాలు

ఫలతాంబూలసహితముగా పొరపక్షమున నూట పదారు రూప్యములును, పూర్వవిద్యార్థుల పక్షమున ఎబది రూప్యములును అధ్యక్షులు శర్మగారికిని అందించిరి. కడమ నూట యేబది రూప్యములు వారి పేర బహూకరణము ప్రతి వత్సరము కళాశాల విద్యార్థికొకనికి నీయ మూలధనముగా శక్రటరీగారికిని అందించిరి.

శర్మగారి ప్రత్యుత్తరము

నేటి ప్రశంసావర్షమున దడిసి నేను వడవడ వడకుచున్నవాడను. దిగ్దంతుల వంటి పండితులు నాకవిత్వమును ప్రశంసించుటయే గాక 'అభినవ తిక్కన' అని పలుమారు స్మరించుటయు, అద్వితీయ పాండిత్యముచే విమర్శనై పుణిచే - నేనేమో కొండలు పిండిచేసితినని చెప్పుటయు మామండలము వారి పొగడికయేయైన అది అభిమాన ప్రేరితము గావచ్చును. నేడు నేను అంగీకరించిన ఆత్మబోధలో నన్ను భక్తిజెద్దల గొల్చి బ్రహ్మానుభవమహోత్సవము నెఱింగిన తత్త్వదర్శియని పరకవిగారు స్తోత్రము జేసిరి. బ్రహ్మసాక్షాత్కారము స్థిరపడని నన్ను తత్త్వదర్శియనుట కన్న తత్త్వజిజ్ఞాసువనుటయే శ్రేయము. నేను గురువులేకయే యింత తత్త్వజ్ఞాన మధిగమించుట వింతయని కొందఱభినందించిరి. నాకు గురువులేరన్న మాట నిక్కముగాదు. కొండొక మహాపురుషుని చరిత్రమునకు నేను వ్రాసిన పీఠికలో వారి పేరబరగు పుణ్యాక్షరముల స్మరించియేయున్నాను. సకలపాపనిర్హరణముగా వారి పేరు నేను మరల స్మరించుచున్నాను. నాకు అద్వైతవిషయమున జ్ఞానమేలేశమున్నను అది బ్రహ్మభూతులైన శ్రీ సోమపూడి లక్ష్మీనారాయణ పాదులవారు నాకు గావించిన యనుగ్రహమే. రామకృష్ణయ్యగారు నాశక్తి బహువిధముల నుగ్గడించియున్నారు. అదిసత్యమైనను కాకున్నను, గురువుదయగల భావముంబట్టియే శిష్యునకు ఫలసిద్ధి యగును. అని రామకృష్ణయ్యగారి నాశీర్వదించుచు తాను వ్రాసిన పద్యపంచకము స్వయము జదివి సభ్యులకు వినిపించిరి.

అధ్యక్షుని అంత్యోపన్యాసము

ఆవల అధ్యక్షులు ఆంగ్లమున నుపన్యసించుచు కవిత్వమనినేమో, దాని బాహ్యాభ్యంతర స్వరూపమెట్టిదో, వ్యక్తుల అనుభవమునకును దానికిని గల సంబంధమెట్టిదో విశదపఱచి, శర్మగారు కొంచెమే వ్రాయుటకు కారణము వారి తత్త్వశాస్త్ర ప్రియత్వము కానోపునన్న విషయము విమర్శించిరి. శర్మగారికి జరిగిన అర్హసత్కారమునకు దన అపార సంతోషమును దెలిపుచ్చిరి.

సింహపురి వారు భాషారాధకులను గౌరవించుటకు వారి ఉచితజ్ఞతను మెచ్చుకొనిరి. జీవితమునకు బరమార్థమైన తత్త్వదర్శనము,వంక మరల్పగల "ఆత్మబోధ" వంటి గ్రంథములు అమూల్యములనిరి. శ్రీయుత నేలనూతల సుబ్బరాయుడుగారి వందన సమర్పణములతో సభ ముగిసెను.

ఏలూరు సాహిత్య మండలి

ఏలూరు, మార్చి 18:—ఏలూరు సాహిత్య మండలి సర్వ సభ్య సమావేశ మొకటి నిన్న శ్రీ బొడ్డు బాపిరాజుగారి (ఉపాధ్యక్షులు) అధ్యక్షతను జరిగెను.

నూతన సంవత్సరమునకు శ్రీ చుండూరు శ్రీరాములుగారి రధ్యక్షులుగాను, శ్రీ బొడ్డు బాపిరాజుగారు ఉపాధ్యక్షులుగాను, శ్రీ కాంద్రేపల రామచంద్రరావుగారు, శ్రీ నుత్తిన సుబ్రహ్మణ్యంగార్లు కార్యదర్శులుగాను, శ్రీయుతులు భావరాజు సుబ్బారావుగారు, శ్రీ సోమంచి లింగయ్యగారు, శ్రీ బి. వి. శింగరాచార్యులుగారు, కా. ని సభ్యులుగాను ఎన్నుకొనబడిరి.

ఈ సాహిత్య మండలి వార్షికోత్సవము 1941 ఏప్రెలు నెల మూడవ శని, ఆదివారములందు జరిపింపగలందులకు తీర్మానింపబడినది. (స్వ. వి.)

... మనకి ముఖ్యంగా మంచి సబ్బు కావాలి. సన్ లైట్ సబ్బు ఉపయోగిద్దాం. నాకు తెలిసిన వాట్లల్లోకి ఇదే శ్రేష్ఠమైంది. ఇది ఎంత త్వరగాను, సులభంగాను, మనబట్టల్ని శుభ్రపరుస్తుందో నీకేంతెలుసు. దీన్ని ఉపయోగించిన తర్వాత బట్టల్ని చాలా నేపు ఉతకక్కర్లేదు. ఇది ఖర్చుకూడా తగ్గిస్తుంది. దీని సువాసన పిల్లలకి ఎంతో ఇష్టం. ఎంత లేత చర్మానికైనా హాని కలిగించదుగదా! సన్ లైట్ సబ్బునే మాఇంట్లో ప్రతిపనికి వాడతాను."

సన్ లైట్ సబ్బు

LEVER BROTHERS (INDIA) LIMITED

S. 26-381 TL

7 ఏండ్ల బాలుని గొంతు పిసికి చంపుట

హిందుపురములో అమానుషకార్యము

హంతకునకు మరణదండన

(స్వకీయవిలేఖరి)

అనంతపురము, మార్చి 18:—సొమ్ములను అపహరించుటకై ఏడేండ్లపిల్ల వాణ్ణి గొంతుపిసికిచంపినందుకు హిందూపురం తాలూకా కింకెరగ్రామవాసి యగు హనుమంతు అనువానికేసులో అనంతపురంజిల్లాజడ్జి జనాబ్ యూహ్యాలీసాబ్ గారు నిన్నటిదినం తీర్పుచెప్పుచూ మరణదండన విధించిరి.

రామకృష్ణయ్య అనుపిల్లవాడు 8-1-41 తేదీన,తనతల్లిని మురికిబట్టలతో చాకిరేవునకు పోయి చాకలివానికి ఇచ్చుటకు పోవుచుండగా, హనుమంతు, వానిని దోవలోపట్టుకొని, వానిగొంతుపిసికి పైనుండిన వగలను అపహరించెనని ఫిర్యాదు. జడ్జిగారు అది అమానుష కృత్యమనియు ఉద్దేశపూర్వకముగనే చేయబడినట్లుగను నిర్ణయించి, ఆసెసర్ల అభిప్రాయముతో నేకీభవించి మరణదండన విధించిరి.

పబ్లిక్ ప్రాసిక్యూటరు పి. బయప్పరెడ్డి (బారట్లా)గారు ప్రాసిక్యూషన్ తరఫునను, శ్రీ యం. నారాయణరావుగారు ముద్దాయి తరఫునను వాదించిరి.

కొవ్వూరు మహిళాసమాజము వార్షికోత్సవము

కొవ్వూరు, మార్చి 17:—ఈ నెల 15 తేదీన కొవ్వూరు మహిళా సమాజపు "త్రివిక్రమభవనము"న వార్షికోత్సవము జయప్రదముగా జరిగినది. సభకు శ్రీమతి రావూరి వెంకటసుబ్బమ్మగారధ్యక్షతను వహించిరి. శ్రీమతి నిడమర్తి వెంకటనరసమ్మగారుప్రారంభకురాలుగానుండిరి. శ్రీమతి బత్తుల కామాక్షమ్మగారు (ఆంధ్రయువతీ సంస్కృతకళాశాల ప్రిన్సిపాలు) మున్నగువారు రాజమండ్రినుండి వచ్చి యుపన్యాసములు నిచ్చిరి. సభకు సుమారు 500 మంది పురస్త్రీలు విచ్చేసిరి.

శ్రీ కామాక్షమ్మగారు, అధ్యక్షులగు వెంకటసుబ్బమ్మగారు సజ్జు సూరమ్మగారు మరకాని తేజోవతి అమ్మగారు ప్రదర్శనము లందు బాల్గొనిన బాలికలకు రజతపతకములు కుంకుమ భరిణలు బహుమానముల నొసంగిరి. (ఉ. వి.)

బండబరువు లాగుపోటి

నంద్యాల, మార్చి 16:—శ్రీ అహోబిళక్షేత్రమునందు ఎద్దుల జతలు బండను లాగుపందెమునం దీ సంవత్సరమున మూడుజతల ఎద్దులు బాల్గొనెను. బండబరువు దాదాపు 4 టన్నులుండవచ్చునని దెల్పబడుచున్నది. ఒక్కక్కజత లాగుటకు 20 నిముషాల కాలము యివ్వబడెను. అందు, నల్లగట్ల గ్రామపు వడ్లపెద్దవెంకట సుబ్బయ్యగారి ఎద్దులజత, మిగిలిన రెండుజతల కంటెను ఎక్కువదూరము బండను నిర్ణీతకాలమున (25 గజముల 6 అంగుళములు) లాగి బహుమతిని బడసెను.

పసుప్రదర్శన కమిటివారు శ్రీయుత వడ్లవెంకటసుబ్బయ్యగారికి ఒక యినుప నాగలిని బహూకరించిరి. (స్వ. వి.)

విశాఖపట్టణం ఉపాధ్యాయ పండిత పరిషత్తు

విశాఖపట్నం, మార్చి 17:—ఉపాధ్యాయ పండిత పరిషత్తు, విశాఖపట్టణ ఉపసంఘసమావేశము ఆంధ్ర విశ్వకళాపరిషత్తు అధ్యాపకులు బ్రహ్మశ్రీ పండిత మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారి అధ్యక్షతను నిన్న జరిగినది.

ఈ దినువవారు నూతన కార్యవర్గముగ ఎన్నుకోబడిరి.

అధ్యక్షులు:—శ్రీ పి. టి. రాజుగారు

ఉపాధ్యక్షులు:— శిరోమణి వడ్లమాని నరసింహశాస్త్రిగారు.

కార్యదర్శి:— విద్వాన్ నిరోగి రామమూర్తి శాస్త్రిగారు.

కార్యనిర్వాహకవర్గము

శ్రీ వేదుల కృష్ణమూర్తిశాస్త్రి, శ్రీ బొల్లాప్రగడ సూర్యప్రకాశరావు, శ్రీ మంథా రాయుడు శాస్త్రి, శ్రీ స్థానాపతి నారాయణశాస్త్రి, మహమ్మద్ సిద్దీఖాన్, రఘునాథమిశ్రో. (ఎ. వి. యస్. కాలేజి, బరియా పండిట్)గార్లు.

చిత్తూరులో మద్యనిషేధ చట్టముక్రింద శిక్షలు

చిత్తూరు, మార్చి 17:—చిత్తూరు తాలూకా నరసింగరాయనిపేట సబ్ ఇన్ స్పెక్టరు శ్రీ. ఎమ్. వెంకటరత్నంగారు నిన్నటిరాత్రి యీ యిలాకా కన్యకాపురం, గొప్పిగానిపల్లి వాస్తవ్యులు మన్నారిగాడు, శంకరపిళ్లె అనువారలు దొంగ సారాయము నుంచుకొని యుండునట్లు తెలసివార్ల యిండ్లను సోదాచేసిరి.

పై ఇద్దరున్ను త్రాగియుండినట్లును, ఇద్దరున్ను కలసి 14 డ్రాములసారాయము నుంచుకొనియుండినట్లున్ను గనుగొని వార్లను అరెస్టుచేసిరి.

ఈదినమువార్లకు చిత్తూరు సబ్ మేజస్ట్రేటుగారు మన్నారుగా డనువానికి 4 నెలలు, శంకరపిళ్లెకు 7 నెలలు కఠినశిక్షనున్ను విధించిరి. (స్వ. వి.)

* * *

చిత్తూరులో నూలువడుకు పోటీ

చిత్తూరు, మార్చి 17:—గత ఆదివారమునాడు జరిగిన పోటీలలో నిన్నటిదినమున్ను చిత్తూరు చరఖా సంఘమున శ్రీ రామస్వామి అయ్యగారికిని, మునిరత్నం అను యువకునికిన్ని పోటీ జరిగినది.

వారిలో మునిరత్నమను నతడు 1-30 ఘంటలకు 840 గజములు నూలును, (అనగా నొకచిలప) వడకెను.

రామస్వామయ్యగా రంతకాలమునకు 750 గజములు నూలును వడికిరి. (స్వ. వి)

రాయచూరు నెక్సను రైల్వేగ్యాంగుకూలీలసమావేశం

గుంతకల్లు, మార్చి 10.—కోసగిలో 16-3-41 తేదీన రాయచూరు నెక్సను రైల్వే గ్యాంగుకూలీలు శ్రీ ఎస్. ఎన్. స్వామిగారి అధ్యక్షతను సమావేశమై యుద్ధము వలన ధరలు హెచ్చినవిగాన తమజీతములు హెచ్చించవలెననియు, పి. డబ్లు యి ఇన్ స్పెక్టరు 6-3-41 తేదీన గ్యాంగుకూలీలు చేసిన అత్యాచారమును ఖండించుచును తమ జీతములు ఆరోనిలో ఇప్పించవలసినదిగను సెలవు న్యాయముగ ఇప్పించవలసినదిగను, మరికొన్ని తీర్మానముల చేసిరి. (ఉ. వి.)

కర్నూలు వీధులలో పిచ్చికుక్కలు

వైద్యశాలలో కుక్కకాటు రోగులసంఖ్య అధికమగుచున్నది

కర్నూలు మునిసిపాలిటీవారి అశ్రద్ధ

(స్వకీయవిలేఖరి)

కర్నూలు, మార్చి 18:—[illegible] యెఱుక్కవను కొలది పట్టణములో పిచ్చికుక్కల సంఖ్య అభివృద్ధి [illegible]న్నట్లు కనబడుచున్నది. ప్రస్తుతం [illegible]త్వఆస్పత్రిలో కుక్కకాటుకై చికిత్స [illegible]దుచున్న రోగులు సంఖ్యకు పట్టి చూడ ప్రజలకు కుక్కలుచేయుచున్న హాని తెల్లమగును. మొన్నటిదినం ఒక బ్రాహ్మణవృద్ధ స్త్రీని ఒకకుక్కకర్చగా దానిని చంపి దాని పైడెడును కూనూరు పంపించి పరీక్షచేయగా అది పిచ్చికుక్కయని తేలినది. యీనెల యిందుకన్న రాబోవు ఏప్రిల్, మే, జూను నెలలోను పిచ్చికుక్కలు యింకనుయెక్కువ కొగలదని ప్రజలుఆందోళనపడుచున్నారు. ముఖ్యముగా వీధులలో తరుచుగా తిరుగు పిల్లలు వీటికి కనబడుచున్నారుగాన వీటిని నిర్మూలించుటకు యింకను ప్రయత్నముగావింప కుండుట చాలశోచనీయము. వీధులలో కట్టెలతోకొట్టి కుక్కలు చంపిన అమానుషమనియు వీటినిచంపుటకు ప్రత్యేకముగా నిర్మింపబడిన గృహము సరిగాపనిచేయనందున మున్సిపాలిటీవారు వీటియందు తగు శ్రద్ధ చూపకున్నారు. ప్రజలు వీటి విషయమయి ఆందోళనచేయుచు పిచ్చికుక్కలను నిర్మూలించుటకు తగుశ్రద్ధ తీసుకొనవలెనని అధికారులకు తెలుపుకొనియున్నారు.

కృష్ణాజిల్లా ప్రథమ హిందీ ప్రచారక సమావేశము

యలమర్రు, మార్చి 16:—దక్షిణ భారతహిందీప్రచారకసభ ప్రధాన కార్యదర్శియైన శ్రీ మోటూరి సత్యనారాయణగారి యధ్యక్షతను కృష్ణాజిల్లా ప్రథమ హిందీప్రచారక సమావేశము జరిగినది.

ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ పొట్లూరి హనుమంతరావుగారు ప్రతినిధులకు స్వాగతపరచుచు యీజిల్లాలో హిందీప్రచారమెట్లు వృద్ధియగుచున్నది వివరించిరి.

తేలప్రోలు, ఉదయభారతి, హిందీ ప్రచారకులగు శ్రీ దిగవల్లి శేషగిరిరావుగారు సభను ప్రారంభించుచు ప్రచారకసంఘ యావశ్యకతను వివరించిరి.

అధ్యక్షులు శ్రీమోటూరి సత్యనారాయణగారు దక్షిణ హిందూదేశమున యేపద్ధతుల ప్రకారము హిందీప్రచారము జరుగుచున్నది వివరించి హిందీప్రచారకులకు హిందీప్రచారముతోబాటు ఆదర్శప్రదమైన యితర కార్యక్రమము కూడా నున్నదనియు వుత్సాహము ఆత్మవిశ్వాసముతో తమ కార్యక్రమమును నెరవేర్చవలసినదిగా విపులముగా ప్రబోధించిరి.

ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారకమండలి కార్యదర్శియగు శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణశర్మగారును, ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘ అర్థదైజరగు శ్రీ వేమూరి ఆంజనేయశర్మగారును జిల్లా హిందీప్రచారకసంఘ యావశ్యకతను గురించి మాట్లాడిరి. (ఉ. వి.)

డాక్టరు పట్టాభి, వెంకటరావుగార్ల అరెస్టు

పట్టాభిగారు నేడే వేలూరు జెయిలుకు తీసికొనిపోబడిరి

విశాఖపట్నంలో శ్రీ కొల్లూరు సూర్యనారాయణ గుప్తగారి అరెస్టు

అన్నపు బాగులేదన్నందుకు రాజమహేంద్రవరము జెయిలులోని సత్యాగ్రహఖైదీలకు అదనపు శిక్షలు

డాక్టరు పట్టాభి అరెస్టు

మచిలీపట్నం, మార్చి 19:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘాధ్యక్షులగు డాక్టరు పట్టాభిసీతారామయ్యగారు నిన్నరాత్రి 11-35 గంటలకు డిఫెన్సు ఆఫ్ రూల్సు 21 (1) వ రూలుక్రింద వారి ఇంటిలో అరెస్టుచేయబడిరి. బందరు సర్కిలు ఇన్‌స్పెక్టరు మద్రాసునుండి వచ్చిన ఉత్తరువుల ననుసరించి అరెస్టుచేసి రాత్రియంతయు రాబర్టుసనుపేటలోని పోలీసుస్టేషనులో నుంచి నేటి ఉదయం బండిలో పోలీసు బందోబస్తుతో బెజవాడమీదుగ వేలూరుకు పంపిరి. డాక్టరు పట్టాభిగారు 3 వ తరగతి రైల్వే కంపార్టుమెంటులో పంపబడిరి. (స్వ. వి.)

శ్రీ కళా వెంకటరావుగారి అరెస్టు

అమలాపురం, మార్చి 20:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘపు ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు నేటిదినము ఇచ్చట అరెస్టుచేయబడిరి. మద్రాసు ప్రభుత్వమువారు పంపిన వారంటుపై వీరు అరెస్టుచేయబడిరని తెలియుచున్నది. వెంకటరావుగారు పోలీసు బందోబస్తుతో మద్రాసు పంపబడుచున్నారు. రేపు ఉదయం మద్రాసు చేరెదరు. రేపు మద్రాసులో విచారణ జరుగును,

మద్రాసు, మార్చి 20:—

మద్రాసుజిల్లా ఆంధ్రకాంగ్రెసుసంఘం కార్యదర్శి ఈ అరెస్టువార్తలను మహాత్మునకు తెలియబరచిరి.

గుడివాడలో సందర్శనము

గుడివాడ, మార్చి 20:—

డా॥ పట్టాభిసీతారామయ్యగారిని నిన్న రాత్రి బందరులో వారియింటివద్ద అరెస్టుచేసి ఈఉదయం 3వతరగతిబండిలో డెటిన్యూగా వెల్లూరుకు దీసుకొనిపోవుచుండగా గుడివాడ స్టేషనువద్ద వారిని సందర్శించుటకుచాలమంది వచ్చిరి. పట్టాభిగారు సంతోషముగా నుండిరి. అందరికిని ప్రత్యభివాదన మాచరించిరి. చిరునగవుతో నుండిరి. రాటాము వడుకుచుండిరి. వారిని గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెసులో వెల్లూరుకు తీసుకొనిపోయెదరని తెలిసినది.

బెజవాడనుంచి ఎక్స్‌ప్రెసుప్రయాణం

బెజవాడ, మార్చి 20:—

నిన్నరాత్రి బందరులో అరెస్టుచేసిన డా॥ పట్టాభిగారిని ఈ ఉదయం ఎక్స్‌ప్రెసులో వెల్లూరుకు తీసుకొనిపోవుచున్నారు. రైలుస్లాటుఫారందగ్గర వారిని చాలమంది కాంగ్రెసుప్రముఖులు సందర్శించిరి. (స్వ. వి.)

బాపట్ల, మార్చి 20:—

డా॥ పట్టాభిగారిని నేడు గ్రాండుట్రంకు ఎక్స్ప్రెసులో మద్రాసుకు తీసికొని వచ్చుచున్నారు. (స్వ. వి.)

శ్రీ కళా వెంకట్రావుగారి అరెస్టు

38-121 భారత రక్షణ నిబంధనలుక్రింద వారంటు

విచారణకు మద్రాసు తీసుకొనివచ్చుట

అమలాపురం, మార్చి 20:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యదర్శియైన శ్రీ కళా వెంకట్రావు (ఎం. ఎల్. ఎ.)గారు కోనసీమ సెంట్రల్ బ్యాంకులో ఉండగా 9 గంటలకు మద్రాసు పోలీసు కమిషనరు ఉత్తర్వుపై భారతరక్షణ నిబంధనలు 38,121 క్రింద అరెస్టుగావింపబడిరి. ఈవార్త పట్టణమంతయు కొద్దిసేపటిలో వ్యాపించిపోయి పెక్కుజనులు చేరిరి. నేటి ఉదయం రాజమహేంద్రవరముమీదుగా మద్రాసుకు గొంపోబడిరి. శ్రీ వెంకట్రావుగారిని రేపు ఉదయము మెయిలులో గాని, ప్యాసెంజరులో గాని మద్రాసుకు గొనిరాగలరు.

శ్రీ వెంకట్రావుగారి సందేశము

అరెస్టుగాకపూర్వము శ్రీ వెంకట్రావుగారు ఆంధ్రులందరు మహాత్ముని సందేశమును పాలించవలసినదిగ కోరిరి.

(స్వ. వి.)

రాజమహేంద్రవరములో శ్రీ వెంకట్రావుగారు

రాజమహేంద్రవరం, మార్చి 20:—

నేటి ఉదయం అమలాపురములో భారతరక్షణ నిబంధనలు 121, 38 (1) (2) క్రింద అరెస్టుగావింపబడిన శ్రీ కళావెంకట్రావుగారు నేటి ఉదయం యిచ్చటకు తీసుకొనిరాబడిరి. రాత్రి మెయిలులో రేపు విచారణకు గానుమద్రాసుకు తీసుకొనిపోబడుదురు.

పశ్చిమ గోదావరిజిల్లా

శ్రీకాకర్లమూడి భాస్కరరావుగారికి శిక్ష

పాలకొల్లు, మార్చి 19:—

పాలకొల్లు పురపాలక సంఘసభ్యుడు శ్రీ కాకర్లమూడి భాస్కరరావుగారు 11 వ తేదీని సత్యాగ్రహముచేయగా నిన్నటివరకు నర్సాపూరు సబ్ జెయిలులో రిమాండులోవుంచి నిన్నటిరోజున నర్సాపూరు జాయింటు మేజస్ట్రేటువద్ద డిఫెన్సు ఆఫ్ ఇండియారూల్సుక్రిందను విచారణచేసి ఒక మాసము కఠినశిక్షను రూ 40 లు జుర్మానాయున్నూ, జుర్మానా చెల్లించకపోతే ఒక వారం కఠిన ఖయిదు వేసి 'బి' క్లాసు రిక మెండుచేసెను. ఈరోజున పూరి ప్యాసెంజరులో రాజమండ్రి తీసుకువెళ్లిరి. (స్వ.వి.)

నరసాపురంలో సత్యాగ్రహముపై న్యూసెన్సుకేసు

నరసాపురం, మార్చి 19:—

ఈమధ్య శివదేవుని చిక్కాలలో యుద్ధవ్యతిరేక ప్రచారమును చేయగా శ్రీయుతుల్యాలి.సూర్యప్రకాశ రావుగారిని పోలీసువారు అరెస్టుచేసి నరసాపురముతీసుకునివచ్చి సబు మేజస్ట్రేటుగారియెదుట వీరి మీద న్యూసెన్సు కేసును బెట్టిరి. సూర్యప్రకాశ రావుగారు న్యూసెన్సు చేయలేద ని యు నేరము చేయలేదనియును ప్లీడరుగారిని పెట్టుకుని వాదించిరి. కాని మా సబుమేజస్ట్రేటు గారు నిన్నటిదినమున వీరికి 10 రూపాయలు జుర్మానాను గాని లేక 15 దినములు విడిచైదునుగాని విధించిరి. వీరు ప్లీడరుగారిచేత మా జాయింటు మేజస్ట్రేటు గారి యెదుట అప్పీలు చేయించెదరని తెలియుచున్నది. (స్వ. వి.)

సత్యాగ్రహసంచారము

భీమవరం, మార్చి 19:—

భీమవరమునకు అయిదు మైళ్లదూరములో గల, శృంగవృక్షంగ్రామంలో 8-3-41 తేదిని సత్యాగ్రహముచేసిన శ్రీ పేరిచర్ల సుబ్బరాజుగారిని పోలీసువారు అరెస్టు చేయనందున ఆనాటినుండి, ఇంటింటికి గ్రామగ్రామమునకు పోయి యుద్ధవ్యతిరేక ప్రచారము గావించుచు ఈనాడు భీమవరం వచ్చినారు. భీమవరం తాలూకాలో అనేక గ్రామములు తణుకు తాలూకాలో చాలా గ్రామములు నర్సాపురం తాలూకాలో వివిధగ్రామములు తిరిగినట్టు వారిదినచర్యపుస్తకములో కనిపించుచున్నది - పాలకొల్లు పోలీసు సబ్ ఇనస్పెక్టరుగారు మాత్రం కొంచెం నిలుపు చేసి వదలివేసినట్టు వారు తెల్పియున్నారు. (స్వ. వి.)

నెల్లూరుజిల్లా

నెల్లూరు, మార్చి 19:—

నెల్లూరుజిల్లా దరిశితాలూకా కురుచేడు గ్రామంలో తే 17-3-41 దిని, రావిపాటి మహానంద చౌదరిగారు, జిల్లా బోర్డుమెంబరు సత్యాగ్రహంచేసినారు. వీరిని పోలీసువారు అరెస్టుచేసి కందుకూరు సబుడివిజనలు మేజస్ట్రేటువారి కోర్టులో హాజరుపెట్టగా మేజస్ట్రేటువారు 18-3-41 తేదిని విచారించి మూడుమాసములు కఠినశిక్ష ఇన్నూటయాభై రూపాయలు జుర్మానావిధించిరి. చెల్లించనిచో మరి మూడుమాసములు శిక్ష, సి. క్లాసు యెక్కగిరి. (స్వ. వి.)

చిత్తూరు జిల్లా

పుత్తూరు, మార్చి 19:—

చిత్తూరుజిల్లాబోర్డు సభ్యుడు శ్రీ కె. వెంకురెడ్డిగారు 17 వ తేదీన ఇచ్చట సత్యాగ్రహ మొనర్చిరిగాని పోలీసువారు అరెస్టు చేయలేదు.

కర్నూలు జిల్లా

కోవెలకుంట్ల, మార్చి 19:—

శ్రీ గంగులబ సిరెడ్డి, శ్రీ నీలి పెద్దన్నగార్లు నిన్నటిదినము వుదియము 10 గంటలకు సత్యాగ్రహము చేసిరి. పోలీసులు అరెస్టు చేయలేదు. వీరు నొసంగ్రామమునకు వెడలిపోయిరి. (స్వ. వి.)

అనంతపురంజిల్లా

ధర్మవరం

ధర్మవరం, మార్చి 19:—

ఇచ్చట నిన్నసాయంకాలము శ్రీ మేడాచాయప్పగారు (కుంటిమద్ది) యుద్ధప్రతికూల వాక్యముల నుచ్చరించిరి. అరెస్టుకాలేదు. (స్వ. వి.)

పెనుకొండ

పెనుకొండ, మార్చి 18:—

నిన్నటిదినం ఈవూరిలో శ్రీ బి. రామిరెడ్డి బి. ఏ. గారు సత్యాగ్రహము చేసిరి. పోలీసువారు అరెస్టుచేయలేదు. (స్వ. వి.)

తిమ్మనచర్ల

తిమ్మనచర్ల, మార్చి 19:—

శ్రీ పి. నాగమునినాయుడు, శ్రీఅలమనేని చిన్నరంగప్పగారలు కొట్టాలపలెవాస్తవ్యులు సత్యాగ్రహమొనర్చి అరెస్టుకానందున ఢిల్లీప్రయాణము సాగించుచూ యిక్కడికి వచ్చి నిన్నటిదినం యిక్కడ కూడా శ్రీ మహాత్మాగాంధిగారి క్రొత్త ఆజ్ఞమేరకు యింటింటికి సత్యాగ్రహమొనర్చి ముందు గ్రామాలకు వెళ్లిరి. అరెస్టు కాలేదు. (ఒ. వి.)

గంజాంజిల్లా

గంగిరెడ్డి సత్యనారాయణగారి అరెస్టు

శ్రీకాకుళం, మార్చి 18:—

అనుదాలవలసలో ఫిబ్రవరి 8 వ తేదిన సత్యాగ్రహమొనర్చి కోర్టులేచువరకు శిక్ష పొందిన శ్రీ గంగిరెడ్డి సత్యనారాయణగారు నిన్న నరసన్నపేటలో సత్యాగ్రహ మొనర్చిరి. పోలీసువారు అరెస్టుచేసి శ్రీకాకుళం తీసికొనివచ్చిరి.

శ్రీకాకుళం సబ్ జెయిలులో నుంచబడిన సత్యాగ్రహి కప్పగంతుల సుబ్బరావుగారు బల్లారి జెయిలుకు మార్చబడుచున్నారు.

సవరణ

10 వ తేదిన మశంత్రిలో ఎరస్టు అయిన సోయయాజుల వెంకట సీతారామ భుక్తగారికి 4 నెలలు శిక్షమాత్రమే విధింపబడెను. 200 రూపాయలు జరిమానా విధింపబడలేదు (స్వ. వి.)

విశాఖపట్నంజిల్లా

విశాఖపట్నము, మార్చి 19:—

విశాఖపట్టణ వాస్తవ్యులును, కాంగ్రెసు పత్ర కేంద్ర శాసనసభా సభ్యులును, పురపాలక సంఘ సభ్యులును అగు శ్రీ కొల్లూరి సూర్యనారాయణగుప్తగారు 19-3-41 వ తేదీని విశాఖపట్నములో సత్యాగ్రహము చేసిరి. (స్వ. వి.)

తూ॥ గోదావరి జిల్లా

జెయిలుకోడుక్రింద సత్యాగ్రహులకు శిక్షలు

రాజమహేంద్రవరము మార్చి 19:—

30-1-41 తేదిని రాజమండ్రి సెంట్రలు జయిలులోనున్న సత్యాగ్రహఖైదీలను శ్రీ పోతుమచ్చ గంగాధరంగారును, గార్లపాటి శివరామ సుబ్రహ్మణ్య శాస్త్రిగారును ఆహారమును తిరస్కరించిరనెడి నేరముమోపి రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుగారి ఎదుట రాజమండ్రి సెంట్రలుజయిలు సూపరింటెండెంటుగారు కంప్లెయింటునుదాఖలుచేసిరి. గంగాధరంగారి కేసును 13-3-41 తేది జయిలులో విచారించి ప్రిజనుకోడ్డు 52 వ శెక్షను క్రింద రెండుమాసముల కఠినశిక్షను విధించిరి.

శ్రీ గార్లపాటి శివరామ సుబ్రహ్మణ్య శాస్త్రిగారి కేసులో నిన్న జయిలులో జాయింటు మేజస్ట్రేటుగారు యిట్లు తీర్పు చెప్పిరి.

"ప్రత్యేకముగ రెండునెలలకాలం నిందితుడు ప్రత్యేక నిర్బంధమునం దుంచబడవలెను." వీరిద్దరుయిచ్చిన స్టేటుమెంటులలో ఉప్పుడు బియ్యము అన్నము తామతినలేక పోతిమనియు, పులుసులో పురుగులు, ఇనపముక్కలున్నవనియు, పప్పు ఉడకలేదనియు, ముక్కలు సరిగా లేవనియు, యీ కారణములవలన తాము అన్నము తినలేదనియు, ఎవ్వరిని అన్నము తినవద్దని ప్రోత్సహించలేదనియు, మజ్జిగ త్రాగివుంటిమనియు తెల్పిరి.

శ్రీ పోతుమచ్చ గంగాధరంగారు, అడ్వకేటు విశాఖపట్టణము శ్రీ శివరామ సుబ్రహ్మణ్యశాస్త్రిగారిది గుంటూరు. (స్వ. వి.)

మండపేట

మండపేట, మార్చి 19:—

ఈక్రింది సత్యాగ్రహులు గాంధీమహాత్ముని అనుమతిపై సత్యాగ్రహము చేసి,అరెస్టుచేయబడక ప్రచారము చేయుచు కాలినడకను తమతమ గ్రామముల నుండి మూడుజట్లుగా బయలుదేరి మండపేటవచ్చి ఉదయం 7 గంటల నుండి సాయంకాలము వరకు సత్యాగ్రహ స్లోగన్సుచదువుచు ప్రచారముచేసిరి.

1. బొమ్మగంటి వెంకటసుబ్రహ్మణ్యం, 2. అడ్డాల సూర్యనారాయణరాజు 3. భూపతిరాజు రామరాజు 4. భూపతిరాజు సూర్యనారాయణరాజు 5. నడింపల్లి రామరాజు 6. బులుసు కృష్ణమూర్తి 7. బులుసు వెంకన్న 8. వేటుకూరి రామరాజుగార్లు.

సరిహద్దులో సత్యాగ్రహం

మార్చి 27 వ తేదీ ప్రారంభమగును

తర్బీదుపొందిన రెడ్‌షర్టు వాలంటీర్లు ఎంచబడును

పెషావరు, మార్చి 19:—

సరిహద్దురాష్ట్రమున పలుస్థలములనుండి వచ్చిన 29 మంది రెడ్‌షర్టు వాలంటీర్లకు సత్యాగ్రహవిషయమై నీతిని తర్బీదు నొసగిన ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌గారు యీ వాలంటీర్లతో మార్చి వ తేదీని సత్యాగ్రహము ప్రారంభించ నుద్దేశించియున్నారు. ఈ వాలంటీర్లందరు సత్యాగ్రహము చేయుటకు కావలసిన శిక్షణ బడసియున్నారు.

బంజాబు

రాష్ట్రములో అరెస్టు శిక్షలు

లాహోరు, మార్చి 19:—

పంజాబురాష్ట్రములో యీ క్రింది అరెస్టులు, శిక్షల వివరాలు దెలుపబడుచున్నవి.

లూధియానా:— శ్రీ లభూరామ్ రాజకోట మునిసిపలు కమిషనరు, శ్రీ జోగేంద్ర సింగు శ్రీ అమరనాథ్ గార్లకు చెరి 1 సం. కఠిన శిక్ష.

రోహటకు:— శ్రీ మంగోరామ్, శ్రీ బృందాబన్ గార్లకు చెరి 1 సం॥ శిక్ష. శ్రీ రుద్రసింగుకు 15 నెలల శిక్ష. శ్రీ రతన్ సింగు జైలాలు అరెస్టు చేయబడిరి.

జలందర్:— శ్రీ గంగారామ్‌గారికి 1 సం॥ శిక్ష రూ 300 జరిమానా హిస్సార్ శ్రీ లాలా మాట్సారిమల్ గారు అరెస్టు చేయబడిరి.

లాహోరు కాంగ్రెసు అధ్యక్షుని అరెస్టు

లాహోరు, మార్చి 19:—

సత్యాగ్రహోద్యమం సందర్భమున యీ వారాన సాయంత్రం 5 అరెస్టులు లాహోరులో గావింపబడెను. జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ లాలా జగత్ నారాయన్‌గారు రోకబహిరంగసభ ఏర్పాటుజేసినందుకు దేశరక్షణ నిబంధనలు ఇండియను పీనలుకోడు సెక్షను 143 క్రింద అరెస్టుచేయబడిరి.

ముగ్గురు సత్యాగ్రహులు ఉపన్యసించిన యీ సభను పోలీసులు అక్రమసభగాదెలిపి, శబ్దాతిశయయంత్రమును యితర వస్తువులను ఎత్తుకొనిపోయిరి. సమష్టి సత్యాగ్రహం కాంగ్రెసుయిచ్చుడుచేయదలచలేదని పంజాబు రాష్ట్ర కార్యదర్శి అక్కడి ప్రజలకు దెలిపినమీదట సభనుండి జనులు వెళ్లిపోయిరి.

శ్రీ రవల్‌ఛంద్, అతిష్ పసూరి, శ్రీ వీరేంద్రభూషన్ గజన్ రామ్‌గార్లు కూడా అరెస్టు గావింపబడిరి.

జలందరులో యిద్దరికి శిక్ష

జలందర్, మార్చి 19:—

పండిత కాలిశరన్ శర్మ, శ్రీవైద్య ప్రకాశల రోయగార్లకు చెరి 1 సం కఠినశిక్ష రూ 200 జరిమానా ప్రత్యామ్నాయంగా మరి 6 నెలల శిక్ష విధింపబడెను.

సంయుక్తరాష్ట్రం

అలహాబాదులో అరెస్టులు

అలహాబాదు, మార్చి 18:—

శ్రీయుతులు శివశంకరు త్రిపాతి పురుషోత్తందాస్ తీర్థరాజ్ గార్లు సత్యాగ్రహం చేయగా అరెస్టు చేయబడిరి.

మహారాష్ట్రం

ఆర్. ఎన్. షాహేగారికి 6 నెలలు పిడిఖైదు

పూనా, మార్చి 19:—

పండారేలో మార్చి 17 తే సత్యాగ్రహం చేసిన శ్రీ ఆర్. ఎన్. షాహేగారికి 6 నెలల విడిఖైదు విధింపబడెను. శ్రీమతి అబుబాయిభోలేగారికి 1 రోజు విడిఖైదు పూనా అడిషనలు మేజస్ట్రేటుచే విధింపబడెను.

గుజరాతు

ఎస్. ఎం. పటేలు అరెస్టు

అహ్మదాబాదు, మార్చి 19:—

శ్రీ శివభాయిమవల్‌లాలు పటేలుగారు నంద్ గ్రామంలో యీ వారాన సత్యాగ్రహ నేరమునకై అరెస్టుచేయబడిరి.

బీహారు

బీహారు అసెంబ్లీహరిజనసభ్యునికిశిక్ష

ముజఫర్పూరు:—బీహారు అసెంబ్లీ హరిజనసభ్యుడు శ్రీహనూనందన్ శర్మగారికి 1 సం॥ కఠినశిక్ష రామరంజన్ శర్మగారికి రెండునెలల కఠినశిక్ష విధింపబడెను.

చంపరాన్ జిల్లాకాంగ్రెసుకమిటీ కార్యదర్శి పండిత రాధాపాండేగారు అరెస్టు చేయబడిరి.

యుద్ధ విరోధం

భారతశాసనసభలో అడ్జరన్‌మెంటు ప్రతిపాదన

అధ్యక్షుడు అనుమతిని నిరాకరించుట

ఢిల్లీలో కాంగ్రెసులకు పోలీసుఆటంకం

న్యూఢిల్లీ, మార్చి 20:—

భారత శాసనసభ నేడు మధ్యాహ్నము తిరిగి సమావేశమయినపుడు ప్రభుత్వోద్యోగులు బలవంతముగా ప్రజలనుండి యుద్ధనిరాశముల వసూలుచేయు చర్యలనుగురించి చర్చించుటకుగాను సభాకార్యక్రమమున అడ్జరన్ చేయవలెనని కాజీగారొక ప్రతిపాదనను దెచ్చిరి. తన ప్రతిపాదనయందలి చర్యలకు దాహరణముగ, హిందూస్థాన్ టైమ్సునందు ప్రకటింపబడిన వార్తల నుదహరించిరి.

అధ్యక్షుని ప్రశ్నలకు కాజీగారు సమాధానమొసగుచు అట్టి వసూళ్లు దేశమందంతటను జరుగుచున్నవనియు, కాని హిందూస్థాన్ టైమ్సునుండి తానుదహరించిన నిదర్శనములుమాత్రము యుద్ధప్రావిన్సులలో జరిగినవనియు దెలిపిరి.

రాష్ట్రీయప్రభుత్వములకు సంబంధించిన ప్రాంతములందలి సంఘటనలకు భారతప్రభుత్వము జవాబుదారు లేదనియు, అందుచే నా ప్రతిపాదనను భారతశాసనసభలో చర్చించుటకు వీలులేదనియు నిర్ణయించి అధ్యక్షుడు ప్రతిపాదనకు అనుమతిని నిరాకరించెను.

అంతకుపూర్వము, మౌలానా జఫర్ అలీగారు, నిన్న జుమ్మామసీదువద్ద కాంగ్రెసులు "బెల్బాస్"ను ధరించి వెళ్లుచుండగా పోలీసుల ఆటంకపరచిరని ఆరోపించుచు, పోలీసుచర్యల నిరసించుటకు అడ్జరన్ మెంటు ప్రతిపాదనను దెచ్చిరి.

ఈవిషయమై తన కింకను యెట్టివివరములు దెలియవని ప్రభుత్వసభ్యుడు దెలుపగా, అధ్యక్షుడు ప్రతిపాదనను లేపటికి వాయిదా వేసెను. (అ. ప్రె.)

"హరిజన్"వతికలు

అహమ్మదాబాదు, మార్చి 20:—

గాంధి మహాత్ముని పాత నవజీవన్ ప్రెసులో విచారించగా అక్కడ "హరిజనబంధు" మార్చి 29 వ తేదీని "హరిజన్" మార్చి 30 వ తేదీని ప్రచురించుట కేర్పాట్లు జరుగునట్లు తెలిసినది. (అ. ప్రె.)

"బోసుగారికి నాకు వ్యక్తిసంబంధమైన వివాదలు లేవు"

గాంధిమహాత్ముని లేఖ

కరాచి, మార్చి 19:—

"మీకున్నూ సుభాషుబోసు, శరతు చంద్రబోసుగార్లకున్నూ యేమైనా వివాదలు వుంటే వాటినిమరచిపోయి స్వరాజ్యంకోసం మీరు వారితోకలసి పనిచేయవలెను" అని కరాచీలో తిలకు బాలమండలివారు గాంధి మహాత్మునకు వ్రాశారు. "వాకున్నూ బోసు సోదరులకున్నూ వ్యక్తిసంబంధమైన వివాదలేవీ లేవుగాని నా ఆశయాలకు వారి ఆశయాలకు చాలా భేదంవుంది. ఆ విషయంలో నే నేమీ చెయ్యలేను. సుభాషుబోసుగారెక్కడ వున్నారో నాకు తెలియదు" అని గాంధిమహాత్ముడు వ్రాశాడు. (అ. ప్రె.)

రాజేంద్రప్రసాదుగారి కార్యక్రమం

పాట్నా, మార్చి 20:—

డాక్టరు రాజేంద్రప్రసాదుగారు వార్ధా నుంచి యీనెల 25-వ తేదీని పాట్నా వస్తారు. అటుతరువాత ముజఫరుపూరువెళ్లి అక్కడ బీహారు సంస్కృత సంఘంవారి పట్టప్రదానసభలో వుపన్యసిస్తారు. (అ. ప్రె)

బెంగాలు

కలకత్తా మార్చి 19 ఈవారకూడా 4గురు సత్యాగ్రహులు పలుచోట్ల సత్యాగ్రహము చేసిరి కాని వారిని పోలీసులు పట్టలేదు. (అ. ప్రె.)

సింధుకాంగ్రెసువారు సత్యాగ్రహమును చేయగోరుట

కరాచీ, మార్చి 19:—

"సింధులో యిప్పుడు శాంతి పరిస్థితులు యేర్పడ్డాయి గనక సింధు కాంగ్రెసువారు సత్యాగ్రహమునుచేయడానికి అనుమతి నియ్యవలెనని రాష్ట్రీయ కాంగ్రెసుసంఘంవారు గాంధిమహాత్ముని కోరుతున్నారు." అనే తీర్మానమును కరాచీ మండల కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు డాక్టరు పోపటలాలుగారు యీనెల కడపటివారంలో జరగనున్న రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘసభలోను కరాచీ మండల కాంగ్రెసు కార్యసంఘసభలోను కూడా వుపపాదిస్తారు. (అ. ప్రె.)

హిందూదేశ ప్రజలకు...

సరసమైన ధరకు శ్రేష్టమగు బ్రిటిష్ బైసికిల్

ఇదుగో!



హిందూదేశ పరిస్థితులనుబట్టి ప్రత్యేకముగా తయారుచేయబడిన బైసికిల్. దాని బలిష్టమైన ఫ్రేము శ్రేష్టమైనహోర్కు, క్రొత్త ప్రత్యేక ఎనామిలింగు ప్రోసెస్ పెడల్సు గల సీటు కలిగి యీ బి. యస్. ఏ. బైసికిలు అన్నివిధముల శ్రేష్టమైనది. త్రొక్కుటకు సుఖముగాను తేలికగా నుండును. గట్టిది సరసమైన ధర! మీ వర్తకునివద్ద నేడే క్రొత్త బి. యస్. ఏ. బైసికిలును చూడుడు.

ముఖ్యమైన సైకిలు వర్తకులందరి వద్దను దొరకును.

వుయ్యూరు మిల్లు

చెరుకుధర టన్నుకు రూపాయి పెంచవలెను

వాటాదారుల మీటింగుకు తీర్మానము

(స్వకీయవిలేఖరి)

వుయ్యూరు, మార్చి 18:—

ధాన్యపు ధరలు పెరిగినందున హెచ్చు కూలి అయి చెరకునకు ధర తగ్గించుటచే చెరకు రైతులు బాధపడుచున్నారుగాన కనీసము టన్నుకు ఒక రూపాయ ధర పెంచవలసినదని శ్రీ ఆదిరాజు చంద్రమౌళీశ్వరరావుగారు మొదలగు 18 మంది చెరకు మిల్లు భాగస్వాములు ది. 5-3-41 తేదీని మిల్లుసంఘ అధ్యక్షునికి అర్జీ బంపినారు.

9-3-41 తేదీని డైరెక్టర్ల బోర్డువారు ధరల నిర్ణయ విషయము తినయందే యుంచినారనియు తనకు లోగడ చేసిన ధర ఏర్పాటు కన్న అధికము చేయు వుద్దేశము లేదని 16-3-41 తేదిని మిల్లుజనరల్ మానేజరుగారు శ్రీ ఆదిరాజు చంద్రమౌళీశ్వరరావుగారికి జవాబు యిచ్చినారు.

చెరకు ధర నిర్ణయించు అధికారము మిల్లు మహాసభవారికి దక్క డైరెక్టర్లకుగాని జనరల్ మానేజరుకుగాని లేదనియు వున్నదని యీ విధముగ చెప్పుట బైలాకును న్యాయమునకును విరుద్ధముగనున్నదనియు, యిటుల జనరల్ మానేజరు చెప్పుట అన్యాయమనియు, ది 22-3-41 తేదీని మహాసభలో చెరకు ధర టన్నుకు రూపాయి పెంచుటకు మహాసభవారు నిర్ణయించవలెననియు, యీ హామీమును రాగల మీటింగులో భేట్టమనియు ఆదిరాజు చంద్రమౌళీశ్వరరావుగారు ఈరోజున మరల జనరల్ మానేజరుగారికి వ్రాసినారు.

టన్నుకు ఒకరూపాయ ధర పెంచుటకు భాగస్వాము లందరు అంగీకరింతురని యు, అందుచే మెంబర్లకు మెంబర్లుకానిచెరకు రైతులకు మిగుల లాభమగుటకు యీ తీర్మానము తోడుపడు నని అనుకుంటున్నారు.

ఇంటరును చేయబడిన జర్మను దేశీయుడు పరారీ అగుట

ఢిల్లీ, మార్చి 20:—

"ఫీజరు అనే పేరుగల ఒక జర్మను దేశీయుని దేవలావ శిబిరంలో యింటర్ను చేశారు. ఇతడు నిన్న అక్కడ నుంచి పరారీ అయినాడు. ఇతడు తెల్లగావుంటాడు. 4 అడుగుల 8 అంగుళాలు పొడుగుగా వుంటాడు. నీలిరంగు లాగూను వెష్టకోటును సైనికుల స్టాకింగులను ఆకు చెప్పులను ధరించాడు" అని ఆ శిబిరం అధికారులు ప్రకటించారు. (అ. ప్రె)

కడపటి వార్తలు

న్యూజిలండు ప్రధానికి చర్చిలు ఆహ్వానం

విలింగుటను, మార్చి 17:—

న్యూజిలండు ప్రధానమంత్రి ఫ్రేజరుగారు, లండను పత్రికల వార్తలగూర్చి విమర్శించుచు, యుద్ధవిషయముల గూర్చి చర్చించుటకు బ్రిటిషు ప్రధాని తనను లండనుకి ఆహ్వానించెననియు, వెళ్లేతేదీ త్వరలో ప్రకటింతుననియు తెలిపిరి.

విశ్వాసరాహిత్య తీర్మానం వీగిపోవుట

నర్సరావుపేట, మార్చి 20:—

నర్సరావుపేట మ్యునిసిపలు అధ్యక్షులగు పి. సుబ్బారావుగారిపై కొని తెచ్చిన అవిశ్వాస ప్రతిపాదనకు మ్యునిసిపలు కౌన్సిలులో ఏడుగురనుకూలముగాను ముగ్గురు ప్రతికూలముగాను వోటుచేసిరి. కాని చట్టములో తెలుపబడినంత అధికసంఖ్య లేకపోవుటచే, ప్రతిపాదన వీగిపోయినది.

వల్లభనేని రామబ్రహ్మం దంపతులకు శిక్షలు

నడివాడ, మార్చి 20:—

నిన్న జమీందారుపల్లెలో సత్యాగ్రహ మొనర్చినందుకు అరెస్టుచేయబడిన శ్రీ వల్లభనేని రామబ్రహ్మంగారును వారిభార్య సీతామహాలక్ష్మమ్మగారును నిన్న సబుడివిజనలు మేజస్ట్రేటు యెదుట హాజరు పెట్టబడిరి.

మేజస్ట్రేటు ఉభయులను నేరస్థులుగ నిర్ణయించి, రామబ్రహ్మంగారికి అయిదు నెలల కఠినశిక్షను రు 300 జరిమానాను, జరిమానాను చెల్లింపనిచో మరి మూడునెలల కఠినశిక్షను విధించిరి.

సీతామహాలక్ష్మమ్మగారికి, కోర్టు లేచువరకు శిక్షను రు 400 జరిమానాను విధించిరి. సీతామహాలక్ష్మమ్మగారు జరిమానా చెల్లింప నిరాకరించిరి.

ఉభయులును గూడ బి. తరగతియందుంచుటకు విఫార్సు చేయబడెను.

నిన్నసాయంత్రం సీతామహాలక్ష్మమ్మగారిని, వెల్లూరుజెయిలునకు, రామబ్రహ్మంగారిని బళారి ఆలీపురం జెయిలునకు తీసుకొని వెళ్లిరి.

భారత సేనాధిపతి

మదరాసు, మార్చి 20:—

భారత సేనాధిపతి నేడు మదరాసు వచ్చిరి. ఒకరోజు యిచటనుండురని తెలియుచున్నది.

పి. క్రోంబి ఐ. సి. ఎస్. గారు గవర్నరుగారి అసిస్టెంటు ప్రైవేటు సెక్రటరీగా నియమింపబడిరి.

డబ్ల్యు. హెచ్. రైటుగారు, సెలవు నుండి రాగానే ఉత్తరేంజి పోలీసు డిప్యూటీ ఇనస్పెక్టరు జనరలుగ నియమింపబడిరి.

గంటల పంచాంగం

శ్రీ విక్రమ సం॥ ఫాల్గున బ॥ నవమి
1941 సం॥ మార్చి 21 శుక్రవారం
శు॥ న రా 10-52 పూపా రా 12-26
వర్జ్యం ప 10-26 మొ 11-58 కు.
బ॥ దశమి మార్చి 22 శనివారం
శ॥ ద రా 9-14 ఉపా రా 12-10
వర్జ్యం ప 8-21 మొ 9-56 కు.

ఆంధ్రపత్రిక
1941 సం॥ మార్చి 20-వ తేది
గురువారము

పఠాను ఋణదాతలబాధ

మద్రాసు సిటీ పోలీసు ఆక్టును మార్చు న్యూసెన్సు ఆక్టును సవరింపగోరుచు మద్రాసు ప్రభుత్వము వారొక బిల్లును ప్రజాభిప్రాయమును దెలుసుకొన ప్రకటించిరి. ఈ బిల్లు కారణోద్దేశముల వివరించుచు దీనిని ముఖ్యముగా మద్రాసు పట్నములో పఠానుఋణదాతల బాధను నివారించుటకు దలపెట్టినటుల దెల్పిరి. అందుకు మద్రాసు పోలీసు కమిషనరుకు కొన్ని అసాధారణాధికారము లీయబడినవి. ఆయన యెవరిమూలముగానైనను యీ పట్నములోని వారి ఆస్తికి గాని ప్రాణమునకు గాని ఉపద్రవము సంభవించునను అనుమానము గల్గినయెడల వారిని యీ పట్నమునుండి యేదో ఒక మార్గమున నిర్ణీతకాలములో వెడలిపోవలసినదిగ నుత్తరువు చేయవచ్చును. అయితే యీ ఉత్తరువు మద్రాసు పట్నములోను, చెంగల్పట్టు, ఉత్తరార్కాటు, నెల్లూరు జిల్లాలలోను పుట్టినవారికి వర్తించదు. ఇటుల నిషేధముల నేర్పాటు చేయుటవలన వీరు యీ మండలముల దాటిపోవలసివచ్చిన కష్టమని యెంచిరేమో తెలియదు. పఠాను ఋణదాతలు అవలంబించు చర్యలనే యీపట్నములలోని వారలును అవలంబించుట కలదు. కార్పొరేషను పనివారలకు అప్పుల నిచ్చి వారి జీతములు వారికి జేరకుండునట్లు ఆ జీతముల నిచ్చు రోజున బాధపెట్టుచున్నటుల నెల్లూరు రెడ్ల విషయమున నీ మధ్య మద్రాసు ఆంధ్ర కాంగ్రెసు సంఘమువారు ఆందోళనజేసి కార్పొరేషను కమిషనరుగారికిని ప్రభుత్వము వారికిని దెలియబరచుకొనిరి. అట్టివారి విషయమున నీ చట్టసవరణ ఉపయోగించకుండ పోవుచున్నది. ఈ స్థల నిషేధము లేకుండ యీ పట్నములో నట్టివ్యాపారముల జేయుచుండువారల కెవరికైనను వర్తించు ననిన బాగుండు నని తలంచెదము. పఠానులు చేయు వడ్డీవ్యాపారమునను సరించు వ్యక్తు లెందరో కలరు. వీరివలన ప్రాణమునకు మోసముండకపోవచ్చును గాని ఆస్తి దక్కకపోవుటయు సంభవించును.

ఈ బిల్లుయొక్క కారణోద్దేశముల వివరణలో ముఖ్యముగా పఠాను ఋణదాతల దుండగములు నగ్నింపబడినవి. ఋణస్థులను నానా హింసలపెట్టుటయు, మగవారు యిండ్లలో లేనపుడు యిండ్లకు పోయి ఆడవాళ్లను హింసపెట్టుటయుకలదు. చేజిక్కిన ఆస్తిని తీసుకొనిపోవుటయు గలదు. ప్రథమమున డబ్బుచ్చుటలోనే వడ్డీక్రింద యెంతో మినహాయించుకొనియే యిచ్చెదరు. పౌరులు శాంతిభద్రతల నుద్దేశించి పోలీసు కమిషనరు కిట్టియధికారముల నిచ్చినను యెవరిపై నుత్తరువుజేయ నుద్దేశించిరో వారిపైగల నేరమునంతను విశదపరచి ప్రతివాద మేమైన నున్న యెడల దెలుపుకొనుట కవకాశమిచ్చెదరు. కమిషనరుగారి ఉత్తరువుపై రాష్ట్రీయ ప్రభుత్వమునకు అప్పీలుచేసుకొనవచ్చును. కొన్ని సందర్భములలో కోర్టులుగూడ యీ యుత్తరువులను రద్దుజేయుట కవకాశములు గల్పింపబడినవి. అందుచేత కమిషనరుగారి కసాధారణాధికారము లొసంగినను ప్రమాదమేమియు నుండదు.

ఈ బిల్లు బొంబయి సిటీ పోలీసు ఆక్టు ననుసరించి తయారు చేయబడినది. అచట ఆ చట్టము 27 సెక్షను ప్రకారము ఋణదాత జాగ్రత్తగా నుండవలెనని హెచ్చరింపవచ్చును, లేదా పట్నము వదలి పొమ్మని ఉత్తరువు చేయ వచ్చును. ఇచట యే సందర్భములలో కమిషనరు చర్యదీసుకొనవచ్చునో వివరింపబడినది. ఎటులైనను ప్రభుత్వము వారిట్టి అమానుష ఋణదాతల విషయమున చర్యదీసుకొనవలెనని నందుల కభినందించెదము. అయితే వీరి వలలో బడిపోవు వారికి అవసరమైనపుడు కొద్దిపాటి ఋణములు దొరకునటులయేర్పాటున్నను యిట్టి ఋణదాతలు తలయెత్తుట కవకాశము లేకుండపోవును. సహకారసంఘములే యీ లోపమును తొలగించగలవు. ప్రజలలో సహకార ప్రచారముతోను యిట్టి చెడుగులు నశింపగలవు.

యుద్ధము : పరిశ్రమలు

యుద్ధపరిస్థితులను అవకాశముగ గొని, ప్రతి దేశము విపుడు తన పరిశ్రమలను అభివృద్ధిపరచుకొనుచున్నది. తమ ప్రజల సాధారణ సౌకర్యములకును దేశరక్షణకును అవసరమగు వస్తుసామగ్రి నంతను తమదేశములయందే ఉత్పత్తి చేసుకొని స్వయంసమృద్ధ మగుటకు ప్రయత్నించుచున్నవి. గాని భారతదేశమునందు మాత్రము అట్టి ప్రయత్నములు గనుపింపవు. ఇటీవల రోజరు కమిషనువారి కార్యవిధానమును గురించి దెలియవచ్చిన వివరములును, భారత శాసనసభయందు, వాణిజ్యసభ్యుడగు సర్ రామస్వామి మొదలియారుగారు ఆర్థికచట్టము సందర్భమున గావించిన ప్రసంగమును ఈ విషయమున భారతప్రభుత్వ విధానమును గురించి ప్రజలలో వ్యాపించియున్న అనుమానములను అధికమొనర్చుచున్నవే గాని ఏ మాత్రమును తగ్గించుట లేదు.

ఒక్కభారతదేశముననే ఫ్యాక్టరీలను విరివిగ విస్తరింపజేయుటకు తాము శిఫార్సుచేసితిమనియు, తమ సంఘమున ఆంగ్లదేశమున ఎగుమతి వ్యాపారమొనర్చువారు కొందరు సభ్యులుగ నుండుటచే, తమసంఘము భారతీయ పరిశ్రమలను అభివృద్ధిపరచు సూచనల గావింపదను అపోహలు నిరాధారమైన వనియు సర్ రోజరుగారు బొంబాయి టైమ్సు ఆఫ్ ఇండియా ప్రతినిధితో ముచ్చటించుచు దెలుపుచున్నారు. ఆయపోహల నిజానిజముల గురించిన ప్రసంగము ప్రస్తుత మనవసరము. కాని తాము విస్తరింపజేయుటకు సిఫార్సుచేసిన ఫ్యాక్టరీలు యుద్ధసామగ్రిని ఉత్పత్తి చేయుటకు మాత్రమే ఉద్దేశింపబడిన వని రోజరుగారు రంగీకరించిరి. ఇవి బ్రిటిషుప్రభుత్వ మిపుడు సాగించుచున్నయుద్ధమునకు బాగుగ నుపకరింపవచ్చునను విషయమే. కాని యుద్ధము ముగిసిన తరువాత, ఈ మందు గుండ్ల ఫ్యాక్టరీలు శాంతిసమయమున పారిశ్రామికముగ దేశమున కేమి యుపయోగించును! వానిలోని యంత్రసామగ్రి యేదో చిన్నపరిశ్రమలకు కొలదిగ నుపయోగించినను పెద్దపరిశ్రమలకు సంబంధించి నంతవర కివి నిష్ప్రయోజనమే గదా? ఇది, అపూర్వమగు నీ యవకాశము నంతను జారవిడచుట గాదా? వీనితోబాటు మోటారుబండ్ల పరిశ్రమలను, నౌకావిమాననిర్మాణ పరిశ్రమలను గూడ విరివిగ స్థాపించుటకు రోజరు కమిషనుగారు సిఫార్సు చేసి యుండక పోవుటకు కారణ మేమి!

ఇందువలన భారతదేశము ఇకమీద గూడ వ్యవసాయకముగనే యుండి పాశ్చాత్యపారిశ్రామిక దేశములకు ముడిపదార్థముల సప్లయి చేయుచు, ఆ దేశముల పారిశ్రామికవస్తువుల విక్రయించుకొనుటకు "మార్కెటు"గ నుండవలసి వచ్చు నని భారతీయుల ఆందోళన. భారతశాసనసభలో యూరపియను పక్షసభ్యుడగు ఇ. ఎల్. సి. గ్విట్టు గారు గావించిన ప్రసంగమువలన నీ యనుమానములు మరింత బలపడుచున్నవి. సంగ్రామానంతరము బ్రిటను, యునైటెడు స్టేట్సుల పరిశ్రమలు సరకులు విడుదల చేసుకొనుటకు మార్కెటులు కావలసివచ్చు ననియు, అందుచే భారతదేశము వ్యవసాయమును ముడిసరకులు ఉత్పత్తిని వృద్ధిపరచుకొని, విమానములు, నౌకలు మోటారు యంత్రములు మొదలగు ఆధునికవస్తుసంపదను ఆ దేశముల నుండి దిగుమతి చేసుకొనవలెననియు గ్విట్టుగారు హెచ్చరించిరి. ఆధునిక యంత్రపరిశ్రమ లున్ననే గాని, ఏ దేశమును తన స్వాతంత్ర్యమును రక్షించుకొనజాల దనుట ప్రతివారికి నీసరికి దెలియని విషయము గాదు. అందుచే నీ సలహా ననుసరించుచో, భారతదేశము స్వాతంత్ర్య వాంఛకు తిలోదకము లొసగి శాశ్వతముగ, పారిశ్రామిక దేశముల రక్షణక్రిందనే యుండవలసివచ్చును.

భారతదేశీయ శ్రేయస్సును గుర్తింపవలసిన సర్ రామస్వామి మొదలియారుగారుగూడ, ఈ విషయమున గ్విట్టుగారి ధోరణినే అవలంబించి, వారికి ప్రక్కతాళము వేయుట శోచనీయము. భారతదేశముగూడ పారిశ్రామికమై స్వయం సమృద్ధమగుట వారికి గూడ ఆక్షేపణీయముగ గనుపట్టుట చాలవిచిత్రము. అట్టిపారిశ్రామిక విధానము నవలంబించుచో, మనవ్యవసాయకపదార్థముల యెగుమతికి అవకాశములుండవను వాదము యెంత హాస్యాస్పద మయినదో, ఇది వరకనేకమారులు ఋజువుచేయబడెను. ఈ దేశమున పరిశ్రమ లేర్పడు నెడల, ప్రస్తుతము వ్యవసాయమునం దున్న ప్రజలలో కొందరు ఇతర పారిశ్రామిక వృత్తుల కరిగెదరు. అపుడు దేశమునందలి వ్యవసాయ- పారిశ్రామిక సంపదల ఉత్పత్తికి చక్కని సమన్వయ మేర్పడును. అంతియెగాని, యెగుమతులు లేక వ్యవసాయము చిక్కుపడునని తలంచుట కేవలము భ్రమ. అది తమ సరకుల కీదేశమును మార్కెటుగ నిలపియుంచుకొనుటకు, విదేశీయ పారిశ్రామికులును, అర్థశాస్త్రవేత్తలును కల్పించిన వాదముగాని నిజమయినదిగాదు. భారతప్రభుత్వము వారీ వైఖరిని వదలి, ఆధునిక పరిశ్రమల ప్రోత్సహించుటకు పూనుకొనిన గాని, ప్రజల విశ్వాసమును బడయజాలరు.

డక్కాలో పోలీసులు తుపాకులు కాల్చుట

హిందూ మహమ్మదీయ పోరాటములు

డక్కాపట్టణం చాలాభాగం తగులబడుట

3 మసీదులు ధ్వంసము చేయబడెను

మొత్తం 14 మంది మరణించిరి 91 మంది గాయపడిరి

డక్కా, మార్చి 19:—

డక్కాలో హిందువులు మహమ్మదీయులు కలహించుచున్నందున నేటిసాయంకాలము నాయాసారకువద్ద అల్లరిమూకపై పోలీసులు తుపాకులు కాల్చిరి. అందువల్ల 4 గురు మరణించిరి. ఇద్దరికి తీవ్రగాయము లయ్యెను. ఇంతవరకును జరిగిన యీ కొట్లాటలలో 14 మంది మరణించిరి. 91 మంది గాయపడిరి.

బాబూరు బజారులో అడిమనలు జిల్లామేజిస్ట్రేటు నేటి సాయంకాలం తుపాకులు కాల్పించెను. 9 మంది గాయపడిరి.

కలకత్తా, మార్చి 19:—

బెంగాలులోని వివిధపక్షముల ప్రతినిధులసమావేశము కలకత్తాలో జరుగుచున్నది. బెంగాలు గవర్నరు ఆ సభకు అధ్యక్షత వహించెను. ఖుల్నాజిల్లాలోను డక్కాజిల్లాలోను జరుగుచున్న హిందూ మహమ్మదీయ కలహములనుగూర్చి చర్చించుచున్నారు. గాయపడినవారి యెడలను మరణించినవారి బంధువులకును యీ సభవారు తమ సానుభూతిని తెలియజేసిరి. అచటి పోలీసు అధికారులు అల్లరులను శాంతింపజేయుటకు సర్వవిధముల కృషిచేయుచున్నారు. కనుక వివిధమత సంఘములవారు శాంతి నెలకొల్పుటకు తోడ్పడవలెను; అని ఆసభలో తీర్మానింపబడెను. ఈ సభ తిరిగి మార్చి 21 వ తేదీ శుక్రవారం సమావేశమగును.

ఖుల్నా, మార్చి 19:—

ఖుల్నా జిల్లాలో మిల్లాహాటులో గురువారంనాడు నామశూద్రుడొకడు తాను అదివరలో అప్పు యిచ్చియుండిన మహమ్మదీయుడగు నొక బాకీదారునితో కలహించెను. కొన్ని బకాయీలను చెల్లించువిషయమై వారు పొలములో కలహించుచుండిరి. ఆ మహమ్మదీయునికి తోడుగా మరికొందరు మహమ్మదీయులు వచ్చి దొమ్మిచేసిరి. అంతట రుణదాతయగు నామశూద్రుడు (హరిజనుడు) అచటినుండి వెడలిపోయెను. ఆరుణదాతయొక్క 7 ఎద్దులను కూడా ఆమహమ్మదీయులు తోలుకొనిపోయిరి. ఆ ఎద్దులను ఆ మహమ్మదీయులు చంపదలంచిరని వదంతి బయలుదేరెను. వెంటనే నామశూద్రులు, కొందరు వెళ్లి 3 ఎద్దులను తిరిగి తోలుకొనివచ్చిరి. మహమ్మదీయులు తమ మసీదులలో బలియిచ్చు నిమిత్తమై ప్రత్యేకించిన కొన్ని గోవులను నామశూద్రులు తోలుకొనిపోయిరను వదంతి గ్రామంలో వ్యాపించెను.

మరునాడు వేలకొలది జనులు యిరుపక్షములలోను మహమ్మదీయులును, నామశూద్రులును, గంగాచన్న అను గ్రామములో సమావేశమైరి. ఉభయులకు కలహము తప్పదను కొన్నారు.

అప్పునగూర్చి మొట్టమొదట తగాదా కలిగియుండుటవల్ల ఆజాకీ వ్యవహారమును పరిష్కారం చేయుటకై ఋణపంచాయతీ బోర్డు చెయిర్మను తన యింటివద్దనే ఉభయ పార్టీలకును తగాదా పరిష్కారం చేయుటకై ప్రయత్నించెను. అక్కడ యింటివద్ద ఆపంచాయితీ జరుగుచుండగానే గంగధన్నా గ్రామంలో నామశూద్రుల యిండ్లమీదకు మహమ్మదీయులు దండెత్తుచున్నారను వదంతి వ్యాపించెను. అచట పంచాయితీకి సమావేశమైన నామశూద్రులు అచటినుండి నంటనే వెడలిపోయిరి. ఉభయులకును పోరాటం ప్రారంభమైనది - ఒకరి యిండ్లనింకొకరు తగులబెట్టుట లూటీచేయుట ప్రారంభించిరి. ఆగ్రామంలో 170 ఇండ్లుకలవు. వానిలో 150 ఇండ్లు తగులబెట్టబడెను. ఆయిండ్లలోనున్న వారుబయటకు యీడ్వబడి హింసింపబడిరి.

ప్రక్కనున్న కలతాలా గ్రామముమీదకు వెడలిరి - అచట సుమారు 140 యిండ్లు తగులబెట్టబడెను. కొందరు జనులు గాయపడిరి.

పొరుగుననున్న జెన్నూరు, ఫరిద్పూరు, బారిసాలు జిల్లాలలోని హిందువులు మహమ్మదీయులుకూడా యీ కొట్లాటలలోనికి దిగిరి.

ప్రస్తుతం పోలీసు అధికారులు కఠినమైన బందోబస్తులను చేయుటవల్ల కొంతవరకుఅల్లరులు శాంతించినవి.

నష్టపడిన జనులకు సహాయంచేయు నిమిత్తమై ఒకకమిటీ ఏర్పాటుచేయబడినది. ఉభయమత సంఘముల నాయకులను జిల్లా మేజిస్ట్రేటు కలిసికొని మాట్లాడెను. నష్టపడిన జనులకు సహాయము చేయవలసినదిగా విజ్ఞాపన ప్రకటించెను.

డక్కానగరం చాలా భాగం దగ్ధమయినది

కలకత్తా, మార్చి 19:—

నేడు బెంగాలు అసెంబ్లీసభలో బెంగాలు ప్రధాన మంత్రియగు ఫజ్లుల్ హక్కుగారిట్లు చెప్పెను.

డక్కాపట్టణములోని చాలా భాగం తగులబడినది.

అచటి అధికారులనద్ద నుంతి రావలసిన రిపోర్టు లింకను రాలేదు. కాని త్రయివేటుగా కొందరి మూలంగా తెలియవచ్చిన వార్తలను బట్టిచూడగా డక్కాపట్టణంలోని చాలాభాగం తగులబడినది. ఇంతవరకును 11 లేక 12 మంది మరణించిరి.

ఖుల్నాజిల్లాలోని బాగెర్హాటు సబుడివిజనులోచేరిన మెల్లాహాటునందు, కొట్లాటలు కొంతవరకు శాంతించినవి.

పోలీసుకాల్పులు

డక్కా, మార్చి 19:—

డక్కాలో బాబూరు బజారులో బయియనులు మేజోళ్లు అమ్ముబడు పాపు తగులబెట్టబడెను. అచటకు వచ్చిన అడిమనలు జిల్లామేజస్ట్రేటుఅగు రణజితరాయి, ఐ.సి.యస్. గారు దొమ్మిచేయుచున్న జనులపై తుపాకులు కాల్పించిరి. 9మంది గాయపడిరి.

ఆస్పత్రిలోనున్న ఒకడు నేటి సాయంకాలము మరణించెను. ఇంతవరకును మొత్తం 87 మంది ఆస్పత్రికి చేర్చబడిరి. నేటిఉదయం 45 మంది చేర్చబడిరి. నారాయణగంజిలో జనపనార వ్యాపారంచేయు ఆర్మీనియా దేశస్థుడగు ఏ. డబ్ల్యు. లూకాసు గాయపడి ఆస్పత్రిలోనున్నాడు. పట్టాబజారులో కొందరు జనులు రాళ్లురువ్వుటవల్ల యికనికి దెబ్బలు తగిలెను.

బాబూరు బజారులో ఒక బియ్యపు దుకాణం తగులబెట్టబడెను. రూ॥80 వేలు నష్టం కలిగెను. గత అయిరోపా సంగ్రామ శాంతి స్మారకచిహ్నముగా నిర్మింపబడిన మంటపము ధ్వంసము చేయబడెను. మాల్వీబజారులో చాలా పాపులు తగులబెట్టబడెను.

డక్కాలోని కోర్టులన్నియు మూసివేయబడెను. ఇచటి జనులలో ఏ మతసంఘము వారు ఏ ప్రాంతములో చాలా స్వల్పసంఖ్యాకులుగా నున్నారో ఆ మత సంఘమునకు చెందినవారు యిండ్లు ఖాళీచేసి పోవుచున్నారు.

సైనిక పటాలములు

సైనికులు రప్పింపబడిరి. వారు పట్టణాలలో గస్తీ తిరుగుచున్నారు.

బెంగాలు స్థానిక స్వపరిపాలనా శాఖామంత్రి యగు నవాబు బహదూరు డక్కా నవాబుగారు ఇచటికి వచ్చిరి. యిచటి అధికారులతోను అనధికారులతోను కలిసి సంప్రతించుచున్నారు.

ప్రభుత్వాధికార్లు చేసిన దరిమాపులను బట్టి చూడగా స్త్రీలెవ్వరును ఇంతవరకు చంపబడలేదు, గాయపడలేదు.

మసీదుల ధ్వంసము

మాలిటోలాలోను, పురానాపల్టాలోను, రాయిసాహెబు బజారులోను ఉన్న మూడు ముఖ్యమైన మసీదులు ధ్వంసముచేయబడినవి.

నగరములోని 7 వార్డులలోను 5 వార్డులలో ఉభయమత సంఘముల నాయకుల యొక్క కమిటీలు ఏర్పాటు చేయబడెను. ఈ కమిటీలు అల్లరులను శాంతింపజేయుటకై సామరస్యమును సమకూర్చుటకై ఏర్పాటు చేయబడినవి.

నగరంలోని అనేక ప్రాంతములందు సైనికులు గస్తీ తిరుగుచున్నారు.

నాయసారాకువద్ద పోలీసులు తుపాకులు కాల్చగా 4 గురు మరణించిరి, ఇద్దరు గాయపడిరి.

మొత్తం మరణసంఖ్య

ఇంతవరకును 14 మంది మరణించిరి, 91 మంది గాయపడిరి.

లూటీలు

చాక్‌బజారులో ఒక పెద్ద బట్టలషాపు లూటీ చేయబడెను. లక్షరూపాయలవరకు నష్టము. ఆ బజారులోనే మిఠాయిదుకాణాలు తగులబెట్టబడెను. బూరీగంగారేవులో 4 పడవలు తగులబెట్టబడెను. సాయంకాలం 6 గం॥ మొదలు ఉదయం 6 గం॥ వరకు జనులు వీధులలో తిరుగరాదని ఉత్తరువు చేయబడెను.

ప్రధానమంత్రి డక్కా పోవును

బెంగాలు ప్రధానమంత్రియగు ఫజలులహక్కుగారు, సాబుద్దీనుగారితో కూడా, విమానము మీద డక్కాకు రేపు ఉదయము పోవును. అచట అల్లకల్లోలమును శాంతింప జేయుటకై పోవుచున్నారు. అచటి మసీదులు ధ్వంసము చేయబడుట మహమ్మదీయులకు ఆందోళన కలిగించెను.

బెంగాలు మంత్రివర్గములో చేరినవారి యొక్క పార్టీల మెంబర్లందరును నేటి రాత్రి సమావేశమై 2 గంటలసేపు ఆలోచించిరి.

హిందూమహాసభ సానుభూతి

కలకత్తా, మార్చి 19:—

బెంగాలురాష్ట్ర హిందూ మహాసభ వర్కింగుకమిటీసభ్యుడు డా॥ శ్యామప్రసాద ముఖర్జీగారి అధ్యక్షతను సమావేశమై డక్కా జిల్లాలోను ఖుల్నాజిల్లాలోను యీ కొట్లాటలయందు గాయపడి మరణించినవారికి తమ సానుభూతి నెరింగించుచు తీర్మానము చేసిరి. డక్కా, ఖుల్నా, భోలా, ఫరిద్పూరు, బాఖీ, బోంగాను అను ఉర్లకు తమ ప్రతినిధులను పంపుటకు నిశ్చయించిరి.

(ఆ. ప్రె.)

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

వంగరాష్ట్రంలో కుల్నాజిల్లా గాంగ్చర్ అనే గ్రామంలో మహమ్మదీయులకు హిందూ నామశూద్రులకూ తగాదా యేర్పడ్డది. రెండు వందలమందికి పైగా గాయాలు తగిలాయి. వందలకొద్ది నామశూద్రుల యిండ్లు తగలబెట్టబడ్డాయి. ఈ కలహం ఇంతటితో ఆగక డక్కా పట్టానికి, చుట్టుపక్కలకూ వ్యాపించింది. డక్కాలో ఇప్పటికి 91 మందికి గాయాలు తగిలినట్టూ, 14 మంది మరణించినట్టూ మూడు మసీదులు ధ్వంసమైనట్టూ శిశువులూ, స్త్రీలు కూడా హతులైనట్టూ తెలియవచ్చింది.

* * *

ఇంతటి ఘోరవార్తకు అసలుకారణం ఏమా అని యోచిస్తే చివరకు తేలింది ఏదో చిన్న బాకీనిగురించి అని. ప్రభుత్వంవారింకా కలహకారణాన్ని గురించి ప్రకటన చేయలేదుగాని అనధికారరిత్యా తెలుస్తున్న విషయంఇది: ఒకమహమ్మదీయుడు ఒకనామశూద్రుడికి బాకీపున్నాడట. బాకీదారుడు వెళ్లి మహమ్మదీయుణ్ణి డబ్బు అడిగాడట. పేచీ పెద్దదైంది. దాదాపు రెండువందలమంది మహమ్మదీయులు బల్లాలు వగైరా పుచ్చుకొని ఆ నామశూద్రుణ్ణి పొడిచి చెల్లిపొయ్యారట.

* * *

అంతటితో పోకుండా అప్పుబెట్టిన నామశూద్రుడి తాలూకు ఏడు ఎద్దులను గూడా ముస్లిములు తోలుకెళ్లారు. ఆ యెద్దులను ముస్లిములు వధించబోతున్నారని పుకారు బయలుదేరింది. నామశూద్రులు కొందరు వెళ్లి అందులో మూడు ఎద్దులను తప్పించి తీసుకొచ్చారు. మహమ్మదీయులు మతపరంగా పశుబలి చేయదలుచుకుంటే హిందువులు అడ్డు వొచ్చారని మరోవదంతి పుట్టించారట. ఇంకేం, అమాత్మాడు ఇటు ముస్లిములూ, అటు నామశూద్రులూ కొన్ని వేలమంది కయ్యానికి సిద్ధమైనారు. రాజీప్రయత్నాలు విఫలమైనాయి. గాంగచన్నా గ్రామంలో మహమ్మదీయులు హిందువుల యిండ్లను తగలబెట్టారు. కలబాలా అనే పక్కగ్రామంలో హిందువులు ముస్లిం ఇండ్లను దహించేశారు.

* * *

తరువాత పోలీసువారొచ్చారు. బందోబస్తు చేశారు. 144 శక్షను ప్రయోగించారు. ఇహ అరెస్టులూ, కేసులూ, విచారణవగైరా కర్మకాండయావత్తూ జరుగుతుందనుకోండి! ఈ తగాదాలో తప్పు ముస్లిములదా లేక హిందువులదా అన్నదికూడా మనకు అంతటి ప్రధానవిషయం కాదు. ముస్లిములు గానీ, హిందువులుగానీ ఈ హత్యలకు, అత్యాచారాలకు కారకులైనవారందరూ దండింపబడవలసిందే.

అసలుకలహకారణం ఎంత అల్పమైందో ముందు వివరించే వున్నాం. ఇలాంటి చిన్నచిన్న తగాదాలుకూడా మతకలహాలకిందికి దిగి ఈవిధంగా ప్రజాక్షేమానికి, దేశములో శాంతిభద్రతలకు భంగం కలిగించవలసిందేనా? నిరపరాధులైన స్త్రీ, శిశుహత్యలూ, యిండ్లు తగలబెట్టటాలూ, యీ ఘోరాలన్నీ సంభవించితర్వాత పోలీసువారు చర్య పుచ్చుకోవలసిందేనా, లేక ఇలాంటి అత్యాచారాలు జరగకుండా, ముందే నివారించటానికి అధికారులేమైనా ప్రయత్నం చెయ్యాలా అక్కరలేదా?

* * *

ప్రస్తుతం కుల్నాలోను, డక్కా నగరంలోనూ జరిగిన అల్లరులకు కారణం ఇది అని మేము చెప్పబోవటం లేదుకాని వంగరాష్ట్రంలో ప్రభుత్వంవారవలంబించిన సాంఘిక పక్షపాత విధానం ఆరాష్ట్రంలో ఇలాంటి అల్లరులకు దోహదం కలగజేసినట్టయితే అందులో ఆశ్చర్యపడవలసిందేమీ వుండదు. బెంగాలు ప్రధానామాత్యుడు ఈమధ్య జనాభాలెక్కల విషయంలో చేసిన అవ్యక్త ప్రచారానికి హిందూ సంఘం యావత్తూ ఏవిధంగా ఆగ్రహించిందో తెలిసేవుంది. విద్యాధికుల్లోనే అంత అలజడి బయలుదేరినప్పుడు అజ్ఞానులైన పాటకజనం సంగతి అడగటం ఎందుకూ?

* * *

హిందువులూ, మహమ్మదీయులూ కొట్లాడుకోటం కొత్తకాదు. డక్కాలో జరిగిన ప్రమాదం ఇంతటితో సమసిపొయ్యేదీ కాదు. ఇలాంటి దౌర్జన్యాలు ఇకముందెన్నడూసంభవించకుండాచూడవలసినబాధ్యత దేశక్షేమం కోరేవారందరిపైనా వుంది. వ్యాధి వచ్చింతర్వాత చికిత్సచేయటం కంటే, వ్యాధిరాకుండా నివారించటం సర్వోత్తమం కదా!

* * *

వంగరాష్ట్రంలో సాంఘిక విద్వేషానలం ఇంత తలెత్తటానికి కారణం బ్రిటిషు ప్రభుత్వంవారు బెంగాలులో ప్రవేశపెట్టిన రాజ్యాంగ విధానమేనని నలినీరంజనసర్కారుగారు మొన్ననొక వుపన్యాసంలో చక్కగా విశదీకరించారు. ప్రత్యేక సాంఘిక నియోజకవర్గాలవల్ల హిందువులు, ముస్లిములు ఎవరికివారే అయి సాంఘిక పక్షపాతాలు వృద్ధిచేసుకోటం సంభవిస్తుంది. అదీ కాకుండా, శ్రీ సర్కారుగారు చెప్పినట్టు బెంగాలులో ముస్లిం మంత్రివర్గం అధికారమత్తతవల్ల తాము పాడిందే పాటగా చరిస్తోంది. ఇక హిందువుల సంగతా, అశక్తత వల్లనూ, నిరాశవల్లనూ ఎంతకైనా తెగబడే స్థితిలో వున్నారు. అధికార మదోన్మత్తతా, నిరాశాజనితమైన అతి సాహసమూ ఈరెండూచివరకొకే ఫలితాలను కలగచేస్తాయన్నారు సర్కారుగారు.

ముస్లిములు అధికారం వహించినందుకు సర్కారుగారు ఆక్షేపించటంలేదు. కాని, ముస్లిం మంత్రులు ముస్లిములకే కాకుండా హిందువులకు కూడా బాధ్యులు కావలెనని వారు కోరుతున్నారు. నెవక నవాబుల కాలంలోవలె ముస్లిములు మళ్లీ పాదుషాలై ఇండియాను పాలిస్తారనీ, తాను పులివంటి వాణ్ణనీ బెంగాలు ప్రధాని యిదివరలో చేసిన ఉన్మత్తాలాపాలు అజ్ఞానులైన ముస్లిం ప్రజల్లో వెర్రి వూహలు కలిగించాయంటే ఆశ్చర్యమేముంది? బెంగాలులోనైనా ముస్లిముల కీ నిరంకుశాధికారము బ్రిటిషుప్రభుత్వమువారు బలవంతముగా చొప్పించిన కమ్యూనల్ అవార్డువల్లనే అని ఫజలులహక్కుగారూ, వారి అనుచరులూ గ్రహించటం మంచిది.

* * *

సాంఘికసామరస్యంకోసం ఒకవంక బెంగాలు గవర్నరుగారు వివిధ పక్షనాయకులతో సంప్రతింపులు జరుపుతూ వుండగానే మరొక వంక ఈ మత కలహాలు వ్యాపించటం నిజంగా శోచనీయం. ఇంతటనయినా బెంగాలు ప్రభుత్వంవారు తమ సాంఘిక పక్షపాతబుద్ధిని మరల్చుకొని ఉభయసంఘాలూ ఐకమత్యంతో జీవిస్తేనేగాని దేశానికి మోక్షంలేదని తెలుసుకుంటారని ఆశిస్తున్నాం.

* * *

ప్రస్తుతం బ్రిటన్‌కు అమెరికా సంయుక్త రాష్ట్రాల సహాయం అత్యవసరం కాబట్టి బ్రిటిషుప్రభుత్వంవారు సం. రా. ల్లో విరివిగా తమ యుద్ధాశయములనుగురించి ప్రచారం సాగించబోతున్నారని, భారతదేశం విషయంలో బ్రిటిషువారి విధానాన్ని గురించి శ్రీమతి కమలాదేవి మొదలైనవారు కాంగ్రెసు పక్షంగా ప్రచారం చేసినందున, దానిని ప్రతిఘటించటానికి ఆలోచనలు జరుగుతున్నాయనీ లండను 'హిందూ' విలేఖరి తెలియజేస్తున్నాడు.

* * *

బ్రిటిషు ప్రభుత్వం యెంత తంటాలుపడ్డా భారతదేశం యొక్క నిజపరిస్థితిని గురించి ప్రపంచానికి తెలియకపోతే తాత్కాలికంగా అమెరికా మొదలైన స్వతంత్ర దేశాల కండ్లు మూయవలిసినా చిరకాలం సత్యం మరుగుపడదు. ఇల్లి కండ్లు మూసుకుని పాలుతాగుతూ రెప్పెవ్వరూ చూడటం లేదనుకున్న సానుని అవుతుంది. ఐనా, బ్రిటిషుప్రభుత్వంమాత్రం ఎంతకాలం ఈవిధంగా ఆత్మవంచన చేసుకోగల్గుతుంది? బ్రిటిషు ప్రజలలోకూడా సత్యాన్ని కనిపెట్టకలిగినవారు కొందరైనా లేకపోలేదు.

టర్కీ బ్రిటను విదేశాంగమంత్రుల సమావేశము

బాల్కను పరిస్థితులను గురించి చర్చ

సంపూర్ణమగు అంగీకారము కుదిరినది

గ్రీసుకు టర్కీ ధైర్యము

సమష్టిగా విజయము చూరగొనగలము

కెయిరో, మార్చి 19:—

టర్కీ విదేశాంగమంత్రియగు సారాజోగ్లు గారితో బ్రిటిషు విదేశాంగ మంత్రియగు ఈడెనుగారు సైప్రస్‌ద్వీపములో నిన్న మంగళవారమునాడు సంభాషించిరి.

15 రోజుల క్రింద అంకారాలో వీరిరువురు మాట్లాడుకొనిరి. అప్పటినుండి యిప్పటివరకు అంతర్జాతీయ పరిస్థితులలో ముఖ్యముగా బాల్కను పరిస్థితులలో కొన్ని క్రొత్తవిశేషములు బయల్పడుటచే వాటిని సమగ్రముగా చర్చించుటకై యిప్పుడు వీరిరువురు మరల సమావేశము కావలిసివచ్చెను. సమావేశానంతరము నిన్న బయలువెడలిన ప్రభుత్వప్రకటన చర్చ జరిగిన అన్ని సమస్యలవిషయములలోను అనుసరింపదగిన విధానమును గురించి ఏకాభిప్రాయము కుదిరినట్లు తెల్లడించుచున్నది. ఉభయదేశములకు ఎటువంటి భేదాభిప్రాయమును పొడచూపలేదు.

సైప్రస్‌లో ఈడెనుగారికి సారాజోగ్లుకు అచ్చటి గ్రీకులు బ్రిటిషువారు టర్కీదేశీయులు అఖండమగు స్వాగత మొసగిరి.

సైనికశాసనము

టర్కీలో అమలుపరచిన సైనికశాసనము యొక్క కాలపరిమితిని టర్కీ పార్లమెంటు మరి మూడు నెలవరకు పొడిగించినది.

"సమష్టి విజయము సాధింతుము"

ఏడురోజుల యుద్ధములో గ్రీకులుపొందిన గొప్ప విజయమునకు ఆహారమగు సంతసము వెలిబుచ్చుచు టర్కీ విదేశాంగమంత్రియగు సారాజోగ్లుగారు గ్రీకు పత్రికయొక్క విలేఖరితో గ్రీకుల నుద్దేశించి ఇట్లు చెప్పిరి:—

"సమష్టిగా పోరి విజయము సాధింపగలము. అంతవరకు గ్రీకు విజయములను టర్కీ తన విజయములుగానే భావించుచుండును. ఏడురోజుల యుద్ధములో గ్రీకులు పొందిన విజయము చారిత్రాత్మకమై చెలయగలదు. భవిష్యత్తు ఆశాజనకముగానున్నది. కష్టములు నెదుర్కొనవలసివచ్చును. కాని టర్కీ దేశీయులు కష్టములను లెక్కచేయరు. చివరకు గ్రీసు టర్కీలు సమష్టిగా విజయము సాధించుట నిశ్చయము."

అమెరికను యుద్ధనావలు

న్యూజీలాండులో స్వాగతం

ఆస్ట్రేలియాలో స్వాగత మిచ్చుటకు ఏర్పాట్లు

కర్నల్ నాక్సుగారి ప్రకటన

కన్‌బరా, మార్చి 19:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల యుద్ధనావలు రేపు ఆస్ట్రేలియా రేవగు సిడ్నీలో దిగనున్నవి. యుద్ధనావల అధిపతులకు స్వాగత మిచ్చుటకు సిడ్నీలో గొప్ప ప్రయత్నములు చేయుచున్నారు. న్యూజీలాండుకు గూడ ఈ విధముగానే అమెరికా సంయుక్తరాష్ట్రములు తన యుద్ధనావలను పంపెను. ఎందుకిట్లు పంపెనని బయటిదేశములవా రాలోచనలు చేయుచున్నారు.

నాక్సుగారి ప్రకటన

వాషింగ్టను, మార్చి 19:—

అమెరికా సంయుక్తరాష్ట్ర నౌకాదళశాఖామాత్యులగు కర్నల్ నాక్సుగారి విషయమై యిట్లు చెప్పిరి:—

"ఆస్ట్రేలియా వ్యవహారములను ఎప్పటికప్పుడు తెలిసికొనుచున్నాము. ఆ దేశముయొక్క ఆశయములపట్ల మాకు గొప్ప సానుభూతికలదు."

ఆస్ట్రేలియా న్యూజీలాండులకు పంపబడిన యుద్ధనావలు తప్ప అమెరికా సంయుక్తరాష్ట్ర యుద్ధనావ లితర మేవియు దక్షిణపసిఫిక్ ప్రాంతములో లేవు.

న్యూజీలాండులో స్వాగతం

ఆక్లాండు, మార్చి 19:—

న్యూజీలాండుకువచ్చిన అమెరికను యుద్ధనావల అధిపతులకు ఆనావలలోని ఇతరులకు ఆక్లాండురేవులో ఆపట్టణపుమేయరు స్వాగత మిచ్చెను. అమెరికాసంయుక్తరాష్ట్రములు తమ దేశమువిషయమున తీసికొనుచున్న శ్రద్ధకు మేయరు కృతజ్ఞత తెలిపెను. అమెరికను యుద్ధనావల అధిపతుల తరపున కాప్టెన్‌గారు తమ కిచ్చిన స్వాగతమునకు కృతజ్ఞత తెలిపిరి.

హాలెండు విదేశాంగమంత్రి

రూజ్వెల్టుగారితో సంప్రతించుట

డచ్ ఈస్టిండీసునుగురించి

వాషింగ్టను, మార్చి 19:—

లండనునుండి వచ్చిన హాలెండువిదేశాంగమంత్రియగు క్లాఫెన్సుగారు అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులగురూజ్వెల్టుగారితో హాలెండు వలసరాజ్యమగుటచే ఈస్టిండీసునుగురించి ముచ్చటించిరి.

అమెరికాపై ఆశ

వెటెయినుగారి ప్రకటన

ఆహారపదార్థముల ఆవశ్యకత

విచీ, మార్చి 19:—

అనాక్రమిత ఫ్రాన్సుభాగమునకు ప్రధానియగు పెటెయినుగారు రేడియోద్వారా ఇట్లు ఉపన్యసించిరి:—

"మాకు ఆహారపదార్థములు చాలాతక్కువగా నున్నవి. అమెరికా సంయుక్తరాష్ట్రములమీదనే ఆశపెట్టుకొనియున్నాము. ఫ్రాన్సుదేశము అనేకకష్టముల నెదుర్కొనుచున్నది. చేతనైనంత ఎక్కువగా పండించుటకు వ్యవసాయదారులు పాటుపడుచున్నారు, కాని అది చాలదు."

యుద్ధనావల నిర్మాణం

అమెరికా సెనేటు వ్యయమున కనుమతించుట

వాషింగ్టను, మార్చి 19:—

పసిఫిక్ అట్లాంటికు మహాసముద్రములలో పనిచేయుటకు వలసినన్ని యుద్ధనావలనిర్మాణమునకు 344 కోట్ల 70 లక్షల డాలర్ల వ్యయమునకు సెనేటు ఆమోదించెను. ప్రతినిధులసభ ఈవరకే ఆమోదము తెలిపెను.

రూజ్వెల్టుగారికి విశ్రాంతి

వాషింగ్టను, మార్చి 19:—

రూజ్వెల్టుగారు విశ్రాంతి తీసికొనుటకై తమ సొంత పారనావపై ఫ్లారిడాలో ఒక రేవుకు పోయిరి. వీరినావకు రక్షణగా రెండు డిస్ట్రాయర్లు కూడా పోయెను.

బ్రిటనులోని జెక్ సేనలు

బ్రిటనులోని జెకోస్లోవేకియా సేనలను జెకోస్లోవేకియా అధ్యక్షుడు డాక్టరు బీనెసుగారు (ఎడమవైపున) పోలాండు ప్రధాని జెనరల్ సికోర్సుకిగారు (కుడివైపున) తనిఖీచేయుట

ఆక్రమిత దేశములు

జర్మనీ ఆర్థిక దౌర్జన్యం

పార్లమెంటులో వివరణం

రషియా బ్రిటను మైత్రికి

హోలెండుప్రధాని అడ్డుపడలేదు

లండను, మార్చి 19:—

బ్రిటను రషియాలు పరస్పరము యుద్ధము ప్రకటించుకొను త్రోవలోనున్నవని సూచించు మాట లండనులోనున్న హోలెండు ప్రధానియగు సికార్సికీగారు చేసిన ఉపన్యాసములో ఎచ్చటనులేదనియు, రష్యా బ్రిటనులు ఒడంబడికగా వించుకొనుట ఆ రెండు దేశముల బాధ్యతయనియు, మధ్యవారెవరైన అడ్డుపడినను బ్రిటను పాటించదనియు పార్లమెంటులో బ్రిటిషు సహాయ విదేశాంగ మంత్రియగు బట్లర్గుగారు వెడ్జివుడ్ గారి ప్రశ్నకు బదులుచెప్పిరి.

గ్రీకు ఆల్బేనియను పొరులను ఇటాలియను సైనికులు చెరబట్టుట అంతర్జాతీయ సూత్రములకు విరుద్ధమనియు, మెక్సికో ప్రభుత్వము సబబైన చూచనను అంగీకరించ నంతవరకు అచ్చటి పెట్రోలుగనుల విషయమై ఆ ప్రభుత్వముతో బ్రిటనుకు ఏర్పడిన తగాదా పరిష్కారము కాదనియు, అబిసీనియాలోని ఇటాలియను పొరులను ఇటలీకి చేర్చుటకు అడ్డుపెట్టకూడదని బ్రిటనుకు ఇటలీ ఇంతవరకు కోరిక తెలియజేయదనియు, రుమేనియాలోని యూదులు 700 మంది పాలెస్టయినుకు పంపబడిరనియు బల్గేరియాలోని యూదులుగూడ అచ్చటికి పంపబడుదురనియు, పార్లమెంటులో ఇతర ప్రశ్నలకు సమాధానము చెప్పబడెను.

జర్మనీ ఆర్థిక దౌర్జన్యం

ఇంకొక ప్రశ్నకు సమాధానముగా బట్లరుగారు, జర్మనీ ఆక్రమించిన దేశములను జర్మనీ ఏ విధముగా పిండుచున్నదియు ఇట్లు వివరించిరి:—

"రుమేనియా బల్గేరియా జెకోస్లేవేకియాల నుండినాశ్రయ ఏటి 115 కోట్ల పౌనుల చొప్పున జర్మనీ ఇతర ఆక్రమిత దేశముల నుండి పుచ్చుకొనుచున్నది. ఈ మొత్తములో 108 కోట్లురొక్కముగానుమిగత మొత్తముదురుపరూపముగాను ఈ దేశము లీయవలసి యుండును. నార్వే 6 కోట్ల 80 లక్షల పౌనులు చెల్లించవలెను. అనగా నార్వే దేశీయుడు ప్రతివాడు సగటున 25 పౌనులు చెల్లించవలెను. డెన్మార్కు 2కోట్ల 60లక్షల పౌనులు అనగా తలకు సగటున 8 పౌనులు, బెల్జియము 7 కోట్ల 50 లక్షలు (తలకు సగటున 8 పౌనులు), హాలెండు 5 కోట్ల 54 లక్షల పౌనులు (తలకు 6 పౌనులు), ఫ్రాన్సు 82 కోట్ల 70 లక్షల పౌనులు (తలకు 20 పౌనులు) చెల్లించవలెను.

హోలెండు జెకోస్లేవేకియా రుమేనియా బల్గేరియాలు చెల్లించు మొత్తము లెంతో తెలియదు. తెలిసిన దేశములలో కెల్ల నార్వేమీద ఎక్కువ ఆర్థికభారము మోపబడినది. యుద్ధమునకు పూర్వము మొత్తము ఆ దేశమునకు వచ్చుచుండిన ఆదాయములో, ఆ దేశము ఇప్పుడు జర్మనికి చెల్లించవలసిన మొత్తము నూటనవవంతు.

జర్మనీ ఓడిన తర్వాత జర్మనీదగ్గర మిత్రరాజ్యములు వసూలు చేసిన మొత్తములకన్న జర్మనీ వసూలుచేయుచున్న మొత్తములు చాలా ఎక్కువ.

జర్మను సముద్రరేవులపై దాడి

కీల, విల్హెల్ష్హేవెనులో మంటలు, పేలుళ్లు

ఇతర స్థానములపైనకూడ బ్రిటిషు విమానములు దెబ్బతీయుట

లండను, మార్చి 19:—

మంగళవారం రాత్రి ఉత్తర జర్మనీ సముద్ర రేవులలో, కీల్, విల్హెల్మ్షేవెనులలోని డాకులు, పారిశ్రామిక స్థానములు, నూనె టాంకులపై బ్రిటిషు విమానములు గురిపెట్టి దెబ్బతీసినవి.

మంచుపాగ ఆవరించినా, వాతావరణస్థితి మారుచుండినా, బ్రిటిషు బాంబర్లు అనేకములు మంగళవారం రాత్రి జర్మను సముద్రరేవులలో తమ లక్ష్యములను గుర్తుపట్టకలిగినవి. విల్హెల్మ్షేవెను, కీల్‌లో రెండుచోట్ల అనేక పేలుళ్లు, మంటలు కలిగినవి. అనేకమంటలు చాలా పెద్దవిగా నుండినవి.

రాటర్డాం పెట్రోలు హార్బరు పాడుగునన్నున్న నూనెటాంకులలో మంటలు బయలుదేరినవి. ఎండెను డాకులు, హాలెండులో రెండు విమానాశ్రయములు, టెక్సెలులో సైనికస్థానముపైన గూడ బాంబులు వేయవేయబడినవి.

డచ్చి కోస్తా ప్రాంతమున నున్న జర్మను నావలపై మంగళవారం పగలు బాంబులు వేయబడినవి. మరఫిరంగులు పేల్చబడినవి.

ఒక బ్రిటిషు విమానము కనబడలేదు.

ముందు తెలిసిన ఒక శత్రువిమానం కాక బ్రిటిషు బాంబర్లు మరి రెండు జర్మను విమానములను నాశనము చేసినవని ఇప్పుడు తెలిసినది.

కొలోను పైదాడి

లండను, మార్చి 20:—

నిన్న బుధవారం రాత్రి రాయలుఎయిరుఫోర్సు బాంబర్లు కొలోనుమీద అతి జయప్రదమైన దాడి దీసెను.

బెమెక్, విల్హెల్మ్స్, హేవెన్‌పై దాడి

లండన్, మార్చి 18:—

సోమవారంరాత్రి బ్రిటిషుబాంబరు విమానములు బ్రెమెన్, విల్హెల్మ్స్, హేవెనులోని డాకులు, పారిశ్రామిక స్థానములపైబాంబులు వేసిన ఫలితంగ, అనేకపేలుళ్లు జరుగుట, మంటలురేగుట గమనించబడినది.

రాటర్డాం పెట్రోలు టాంకులలో ఒక పెద్ద మంట లేచినది.

ఒంటరివిమానాలు ఎండెను, ఓల్డెన్‌బర్గుపై దెబ్బతీసినవి.

ఈచర్యలలో శత్రువుల రాత్రి పోరాట విమానమొకటి కూల్చబడెను. అది దుండుతా కూలినది.

ఫ్రీసియను లంకల ప్రాంతమున ఒక పెద్ద శత్రు సగఫరా నావపై బ్రిటిషుకోస్తా విమానములు టార్పెడోలు ప్రయోగించి ముంచినవి.

జర్మనీకి అనాక్రమిత దేశములు పంపు వస్తువులు నిలువలో కొంతభాగమునకు సరిపడ్డ వస్తువులనుమాత్రమే జర్మనీ ఈ దేశములకు పంపుచున్నది. ఆప్రత్యేకముగా పెట్రోలు నుటకిదియొక మార్గము. మిగత నిలువకు జర్మనీనోటిచ్చుచున్నది. ఈకొగితములు ఎంతకు ఇప్పుడుకాని ఇకముందుగాని ప్రయోజనపడవు.

బ్రిటిషు యుద్ధనావలు

అమెరికాలో నిర్మించుటకు బ్రిటను అనుమతికోరుట

10 కోట్ల డాలర్ల ప్రత్తి బ్రిటనుకు అమెరికా పంపును

జలాంతర్గామి విధ్వంసక నావలు వెంటనే పంపబడును

వాషింగ్టను, మార్చి 20:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల నౌకాదళశాఖామాత్యులగు కర్నల్ నాక్సుగారు పత్రికా విలేఖరులతో ఇట్లు చెప్పిరి:—

"అమెరికా సంయుక్తరాష్ట్రములలో యుద్ధనావలు నిర్మింపబడుచున్న ప్రదేశములలో, తన యుద్ధనావలను నిర్మించుకొనుటకవకాశ మొసగవలె నని బ్రిటను వారు నాలుగు రోజులక్రింద కోరిక తెలిపినది. ఇంకను అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వ మా కోరిక విషయమై ఎట్టి నిర్ణయమును చేసికొనలేదు.

జలాంతర్గాములను వేటాడి విధ్వంసముచేయుటకు పనికివచ్చు నిమిత్తం, చిన్నయుద్ధనావలను మోటారు టార్పెడో బోట్లను, మరియొకరకపు చిన్నబోట్లను మొట్టమొదట బ్రిటనుకు పంపబడును."

10 కోట్ల డాలర్ల ప్రత్తి

అరువు కవులు చట్టము నమలుపరుచుటకు 700 కోట్ల డాలర్లను కోరుచున్న బిల్లుపై ప్రతినిధుల సభలో మంగళవారము జరిగిన చర్చలో వుద్రంగారు ఆఖర్చు మొత్తము ఏ అంశములక్రింద వ్యయపరుపబడునో, ఆ అంశములలో ఒకదానిని బయటపెట్టిరి. 10 కోట్ల డాలర్ల విలువగల ప్రత్తిని బ్రిటనుకు పంపుటకు నుం 5 కోట్లడాలర్ల పొగాకును బ్రిటనుకు పంపుటకును అమెరికాసంయుక్తరాష్ట్రములు నిశ్చయించినదని వారు చెప్పిరి. అరువుకవులు చట్టము నమలుపరుచుటకు కోరబడిన 700 కోట్లలో ఆహారపదార్థములు, ఇతరముడిసరుకులు కొనిపంపుటకు ప్రత్యేకించిన మొత్తము 135కోట్లు. ప్రత్తికొనిపంపుటకు, పొగాకు కొనిపంపుటకు ఈ 135 కోట్లనుండి ఖర్చుపెట్టబడును.

700 కోట్లు యెట్లు ఖర్చుపెట్టెదరో వెల్లడియగుట రూజ్వెల్టుగారి కిష్టములేదు. వెల్లడియైన ఈ అంశమున కింకను యొక్కువ ప్రచారము కలుగకుండుటకై ప్రతినిధుల సభయొక్క చర్చలను పూర్తిగా తెలుపు గ్రంథములో వుద్రంగారు యీ అంశమును బహిరంగపరుచుచు చెప్పిన వాక్యములను తీసివేసెదరు.

అరువుకవులు చట్టము నమలుపరుచుటకు సంబంధించిన 175 కోట్ల మొత్తమును ప్రతినిధులసభ 366-55 వోట్లతో ఆమోదించెను.

అమెరికా యుద్ధములో దిగినట్లే

"అరువుకవులు చట్టము నమలుపరించి బ్రిటనుకు అమెరికా సంయుక్తరాష్ట్రములు తన సొంత ఓడలలో సరుకులుసంపగలదు. వాటిని జర్మనీ ముంచినచో, అమెరికా సంయుక్తరాష్ట్రములు యుద్ధములో దిగకతప్పదు" అని న్యూయార్కు సిటీలో ఒక అమెరికను నిపుణుడు వ్రాసెను.

లండనుపై బాంబులవర్షం

బుధవారంరాత్రి తీవ్రాతితీవ్రమైన విమానదాడి

శత్రువిమానములు అనేకగంటలసేపు ఆగకుండా వ్యవహరించుట

మంగళవారంరాత్రి హాల్లుపై దాడి

లండను, మార్చి 19:—

బ్రిటిషువారలు, డాకులపై గురిపెట్టే పద్ధతి కనుగుణంగా, జర్మను విమానములు మంగళవారం రాత్రి హాల్లుపై తమ పెద్ద పోటును కేంద్రీకరించినవి. కొన్ని ఘంటల సేపు దాడివిమానములు ఒకటివెంట ఒకటి వరుసగావచ్చి, ఆస్తికి విస్తారమైన నష్టమును కలిగించినవి. నగరంలో కొన్నిచోట్ల మంటలు లేచినవి, గాని, అతి ఉపద్రవకరమైన పరిస్థితులలో కూడ అగ్నినిర్వాపకులు, అగ్నిరక్షకులు, వాలంటీరులు, పోలీసులు కలసి, మంటలను చల్లార్చ యత్నించినారు. కూలినయిండ్ల శిథిలములలో కొంతమంది చిక్కుకొని పోయిరి. శతఘ్నులు తీవ్రముగా అగ్నిగోళములను కురిపించినవి. ఒక హరికేను పోరాటవిమానము నార్త్ఫోక్ కోస్తాప్రాంతమున ఒక జర్మను దాడివిమానమును బుధవారం వేకువన కూల్చినది.

లండనుపై దాడి

ఇవాళ (బుధవారం) పగలు బ్రిటనులో నేలమీద ఎక్కడను బాంబులు వేసినట్లు వార్తలు రాలేదు. సాయంత్రంవరకు శత్రు దాడిహెచ్చరిక మ్రోగలేదు. బ్రిటిషుకోస్తా మీదుగ కొద్దిగా శత్రువిమానసంచలనము ఉండినది. ఇవాళ ఉదయం ఉత్తర సముద్రంలోనికి ఒక డార్నియర్ 17 కూల్చబడినది.

ఇవాళరాత్రి ఇటీవల కొన్నాళ్లకంటె పెందలకడనే లండను ప్రాంతమున దాడి హెచ్చరిక మ్రోగించబడినది. తక్షణమే శతఘ్నిశబ్దము వినిపించినది. ఇవాళరాత్రిదాడులలో లండనే ముఖ్యలక్ష్యమైనట్లు త్వరలో తేలినది. శత్రువిమానములు కలిసి లండనుపై తిరుగుచుండగా, ఇంజనుల శబ్దము చాలా పెద్దదిగానుండెను. దీనినిబట్టి శత్రువిమానములు క్రిందుగా యెగురుచుండినవనిగాని, మామూలుగా లండనుపై ఒక్కసారి వ్యవహరించు విమానములకంటె ఎక్కువ సంఖ్యగాని వచ్చినవని తేలుచున్నది. చురుకుగా ప్రారంభమైనదాడి పోనుపోన తీవ్రతరమైనది. శతఘ్ని ప్రయోగము అతితీవ్రముగా నుండెను. ఇంత తీవ్రముగా ఈ సంవత్సరం శతఘ్నులు ప్రయోగింపబడలేదని ఒకడు చెప్పెను. శతఘ్ని గోళముల మెరుపులవలె ఎక్కువగా ప్రకాశించినవి. అనేక ప్రాంతములలో పెద్దపేలుడు బాంబులు ఇండ్లకు తగిలినవి. శిథిలములలో చిక్కిన ప్రజలను బయటతీయడానికి రక్షణదళములు వడిగా పని చేసినవి.

ఒక శత్రువిమానమును కూల్చుట

లండను, మార్చి 19, 20:—

ఇంతవరకు ఇవాళ లండనుపైకి వచ్చిన శత్రువిమానములలో ఒకదానిని శతఘ్నులు కూల్చినవనిసాధికారంగా ప్రకటింపబడినది. లండనులో అనేక ప్రాంతములలో పెద్ద పేలుడుబాంబులు వేయబడినవని నడిరాత్రి వార్తలు వచ్చినవి. జనహాని జరిగినది. కొంతమంది శిథిలములక్రింద చిక్కుకొని పోయిరి.

నాలుగు ఆసుపత్రులకు దెబ్బతగులుట

లండను, మార్చి 20:—

నిన్న (బుధవారం) రాత్రి, క్రిస్మసు ముందు జరుగుచుండిన భీకరమైన దాడుల వంటిది జరిగెను. నాలుగు ఆస్పత్రులకు దెబ్బ తగిలినది. శతఘ్నులు అతి తీవ్రముగా దాడి విమానములు నెదుర్కొన్నవి.

ఒక ఆస్పత్రిలో 1200 మంది రోగులుండిరి. కాని కొద్దిమందికిమాత్రమే స్వల్పమైన గాయములు తగిలినవి. ఇవాళ (గురువారం) వేకువన నూరుమందికిపైన ఖాళీచేయబడిరి. ఇంకా చాలామంది ఖాళీ చేయబడుచుండిరి. దేశంలో ఇతరత్ర సంచలనము స్వల్పముగా నుండెను.

తీవ్రాతితీవ్రమైనదాడి

లండను, మార్చి 20:—

విధివిరామంలేకుండా అనేక ఘంటల సేపు దాడి జరిగిన తర్వాత నడిరాత్రి అయిన కొంతసేపటికి "దాడి విమానములు వెళ్ళిపోయినవి." అనే సూచన మ్రోగినది. దాడి విమానములు అనేక దిక్కులనుండి జట్లు జట్లుగా వచ్చినవి. ఈ సంవత్సరంలో ప్రధాననగరంపై జరిగిన దాడు లన్నింటికంటె ఇది తీవ్రాతితీవ్రమైనదిగా తెలిసినది.

విస్తారమైన ప్రాంతంలో దాడి విమానములు వెంబడివెంబడి జట్టుగా వచ్చి వేల కొలది చిచ్చు బాంబులను కురిపించినవి. భవన శిథిలములలో చిక్కుకొన్నవారిని రక్షించుటకు బుధవారం (గురువారము) వేకువన రక్షణదళములు పని చేయుచుండిరి. మంటలు త్వరలో అర్పబడినవి.

యుగోస్లేవియా

జర్మనీ ప్రతిఘటన యత్నము

సైన్యాభివృద్ధి

సంభాషణలమాట ఉత్తది

బెల్గ్రేడు, మార్చి 20:—

యుగోస్లేవియాతో జర్మనీ లేఖాయుధారిద్వారా సంభాషణలు జరుపుచున్నది. యుగోస్లేవియా ప్రధానియు, విదేశాంగమంత్రియు జర్మనీకి ప్రయాణమగుదురని ఒకవార్త ప్రకటింపబడినది. ఆ వార్త తెలిపిన సమయము దాటిపోయినది. ఇంకను యుగోస్లేవియా ప్రధానియు, విదేశాంగ మంత్రియు యుగోస్లేవియాలోనే ఉన్నారు.

యుగోస్లేవియా సైన్యాభివృద్ధి

బల్గేరియా రుమేనియాలవలె జర్మనీకి సహాయము చేయుటకుగాక, అవసర మేర్పడుచో జర్మనీని ప్రతిఘటించుటకు, యుగోస్లేవియా తన సైన్యమును వృద్ధిపరుచుకొనుచున్నది. ఎక్కువమంది ప్రజలను సైన్యములో చేరుకొనుచున్నది.

యుగోస్లేవియా జర్మనీ జపాను ఇటలీలతో చేరుననియు, అంతేకాక నిరాక్రమణపు టొడంబడిక కూడ చేసికొనుననియు జర్మనీ విరివిగా వార్తలు ప్రకటించెను. ముందరి కాళ్లకు బంధాలువేయు ఈ క్రొత్త రకపు బలవంతమునకు యుగోస్లేవియా లొంగలేదు.

తమ పక్షము చేరవలె నని యుగోస్లేవియాను బ్రిటనును అమెరికాసంయుక్తరాష్ట్రములును బెదిరించుచున్నట్లు జర్మను అసత్య ప్రచారము చేయుచున్నది. జర్మనీ ఆ దేశమును లోబరుచుకొనుటకు చేయుచున్న గొప్ప బలవంతమును గురించి ఒక్కమాట యైనను బయటకు చెప్పుటలేదు. యుగోస్లేవియా చుట్టునున్న దేశములు లొంగినవి గనుక యుగోస్లేవియా గూడ సులభముగా లొంగిపోవునని జర్మను అధికారులు బహిరంగముగా చెప్పిరి. యుగోస్లేవియా ప్రజలు ధైర్యశాలులు గనుక వారి నెట్టయిన అణగగొట్టవలెనని మొదటినుండియు జర్మనీ ఆలోచనచేసికొనియేయుండెను.

గ్రీసుపైన దండెత్తుటకు పట్టి సాకుచెప్పిన బాగుండును? గ్రీసులోని సెల్లోనికా నగరమును పట్టుకొనుటకు యుగోస్లేవియా ప్రాతికూల్యము తెలుపుచో ఏమి చేయవలెను? ఈ రెండు సమస్యలు హిట్లరును ఇప్పుడు వేధించుచున్నవి.

బల్గేరియారాజు

జర్మనుసైనికవిన్యాసములో వాల్గొనుట

సోఫియా, మార్చి 19:—

బల్గేరియారాజగు బోరిస్‌గారును వారి సోదరుడును జర్మనువిమానదళములయొక్కయు, టాంకు డివిజనులయొక్కయు విన్యాసములలో పాల్గొనిరి.

51 వేలటన్నుల వెడ్డ జర్మనునావ

"బ్రెమెన్" పూర్తిగా నాశనమైనది

లండను, మార్చి 19:—

51 వేల టన్నుల మెదటిరకం జర్మను ప్రయాణికనావ "బ్రెమెన్" పూర్తిగా నాశనమైపోయినది. అని "గాట్ బాల్గ్స్ పోస్టెన్" అను స్వీడిషు పత్రికయొక్క బర్లిను విలేఖరి తెలుపుచున్నాడు.

విచారించగా, అనేకచోట్ల ఒకటే పర్యాయము మంటలులేచుటవల్ల, అది ప్రమాదంవల్ల జరిగినది కాదని నిశ్చయించవచ్చును.

విచీ ప్రభుత్వ విరోధులకు డావాబు

మార్షలు పెటెయిను రేడియో ప్రసంగం

లండను, మార్చి 19:—

మార్షలు పెటెయిను ఫ్రెంచి ప్రజలకు రేడియోలో ప్రసంగిస్తూ, తన ప్రభుత్వము విమర్శనలను ప్రస్తావించి, ఇట్లనెను:—

"మళ్ళీ ఫ్రాన్సు పూర్వంలాగ స్వతంత్రమయినరోజు వేగ మీకు వేరే రాజ్యాంగ ప్రణాళికను అర్పించగలను. ఇంతలో, మేము పాలన సాగించవలెను."

పారిస్‌లో, నిషిద్ధప్రాంతమున తమ కార్యమును నిర్వహించుచున్న వారినిగురించి, ఫ్రెంచి పోలీసులగురించి ఆలోచించవలసినది అతడు శ్రోతలను కోరెను.

రెండు "మాలటావు రొట్టె బుట్టల బాంబులు" ఒక ప్రాంతములో పేలినవి. చిచ్చుబాంబులు నగరాలు మీదున్న చోట పడినవి. "ఈ దృశ్యము పశ్చిమ రంగమున జ్ఞాపకము తెచ్చినది. శతఘ్నులు అగ్ని కురిపించుచుండినవి. బాంబులు బోలములలో నుండి చుట్టుప్రక్కల జిల్లాలను కాంతపరచేసినవి."

మదరాసు కార్పొరేషను

బడ్జటు చర్చలో ప్రాథమిక విద్యగూర్చి సూచనలు

విద్యాశాఖ ఉద్యోగి నియామకం

మదరాసు, మార్చి 20:—

నిన్న సాయంకాలం కార్పొరేషను సాధారణ సమావేశమునందు, విద్యాశాఖ ఉద్యోగి నియామకంగూర్చి కమిషనరు శిఫార్సు ఆమోదించబడెను. సి. బాసుదేవుగారు అన్యక్షత వహించిరి. ప్రభుత్వంవారు క్రొత్త విద్యాశాఖాధికారి నియామకమును ఆమోదించువరకు, మిస్. ఎం. ఎం. స్వామికన్న బి. ఎ., ఎల్. టి. కార్పొరేషను బాలికా పాఠశాలల సూపర్వైంటు నియమింపబడవలెనని కమిషనరుగారు శిఫార్సుచేసిరి.

మరికొన్ని సామాన్యవిషయములు చర్చించిన పిమ్మట సభలో 1941-42 బడ్జటు చర్చ కొనసాగెను.

ఉచిత ప్రాథమికపాఠశాల

జీజ మహమ్మదు గౌజుగారు మాట్లాడుచు, సెకండరీవిద్యకు ఖర్చు పెంచుటకు ముందుగ నగరంలో ప్రాథమికవిద్య ఉచితంగా అందరిబిడ్డలకు నేర్పే ఏర్పాటు చేయవలెనని కోరిరి.

ఎన్. రాజగోపాలనుగారు పౌకర్యాలు తగ్గింపబడేరనియు, ప్రభుత్వంవారు ఎన్నిసారులు హెచ్చరించినా వినక ఋణాలు పెంచుచున్నారనియు, కమిషనరు తయారుచేసిన బడ్జటుత్రోసి రాజుచేసి, యుంగరిలో యీ బడ్జటు తయారుజేసిరనియు నుడివిరి. స్థిరమగు కట్టుబాటుల ననుసరించి ఖర్చులు నిర్ణయించలేదనియు, పెద్దఉద్యోగుల జీతాలు పెంచి, అవసరంగా క్రొత్తవారిని నియమించుచున్నారు. పరిపాలనయందు చాలలోపములున్నవి. బడ్జటు తయారుచేయుటలో నియమ విరుద్ధంగా ప్రవర్తించినందున ప్రభుత్వంవారు చర్యదీసుకొనవలసియుండు ననియు రాజగోపాలనుగారనిరి.

ఎన్. గోపాలమీనవుగారు క్రొత్తపన్నులు లేకుండా సౌకర్యములు ఎక్కువచేయజిడిన వనిరి. కార్పొరేషను పారిశ్రామికసంస్థ కాదనియు కార్మికశ్రేయం చూచే ప్రత్యేకోద్యోగి అవసరంలేదనియు, కార్మికవర్గ ప్రతినిధులు కౌన్సిలులోనున్నారుకనుక, యీ ఉద్యోగిని నియమించనవసరంలేదనియు, తెల్పిరి. సెకండరీ విద్యావిధానం బాగులేదనియు, ప్రాథమికవిద్యకు ఎక్కువ ఖర్చుచేయవలె ననియు మందులు తగినన్ని దొరకకుండా ఉన్నపుడు వైద్యసహాయం తద్గించుట బాగులేదనిరి.

కార్మికులకొరకు వెల్ఫేరు ఉద్యోగిని నియమించనవసరంలేదని సి. తాడులింగంగారు నుడివిరి. హెల్తు డిపార్టుమెంటునుండి, కుప్పనూడ్చుశాఖ వేరుచేయరాదనియు, దినవ పనివారికి ఆయాడివిజనులలో వేరువేరు కార్యాలయాలుండాలికాని, కార్పొరేషను భవనంతో పనియుండరాదనియు చెప్పిరి. ఉచితప్రారంభవిద్య ఉండా లనిరి.

పురిటిసౌకర్యములు

పేదవారికి పురిటిసహాయం ఎక్కువ చేయాలనియు, కార్మికులకు ఎక్కువపాఠశాలలు పెట్టాలనియు కె. మురుగేశనుగారనిరి.

అబ్దుర్ఖ జేసుదాసనుగారు, ఉత్తరభాగమునందు హైస్కూలు ఒకటి స్థాపించవలెననిరి.

ఉద్యోగులసంఖ్య ఎక్కువ చేయబడెను. కాని, పేదవారికి ఆరోగ్య సౌకర్యములు యెక్కువచేయలేదని కె. శ్రీరాములు నాయుడుగారనిరి.

పన్నులులేకుండా చేయుట మంచిదేనాయని తియబాల్డుగారు సందేహించిరి. నగరంలో జనసంఖ్య హెచ్చింది. అందుచే రాబడి కూడ హెచ్చగలదు. కార్యనిర్వాహక ఉద్యోగులను అయినపుడు కానపుడు విమర్శించరాదు. పెద్ద ఉద్యోగులయందు విశ్వాసముంచవలెను. నగరంలో ఆరోగ్య సౌకర్యము లెక్కువ లేకుండుట నిజమేకాని ఆస్పత్రులకన్న మనకన్న తక్కువవారియందు ప్రేమ కలిగియుండుట ఎక్కువ అవసరము. రోడ్లపని కంట్రాక్టుకి యిచ్చుట మంచిది. కార్మికుల శ్రేయం చూసే వెల్ఫేరు ఆఫీసరు ఉండడం సర్వదా మంచిది. కార్మిక సంఘములకు యితడు విరోధి కానేరడు అని తియబాల్డుగారు తెలిపిరి.

ఆస్తిపన్నువృద్ధి చేయాలను కమిషనరు సూచన అంగీకరించి యుండిన మంచిదని జి. రాజమన్నారుగెట్టిగా రనిరి.

టి. ఆర్. కోదండరామ ముదల్యారుగారు ప్రశ్నను ప్రశంసించిరి. సభ తిరిగి 25 వ తేదీన జరుగును.

ఇండియా రిజర్వుబ్యాంకి రేటు

బొంబాయి, మార్చి 20:—

ఇండియా రిజర్వుబ్యాంకిడిస్కౌంటురేటు సాలుకు 3% తో మార్పులేకున్నది. (అ. ప్రె.)

ఎగ్మూరుకోర్టు:

కమ్యునిస్టు కుట్రకేసు

(వి. హనుమంతరావుగారి ఎడుట)

మదరాసు, మార్చి 19:—

క్రైమ్‌బ్రాంచి పోలీసు ఇన్స్పెక్టరు సి. వి. అరుణగిరిమొదల్యారుగారు నేడు మరికొన్ని డాక్యుమెంట్లను దాఖలుచేసిరి. ఇందు హెచ్చుగ రష్యా, ఫిన్లండు యుద్ధము జర్మనీ రష్యాల మైత్రికి సంబంధించినవి హెచ్చుగ ఉండెను. 45 డాక్యుమెంట్లు ఒక ఫైలులో దొరకెనని సాక్షి చెప్పగా మాట్లాడ్ ప్రసంగముగూడా అందే దొరకెనా యని రామమూర్తిగారనగా బౌనని ఇన్స్పెక్టరు అనెను. మాట్లాడ్ అట్టి ప్రసంగముచేసెను గావున రష్యాతో రాజకీయ సంబంధముల ప్రభుత్వం తెంపుకొనవలసినదిగ సాక్షి సిఫార్సుచేయరాదా అని రామమూర్తిగారనగా చూస్తాం లెండి అని సాక్షి చెప్పెను. మరికొన్ని పత్రముల దాఖలుచేయుచూ వీటి వల్ల కమ్యునిస్టు పార్టీ కార్యక్రమము, ఆయుధపట్లు తెల్లమగుచున్న వని ఇన్స్పెక్టరుగారనిరి. మిగిలిన విచారణ రేపటికి వాయిదా వేయబడెను.

వాతావరణస్థితి

1941-వ సం॥ మార్చినెల 20-వతేది గురువారము ఉదయము 8 గంటలకు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	నంబరు 1-వ తేదినుండి వర్షము	సామాన్యపు వర్షము
గోపాలపూరు	84	76	0	0.3	—5.8
విశాఖపట్టణము	87	75	0	5.3	—0.6
కాకినాడ	94	73	0	8.1	+1.1
మచిలీపట్టణము	90	75	0	7.6	+0.2
కర్నూలు	102	75	0	0.3	—1.7
బళ్లారి	100	76	0	1.3	—1.4
కడప	102	77	0	6.5	+1.3
నెల్లూరు	94	75	0	28.3	12.0
కడలూరు	88	79	0	54.4	29.5
వెల్లూరు	97	75	0	12 5	+1 0
సేలము	98	77	0	3.7	—1 8
కోయంబత్తూరు	97	75	0	17.4	11.3
తిరుచినాపల్లి	98	79	0	14.1	+4.5
నాగపట్టణము	86	79	0	65.0	--33.4
మధుర	97	78	0	17.3	+ 0
పాంబన్	88	77	0	33.1	,,10.3
పాలంకోట	0	'	0	20.1	+5.8
తిరువేంద్రము	92	78	0	14.1	+ 3.1
కొచ్చిన్	88	79	0	14.8	+3.9
మంగళూరు	90	79	0	8.7	+5.0
మెర్కారా	84	63	0	8.3	+3.7
మద్రాసు	88	74	0	28.7	+6.8
బెంగుళూరు	93	68	0	7 2	+3.0
కూనూరు	0		0	0	0
కోడైకెనాల్	69	51	0	30.1	12 5
కాలికట్టు	90	79	0	8.2	+0.9
కొలంబో	88	74	0	24.2	—2.2
బొంబాయి	87	74	0	0.8	+0.1
కలకత్తా	99	75	0	1.3	— 2 0
కాన్పూరు	103	68	0	1.7	—0 3
ఢిల్లీ	98	61	0	2.9	+ 0
కరాచీ	0	0	0	.0	— 0
లాహోరు	98	68	0	1.9	—1.1
లక్నో	102	63	0	1 4	—0.7
మైసూరు	93	70	0	14.1	10.6
నాగపూర్	104	76	0	3.5	+0.8
పెషావర్	85	61	0	1.3	--4.0
రంగూన్	93	72	0	1.8	—2.0
సిమ్లా	67	56	0	4.1	—4.7
అనంతపూరు	0	0	0	3.9	+ 0
మురి	59	43	0.5	10 7	—3.6
ఉదకమండల్	75	52	0	14 4	+4.2
హైదరాబాదు	10.	71	0	1.9	—0.4
పూనా	1 1	64	0	0.4	—0.9
అహమదబాదు	99	71	0	0.8	+0.4
గాల్వియర్	102	65	0	1.2	0

పూనా, మార్చి 20:—

గాలిలో యేమాత్రం చెమ్మలేదు.

రేపు 21 సాయంత్రంలోగా అక్కడక్కడ మద్రాసు డక్కనులో చినుకులు పడును.

శీతోష్ణములలో పెద్దమార్పు లేమీ ఉండవు.

మదరాసు

వెండి బంగారు ధరలు

చెన్నపురి, మార్చి 20:—

సవరను 1-కి (టోకుధర)		29-6-6
సవరను 1-కి (చిల్లరధర)		29-7-0
మింటుబార్ గోల్డు తులా 1-కి (రెడి)		43-7-6
,, ,, (వా)		43-4-0
గోల్డుమూసా తులము 1-కి		42-13-0
సీమవెండి తులము 100-కి (రెడి)		64-4-0
వెండి ,, (వాయి)		63-2-0
వెండితులము	1-కి	0-10-6

పఠాను పాహుకారులు

వారి ఒత్తిడి తగ్గించుటకు చట్టం

మద్రాసు, మార్చి 19:—

మదరాసునగరంలో పఠాన పాహుకారులు ఋణములొసంగి ప్రజలను చిక్కులు పెట్టుచుందురు. వారి యిబ్బంది తొలగించుటకు యీవారంగజెటులో, మదరాసు పోలీసు చట్టం, టౌను న్యూసెన్సుచట్టం సవరించుచు ఒకబిల్లు ప్రకటించబడింది. దానికారణోద్దేశములు యిట్లు తెలుపబడెను:—

మదరాసునగరంలో పఠానులు ఋణములిచ్చి, తిరిగివసూలు చేయుటకు, డబ్బురానిచో ఋణస్థులను, ఒక్కొక్కప్పుడు వారి యింటిలో వారిని బెదరించి, దౌర్జన్యము చేయుచున్నారని తెలిసింది. ఋణదాత గౌరవముగా ప్రవర్తించాలి, లేకపోతే నగరమునుండి పంపివేయుటకు పోలీసువారికి అధికారము ఒసంగుచు బొంబాయి పోలీసు చట్టము సవరించబడియుంది. అందలి నియమముల ప్రకారము మదరాసు పోలీసు చట్టములో 517ఎ. క్రొత్త సెక్షను చేర్చబడును. దీని ప్రకారము, ఒక వ్యక్తిప్రవర్తన వలన యితరులకు హాని, అపకారము, ఆస్తినష్టము జరుగగలదని కమిషనరుకు తెలిసినపుడు, వానిపై సాక్ష్యము చెప్పుటకు గూడ ప్రజలు భయపడుచున్నారని తెలిసినపుడు, అట్టి వ్యక్తికి ముందుగా తెలిపి సంజాయిషీ తీసుకొని, తరువాత తరిమివేయవచ్చును. మదరాసు, చెంగల్పట్టు, ఉత్తరార్కాడు, నెల్లూరు జిల్లాలలో కాకచెలుపల జన్మస్థానం గలవారికే యీశిక్షను వర్తించును. కమిషనరు ఉత్తరువుపై కోర్టులకు అపీలు చేసుకొనుటకు అవకాశం గలదు. ఉత్తరువు సక్రమంగా అమలు జరుపలేదని రుజువైతే, ఉత్తరువు రద్దుచేయుటకు కోర్టులకు అధికారం ఉండును.

నగరంలోను, యితర పూర్లలోనుగూడ శబ్దాతిశయీకరణ యంత్రములను ఉపయోగించి, యిరుగుపొరుగువారికి చాల యిబ్బందికలుగజేయుచున్నచో, వాటినితొలగించుటకు టపున్న న్యూసెన్సు ఆక్టు సవరించబడును.

మదరాసు గవర్నరు

గుంటూరు, నెల్లూరు జిల్లాలలో పర్యటనం

మదరాసు, మార్చి 14:—

మదరాసు గవర్నరుగారు గుంటూరు నెల్లూరు జిల్లాలందు ఈ క్రింది కార్యక్రమం అనుసరించి పర్యటన మొనర్తురు.

మార్చి 23 వ తేది సాయంత్రం మదరాసునుండి బయలుదేరి మరుసటిరోజు ఉదయం ఒంగోలుచేరి అచ్చట స్థానిక సివిక్ గార్డులను తనిఖీజేసి యుద్ధకమిటీ బహిరంగ సభలో ఉపన్యసింతురు. అనధికారులకు ఒంగోలులో సంప్రదింపు లొసగెదరు.

భోజనం తరువాత గవర్నరుగారు రైలు బండిలో గుంటూరువెళ్లి ఆంధ్రక్రైస్తవ కాలేజి అసెంబ్లీహాలులో జరుపబడు బహిరంగసభలో ఉపన్యసింతురు.

మార్చి 25 వ తేది ఉదయం వారు బ్రజింగ్ జనము మిలుకు వెళ్లి అక్కడి పనివారితో మాట్లాడెదరు. తరువాత జిల్లా యుద్ధకమిటీ సభకు అధ్యక్షత వహించి సంప్రదింపులొసగెదరు. మధ్యాహ్నమున వారు సరసరావుపేటకు వెళ్లి అక్కడ బహిరంగసభలో ఉపన్యసించి సంప్రదింపులొసగెడరు. అనంతరం నెల్లూరుకు వెళ్లి యల్. పి. హాలులో సాయంత్రం బహిరంగ సభలో ఉపన్యసింతురు. అక్కడ యుద్ధనిధి సహాయప్రదర్శనమునకు హాజరయ్యెదరు.

మార్చి 27 వ తేదీ ఉదయం నెల్లూరు సివిక్ గార్డులను పరీక్షింతురు. తరువాత జిల్లా యుద్ధకమిటీసభకు అధ్యక్షత వహింతురు. అనధికారులకు సంప్రదింపు లొసగెదరు, మధ్యాహ్నమున రైలులో గూడూరుకు వెళ్ళి అక్కడ పబ్లికుపార్కును తెరచి బహిరంగసభలో ఉపన్యసింతురు. మార్చి 28 వ తేది ఉదయం చెన్నపురికి తిరిగి వస్తారు.

బందిపోటు దొంగతనము

శ్రీకాకుళం, మార్చి 18:—

శ్రీ కూర్మాంధ్రయాత్ర సాగించుకొని స్వగ్రామమైన కవివరమునకు బండిపై వెళ్లెనకదాయని ఆదివారము రాత్రి పోవుచుండగా రాజాపోలు-దూళి రోడు పైని 10 మంది బందిపోటు దొంగలు ఆ బండిలోని వైశ్యులు జామి సర్వమ్మ, జామి జగ్గమ్మగార్లను బెదరించి అతని భార్యాపిల్లల వద్దనున్న షుమారు రా, 6 వందలు రూపాయిలు పైగా విలువగల నగలను తీసుకుపోయిరి. యీ విషయమై గత రెండుదినములనుండి శ్రీకాకుళం పోలీసువారు గ్రామాలలో దర్యాప్తు చేయుచున్నారు. యీ సందర్భమున తొగరాం గ్రామస్థుడు మమ్మిశేని అప్పయ్య అను వానిని యింతవఱకు ఎరెస్టు గావించిరి.

(స్వ. వి.)

మద్రాసు బడ్జెటు

ఆంధ్రులకు 39½ లక్షలు ఆంధ్రేతరులకు 81 లక్షలు

ఆంధ్రమహాసభ కార్యదర్శి విమర్శ

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, మార్చి 19:—

ఆంధ్రమహాసభ కార్యదర్శి సుమ్మిడిదల వెంకట సుబ్బారావుగారు ఇట్లు వ్రాయుచున్నారు:—

ఆంధ్రఆందోళన తిరిగి బయలుదేరగానే చెన్నపురి గవర్నరుగారి బడ్జెటులో ఆంధ్రులకి కాస్త నామరూపాలుయేర్పడవంసహజం. ఈయేటి బడ్జెటులో యిచివరకు యెన్నడూ ఆచారంలేని (1) తమిళజిల్లాలు; (2) తెనుగు జిల్లాలు; (3) పశ్చిమకోస్తా; అనే నూతనవిభజన ఒకటి బయలుదేరింది. కుంభకోణం నీటి సప్లయికితోడుగ గుంటూరు; విశాఖపట్టణం వైద్యకళాశాల; దత్తమండలాలకి చెరువుల మరమ్మతు శాఖ; బహుశః ఒక ఆంధ్ర జిల్లాలో నొకవ్యవసాయసంఘము; యీ పేర్లయినా, ఆంధ్రుల ఆందోళనా ఫలితమే నని చెప్పాలి.

కాని యిప్పటికి కూడా మన కోరికలు నెరవేరుతున్నట్టు మనం యేమాత్రమున్ను భావించకూడదు. ఎంచేతంటే,(1)ఆంధ్రులు ముఖ్యంగాకోరేది ఆంధ్రుల ఆర్థికపత్రాన్ని ఆంధ్రప్రతినిధులే నిర్ణయించుకోవాలని. "శ్రేయాన్ స్వధర్మోవిగుణః"అని గీతలు చెప్పతాయి. "సుపరిపాలనకంటె స్వపరిపాలనే శ్రేష్ఠ"మని ఇంగ్లీషువారే వొప్పుకుంటారు. కాని యిప్పటి బడ్జెటు యేర్పాటులో ఆంధ్రులభాగం యెంతవుంది? "నున్నకినున్న-హల్కికిహల్కి"న్ని! ఇదేనా? ఆంధ్రులకోరిక? (2) పోతే, ఆ గవర్నరుగారి వరమైనా మనకు పూర్తి న్యాయం చిక్కడంలేదు. ఉదాహరణకు పాతపనులు పాతపనులేనట! కొత్తపనులలో పైకారా, పాపనాశనాలది పైచెయ్యి. తుంగభద్రా యిప్పటికి అంతర్వాహినియే! ఒక్కచోట గవర్నమెంటువారు వ్రాస్తారు: "ఈ నూతన విధానములందు అరవజిల్లాలకు 35 లక్షలు తెనుగుజిల్లాలకు 39½ లక్షలు పశ్చిమకోస్తాకు 46 లక్షలున్న" అన్నారు. అంటే మొత్తం రాజధానిలో ఆంధ్రులకు 39½ లక్షలైతే, ఆంధ్రేతరులకు 81 లక్షలన్నమాట! ఈలాటి అన్యాయాలన్నీ ఆంధ్రమహాసభ చురుకుగా పనిచేస్తేనే గాని మనకు తొలగవని ఆంధ్రులంతా గమనించాలి.

మదరాసు గవర్నరువారి యుద్ధనిధి

రూ 97 లక్షలు దాటెను

మదరాసు, మార్చి 19:—

పై యుద్ధనిధికి యీరోజువరకు అందిన చందాల నికర మొత్తం రూ 9713026-3-6. నేటి వసూళ్లు రూ 16088-5-6.

బెజవాడలో ఆంధ్రదేశీయ పత్రికా ప్రదర్శనము

ఆంధ్ర దేశీయ పత్రికా ప్రదర్శనముశాఖ కార్యదర్శి యిట్లు వ్రాయుచున్నారు:-ప్రథమ ఆంధ్ర దేశీయ పత్రికా సంపాదక మహాజనసభ యీ సెలలో జరుప నిశ్చయించినారు. 28, 29 తేదీలు యిట్టి సందర్భమున ఆహ్వానసంఘమువారు ఆంధ్ర దేశములో అన్ని పత్రికలు ప్రదర్శించుటకు యేర్పాటు చేసినారు. యిదియే ఆహ్వానమున్నూ ఉత్తరముగా భావించి పత్రికా వ్యవస్థాపకులు సంపాదకులు తమ పత్రిక మొదటి సంచికయున్నూ, కడపటి సంచికయున్ను ప్రదర్శనమునకు పంపప్రార్థన.

మాధవరం స్త్రీ ఘోరహత్య

తాడేపల్లిగూడెం, మార్చి 19.—

నిన్న మాధవరం గ్రామస్థురాలు సుమారు 36 సంవత్సరముల స్త్రీ షేక్ ఫతే బీబీ శవము నిచటకు పరీక్షకుగాను నిడదవోలు పోలీసు వారు తీసుకు వచ్చినారు. కుడి చేయి దిగువ నొకపోటు, కుడి దవడ దిగువ నరుకు, ఎడమ రెక్క గూడుపై మరొకపోటు గలవట. ఇచటి డాక్టరు సంకెన రామదాసు చౌదరిగారు శవపరీక్షచేసినారు. ఆయుధముతో హత్య కావింపబడినట్లు తేలినది.

ఆంధ్రపత్రికా విలేఖరి వాకబు చేయగా శుక్రవారంనుండి తన చెల్లెలు కాన్పించ లేదనీ, సోమవారంనాడు చెరువులో తామరతూడులో ఒక గోనె సంచి తేలినదనీ, అది ఫతే బీబీ శవముగా కనుగొనబడినట్లు తెలిసినది. నిడదవోలు పోలీసువారుదర్యాప్తుచేయుచున్నారు.

మాధవరం ఈ తాలూకాలో బస్సుసౌకర్యం లేని ఒక పెద్ద గ్రామము.

పెంటపాడుదొమ్మీ

తమ భూములకు నీరు పెట్టుకొనుసందర్భములో శనివారం రాత్రి పెంటపాడులో రెడ్డి వెలమ కులస్థుల మధ్య దొమ్మీ జరిగెను. ఇరుపక్షములవారు గాయపడిరి. యిచటి పోలీసు సబిన్స్పెక్టరు సి. ఎస్. ప్రకాశరావు నాయుడుగారు దర్యాప్తుచేయుచున్నారు.(స్వ.వి)

జిగ్గిగా ముట్టడి

అబిసీనియాలో మరొక బ్రిటిషు విజయము

కెరెన్ దగ్గర మరికొన్ని చోట్లను పట్టుకొనుట

ఎరిట్రియాలో ఇటాలియనులకు విస్తారమైన నష్టము

నైరోబీ, మార్చి 19:—

జిగ్గిగా పట్టుకొనబడినదని సాధికారంగా ప్రకటింపబడినది.

తూర్పు అబిసీనియాలో ఒకముఖ్య పట్టణమైన జిగ్గిగా, కొన్నాళ్లక్రిందట బ్రిటిషువారు తెర్చరాను పట్టుకొన్న తర్వాత, ఇటాలియనులు పారిపోవుచుండిన మార్గమునున్నది. రస్తాను అడ్డిస్ అబాబా జిబూటి రైల్వేకలిసే చోటికిముందు జిగ్గిగా ఆఖరు ముఖ్యస్థానము. జిగ్గిగాకు 60 మైళ్ల దూరమున డిరెడావా ఉన్నది. 50 మైళ్లలో పునహరార్ పట్టణమున్నది. అడ్డిస్ అబాబాకు దూరము 250 మైళ్లు మాత్రమే.

క్రమేణ, అకుంఠితముగ, బ్రిటిషు సామ్రాజ్య సైనికదళములు మసులో నీయొక్క తూర్పు ఆఫ్రికా సామ్రాజ్యముఖ్య పట్టణమైన అడ్డిస్ అబాబాను సమీపించుచున్నవి. ఇవాళటి అధికార ప్రకటనలో, అడ్డిస్ అబాబాకు తూర్పున 100 మైళ్ల దూరమునున్న ఆసాక్ విమానాశ్రయము పైకి దక్షిణాఫ్రికా విమానములు సోమవారంనాడు వెళ్లి మరఫిరంగులు ప్రేల్చిన వని తెలుపబడినవి. ఆనాడే ఆసాక్ పైపునకు వెళ్లుచుండిన ఒకరైలుపై ఆకాశమునుండి మరఫిరంగులు ప్రేల్చి, అది ఆగునట్లు చేయబడినది.

కెరెన్ దగ్గర మరికొన్ని చోట్లను పట్టుకొనుట

కెయిరో, మార్చి 19:—

కెరెన్ కు దక్షిణమునన్న మరికొన్ని ముఖ్యమైన స్థానములను బ్రిటిషు సైన్యములు పట్టుకొన్నవి. ఇటాలియనులు జరిపినబదులు దాడులు తిరుగగొట్టబడినవి. వారికి అమిత నష్టములు కలిగినవి అని ఇక్కడి సైన్య ప్రధానస్థానమువారు ప్రకటించిరి. పరిస్థితి ఆనుకూలముగా నడచుచున్నది.

అబిసీనియాలో, జెబ్రామార్కోసుపైన దేశభక్త సైన్యముల ఒత్తిడి ఎక్కువగ చున్నది. జిగ్గిగా ఆక్రమణను తెలుపుచూ, ఇతర భాగములలో మన సైన్యం ముందుకు నడచుచూనే యున్నదని ఆ ప్రకటన తెలిపినది.

బ్రిటిషు విమానసహాయము

అబిసీనియా సోమాలిలాండులో మిలిటరీ వ్యవహారములకు బ్రిటిషు విమానములవత్తాసి, మంగళవారంనాడు కూడ జరిగినది. కెరెన్ చుట్టునున్న సైన్యములపై బాంబులు, మరఫిరంగులు ప్రయోగింపబడినవని విమాన దళమువారు ప్రకటించిరి.

మధ్యప్రాచ్యసైనిక విజయము

స్టేటుకౌన్సిలులో అభినందన తీర్మానము

న్యూఢిల్లీ, మార్చి 19:—

మధ్యప్రాచ్యమున సైన్యవిజయములను మెచ్చుకొనుచున్నామనే తీర్మానమును స్టేటుకౌన్సిలు అధ్యక్షుడు ప్రవేశపెట్టవచ్చునని అన్నాడు.

ఇక మిగిలిన అనధికారదినమైన మార్చి 24 న దానిని రూల్సుప్రకారం చర్చింపలేకపోయినా, మార్చి 26 తర్వాత ఒక అధికారదినమున, దానిని చర్చించుటకు ఏర్పాటు చేయబడునని అనుకొనుచున్నారు.

12 మంది సభ్యులు తీర్మానమును ప్రతిపాదించిరి.

భారతదేశ పారిశ్రామికాభివృద్ధి

"ఇండియాలో ఫ్యాక్టరీలు వృద్ధికావలెను"— బ్రిటిష్ సప్లయి సంఘపు సిఫార్సు

యుద్ధావసరములైన మందుగుండు సామగ్రి తయారుచేయు ఫ్యాక్టరీలు కావలెను

సర్ అలెగ్జాండరు రోజరుగారి అభిప్రాయ ప్రకటన

బొంబాయి, మార్చి 20:—

ఇండియాకు వచ్చిన బ్రిటిష్ సప్లయికమిటీ యొక్క చెయిర్మను అగు సర్ అలెగ్జాండరు రోజుగారు బొంబాయిలో మకాము చేసియున్నారు. వీరు ప్రెస్సు ఆఫ్ ఇండియా పత్రిక యొక్క ప్రతినిధితో ఇట్లు చెప్పిరి.

ఇండియాలో ఫ్యాక్టరీలు ఎక్కువగా వృద్ధిచేయ జరవలెనని మేము సిఫార్సు చేసితిమి. ఈరీతిగా మేము ఇండియాలో మాత్రమే సలహా యిచ్చితిమి.

ప్రస్తుతము యుద్ధావసరములైన సామగ్రిని తయారుచేయు నిమిత్తమే ఫ్యాక్టరీలు ఎక్కువగా పనిచేయవలెను. ఆమాటనిజమే కాని యుద్ధానంతరంకూడా యీ ఫ్యాక్టరీలు సాధారణ దేశావసరములకు కూడా అక్కరకు రాగలవు. ఇవి భారతదేశపు పారిశ్రామికాభివృద్ధికి సాధనభూతము కాగలవు.

ఇప్పుడు యిండియాకు వచ్చిన యీ బ్రిటిష్ సప్లయి కమిటీలో నాతో కలిసి పనిచేయుచున్న మిత్రులందరును గత 6 మాసాలలోను చాలా కష్టించి శ్రమకోర్చి నాతో పనిచేసిరి. ఈ కమిటీలో 22 మంది కలరు. వీరు జీతబత్తెములులేకుండా తమంతటతాము ఐచ్ఛికముగా యీకమిటీలో చేరిపనిచేయుచున్నారు. వారు తమకు ఇంగ్లాండులోఉన్న వ్యాపార వ్యవహారములనుకూడా మానుకొని యీ కమిటీలో పనిచేయుటకువచ్చిరి.

ఇంగ్లాండులోని ఫ్యాక్టరీదారుల వ్యాపారమునకు నష్టములుకలుగనను ఉద్దేశముతో ఈ దేశమందు ఫ్యాక్టరీలు వృద్ధిచేయబడుటకై యీ కమిటీ అంగీకరింపదు. అనే భ్రమలో చాలామంది ఉన్నారు కాని, యీకమిటీ అట్టి స్వలాభములను లక్ష్యము చేసేదికాదు. ఈ విషయము మీకు కొలదిమాసములలోనే బోధపడగలదు. మేము చేసిన సిఫార్సులవల్ల ఇండియాలో ఫ్యాక్టరీలు వృద్ధికాగలవు.

మా కమిటీ 700 ఫ్యాక్టరీలను సందర్శించినది. గత కొలదివారాలలో 100 మార్లు సమావేశమును జరిపినది. మేము చేసిన పరిశీలనా సారాంశములను క్రోడీకరించితిమి. ఈదేశంలో ఆయుధసామగ్రినిఉత్పత్తిచేయుఫ్యాక్టరీలను నిర్మించుటకు చాలా అవకాశములు కలవనియు అట్టి ఫ్యాక్టరీలను నిర్మింపవలసినదనియు మానివేదికలో వ్రాసితిమి.(అ. ప్రె.)

ఆవూస్ నది దగ్గర గ్రీకు విజయము

ముఖ్యమగు కొండలు పట్టువడుట

డ్యూరెజ్జోపై తీవ్రమగు బ్రిటిష్ విమానదాడి

గ్రీకులకు ఈడెన్‌గారి అభినందనం

ఎథెన్సు, మార్చి 19:—

ఏడురోజుల యుద్ధములో విజయమందిన తర్వాత గ్రీకుల టెపెలినీ ప్రదేశములో 4500 అడుగుల ఎత్తుగల కొండను వశపరుచుకొనిరి. 22 మంది ఇటాలియను సైనికాధికారులు ఖయిదీలుగా పట్టుపడిరి. ఆవూస్ నది దగ్గర ఉత్తరమున నిన్నరాత్రి జరిగిన యుద్ధములో ఇటాలియనులు వెనుకకు తరుమబడిరి. ఆవూస్ నది దక్షిణమున గ్రీకులు జయించిన ప్రదేశములను పట్టుకొనుటకు ఇటాలియనులు గొప్ప ప్రయత్నమొనరించి చాలామంది మరణించిరి. ఈ చుట్టుప్రక్కలనే మరియొకచోట గొప్ప ఇటాలియను సైనికసమూహము గ్రీకు ఫిరంగుల కెరయయ్యెను.

డ్యూరెజ్జోపైన విమానదాడి

ఇటలీనుండి సైనికులను సప్లయిలను అందుకొను ఆల్బేనియా రేవుపట్టణమగు డ్యూరెజ్జోపైన బ్రిటిషు విమానములు తీవ్రముగా దాడిసలిపెను. విమాన విధ్వంసకఫిరంగులు దాడియొక్క తీవ్రతను ఏమాత్రము తగ్గించలేదు. విమానములు పడవేసిన బాంబులవల్ల ఆపట్టణములో చాలా చోట్ల మంటలు చెలరేగెను. టెపెలినీ ఉత్తర భాగములో గ్లావాబుజీరోడు మీదనున్న ఇటాలియను సైనికరవాణా మోటారుశకటములు గూడ బ్రాంబుదెబ్బలుతిన్నవి.

ఈడెనుగారి అభినందనము

ఇటీవలి ఏడురోజుల యుద్ధములో గొప్ప ఇటాలియను సైనికడివిజనులను నాశనమొనరించి విజయము చూరగొన్నందుకభినందనము తెలుపుచు బ్రిటిషు విదేశాంగమంత్రియగు ఈడెనుగారు గ్రీకు ప్రధానికి తంతి పంపిరి.

ఇటీవల ముస్సొలినీ ఆల్బేనియాకు వచ్చినపుడు ఇటాలియను సైనికులను చాలామందిని చూడలేదు. బ్లాక్‌షర్టు సైనికులను చూచి,ఆసుపత్రికి పోయి గాయపడినవారిని చూచెను.

యుద్ధములో ఇటాలియను ప్రముఖునిమరణం

ఆల్బేనియాలో గ్రీకులతో జరిగిన యుద్ధములో ఫాసిస్టుగ్రాండ్ కౌన్సిలు సభ్యులగు ఫ్రాంసొనారారాగారు గూడ మరణించిరి. వీరు సైనికాధికారులలో నొకరుగా ఇచ్చట పనిచేయుచుండిరి.

ఆడ్మిరల్ ఎస్టేవా

లండను, మార్చి 19/20:—

ట్యూనిస్‌లో రెసిడెంటు-జెనరలు అయిన ఆడ్మిరల్ ఎసేవా ఇవాళ ఫ్రెంచిమంత్రితో సంప్రదించడానికి విచీకి వచ్చెనని స్వీస్సు రేడియో తెలిపెను.

బొంబాయి, మార్చి 20:—

ఇండియాకు వచ్చిన బ్రిటిష్ సప్లయికమిటీ యొక్క చెయిర్మను అగు సర్ అలెగ్జాండరు రోజుగారు బొంబాయిలో మకాము చేసియున్నారు. వీరు ప్రెస్సు ఆఫ్ ఇండియా పత్రిక యొక్క ప్రతినిధితో ఇట్లు చెప్పిరి.

ఇండియాలో ఫ్యాక్టరీలు ఎక్కువగా వృద్ధిచేయ జరవలెనని మేము సిఫార్సు చేసితిమి. ఈరీతిగా మేము ఇండియాలో మాత్రమే సలహా యిచ్చితిమి.

ప్రస్తుతము యుద్ధావసరములైన సామగ్రిని తయారుచేయు నిమిత్తమే ఫ్యాక్టరీలు ఎక్కువగా పనిచేయవలెను. ఆమాటనిజమే కాని యుద్ధానంతరంకూడా యీ ఫ్యాక్టరీలు సాధారణ దేశావసరములకు కూడా అక్కరకు రాగలవు. ఇవి భారతదేశపు పారిశ్రామికాభివృద్ధికి సాధనభూతము కాగ

లండను మార్కెట్టు

(రూ. ప్రై. కేబిల్)

లండను, మార్చి 19:—

పాక్ ఎక్స్ఛేంజిలో వారిశ్రామిక వాటాలు, కోర్టాల్డ్సు డన్లప్ వాటాలు హెచ్చెను. పెంట్సుకూడా ధర పెరిగెను. రైలుపట్టాలు కిరాకి కట్టెను. కాఫర్సువెల స్థిరంగా నుండెను. వాల్ స్ట్రీటు వ్యాపారం అస్థిరంగా నుండెను.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్వీస్)

లండను వెండి బంగారు

	లండను, మార్చి 19:— కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-7/16	23-1/2
స్వర్ణబాగ్ బంగారు పా.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

	లండను, మార్చి 19:— కడపటిధర	నేటిధర
కాంసోలిడేటెడ్ పాయిష్టములు 3½%	పా 70½	70½
కాన్సోల్సు 2½%	పా 77⅜	77½
కన్వర్షన్ లోను 3½% 1961	103½	103½
యుద్ధపుష్టములు 3½ 1952	పా 104⅛	104⅛
లండింగులోకి 4% 1960/90	114⅛	114⅛
కెనడా బాండ్లు 4%	పా 111/-	111 -
ఇంపీరియల్ బ్యాంకి ఐ.ఎ.అండ్.సి.	8-5/8	8⅝
న్యూజిలాండ్ రవ బ్యాంకు	పా 5/-	5/-
హాంగ్ కాంగ్ షాంగేబ్యాంకు	75/-	75/-
నేషనల్ బ్యాంకుఆఫ్ఇండియా	31¾	31¾

లండను మారకము

	లండను, మార్చి 19:— కడపటిధర	నేటిధర
అమ్స్టర్డామ్	4.02-1/2	4.02-1/2
న్యూయార్కు	టు 4.03½	టు 4.03½
లండను - బ్యారినుకు	—	—
,, బెర్లినుకు	—	—
,, మాడ్రిడ్	40.50	40.50
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, అమ్స్టర్డమ్	—	—
,, బ్రుస్సెల్సుకు	—	—
,, మిలాన్	—	—
,, బరశకు	17.30/17.40	17.30/17.40
బొంబాయి(కో)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయికి (బ)	1/6-1/32	1/6-1/32

లివర్ పూల్ దూది

	లివర్ పూల్, మార్చి 19:— కడపటిధర	నేటిధర
మార్చి	8.65	9.66
మే	8.66	8.67
జూలై	8.67	8.68
అక్టోబరు	8.61	8.62
డిసెంబరు	8.58	8.59
జనవరి 1942	8.57	8.58
అమెరికన్ మిడ్లింగ్ హోజరు	8.99	9.06

ఈజిప్టు దూది

	లివర్ పూల్, మార్చి 19:— కడపటిధర	నేటిధర
(అప్పర్)		
మార్చి	10.41	10.41
మే	10.42	10.42
జూలై	10.43	10.43
అక్టోబరు	10.38	10.38
జనవరి 1942	10.38	10.38
ఎఫ్. జి. ఎఫ్. స్పాట్	11.11	11.11
(గిజ)		
మార్చి	11.09	11.09
మే	11.08	11.08
జూలై	11.04	11.04
అక్టోబరు	11.06	11.06
జనవరి	11.06	11.06
ఎఫ్. జి. ఎఫ్. స్పాట్	12.09	12.09

మార్కెటు నిలుకడగా నుండెను.

న్యూయార్కు దూది

	న్యూయార్కు, మార్చి 19:— కడపటిధర	నేటిధర
మార్చి	10.81	10.87
మే	10.78	10.84
జూలయి	10.69	10.78
అక్టోబరు	10.69	10.77
మధ్యరకము హోజరు	Staple 15/16 ,,	11.14 11.20

May (Highest) 10.89 at 3.00 P. M.
,, (Lowest) 10.80 at 10.14 A. M.

న్యూయార్కు మారకం

	న్యూయార్కు, మార్చి 19:— వెనుకటి ముగింపు	నేటి ముగింపు
బి. టి. న్యూయార్కు లండను మీద	4.03½	4.03½

వేరుసెనగ

	లండను, మార్చి 19:— కడపటిధర	నేటిధర
కోరమాండల్ తీరపు		
వేరుసెనగ టన్ను 1-కి		
పా.	17-5-0	మార్చి 17-5-0
	Quoted	Quoted
	17-5-0	ఏప్రిల్ 17-5-0
	Quoted	Quoted

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మార్చి 19:—

దూదిధర చాలా హెచ్చినందున బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో యితరవాటాల వెలలుకూడా హెచ్చెను. తాతాడిఫర్డు రూ 2028-12-0 నుండి రూ 2077-8-0 వరకు పెరిగెను. తాతాఆర్డినరీకూడా రూ 402 వరకు హెచ్చెను. మిల్లువాటాలు నిన్నటికంటె మరింత పెరిగెను. గవర్నమెంటు సెక్యూరిటీలు నిలుకడగా నుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

2¾% ,,	1948/52	96-15-0
3% ,,	ఋణము 1941	100-14-0
3% ,,	1951/54	99-4-0
3% ,,	1963/65	95-1-0
3½% వడ్డీ ప్రభుత్వపత్రములు		95-15-0
3½ ఋణము	1947/50	102-4-0
4% ,,	1943	104-10-0
4% ఋణపత్రము	1960-70	108-13-0
4½% ,,	1955-60	113-5-0
5% ,,	1945-55	112-0-0
3% ,,	1946	101-0-0

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్స్	275-0-0
బొంబాయి కలంకారి	1150-0-0
సెంట్రల్ ఇండియా	335-0-0
సెంచరీ	425-0-0
కొలాబా	182-8-0
గోకాక్	238-8-0
ఇండియన్ బ్లీచింగ్	144-0-0
కోహినూర్	437-0-0
ఫోనిక్స్	266-4-0
షోలాపూరు	2790-0-0
సింప్లెక్స్	118-8-0
స్వదేశి	316-8-0
విష్ణుమిల్లు దూది	1350-0-0

మిశ్రమములు

ఆల్ కాక్	580-0-0
బిలాపూర్ షుగర్	221-0-0
బొంబాయి, బర్మా	568-12-0
బొంబాయి, బర్మా (కొత్తది)	187-8-0
బొంబాయి స్టీం	321-0-0
బొంబాయి టెలిఫోన్	88-0-0
బొంబాయిట్రామ్	135-0-0
బ్రిటిష్ బర్మా పెట్రోల్	3-14-0
సింధియా స్టీం	21-7-0
శివ్ రాజ్ పూరు	32-4-0
ఆంధ్రవల్లి	1842-8-0
తాతాపవర్	1665-0-0
తాతా హైడ్రో	182-0-0
తాతా స్టీల్ (డిఫర్డు)	2077-8-0
తాతా ,, (ఆర్డినరీ)	402-0-0
ప్రెమియర్ కన్‌స్ట్రక్షన్	94-8-0
ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్	33-2-0
బర్మా కార్పొరేషన్	5-0-6
ఇండియన్ కాపర్	2-2-6
ఎలెక్ట్రిక్ అక్మీరు	12-3-0
బొంబాయి సుబర్బను	185-0-0

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెని	146-4-0
న్యూ ఇండియా ఇన్సురెన్సు	41-8-0
తాతా స్టీల్ 6% 1-వ ఋణము	212-8-0
7½% 2-వ ఋణము	149-0-0

బ్యాంకులు

సెంట్రల్ బ్యాంకి	42-14-0
ఇంపీరియల్ పూర్తిగా చెల్లించినది	1552-8-0
,, సగము చెల్లించినది	386-13-0
బ్యాంకు ఆఫ్ ఇండియా	143-12-0
రిజర్వుబ్యాంకు	105-4-0

బొంబాయిపంటలు

	బొంబాయి, మార్చి 19:—	
గోధుమలు	(మే)	రూ. 3-14-6
అవిసెగింజలు	(మే)	5-6-3
వేరుసెనగలు	(మే)	30-14-6

(అ. ప్రె.)

లండన్ ధాన్యాదులు

	లండను, మార్చి 19:— కడపటిధర	నేటిధర
టన్ను, టోరియా		
రేవు నీడు ట	15-10-0	మార్చి-ఏప్రి 15-10-0
	Quoted	Quotde
ఆమదపుగింజలు బొంబాయి టన్ను		
పా॥	17-15-0	.....
	Quoted	
ప్రత్తిగింజలు		
కళింగపట్నలనివి	8-2-6	.....
	Quoted	
అవిసెనూనె		

	లండను, మార్చి 19:— కడపటిధర	నేటిధర
పాట్టుతీసినది లండన్-హుల్ డ్రైడ్ నైటు		
అవిశనూనె	41½	41½

లివర్పూలుదూది మార్కెటు

	లివర్పూలు, మార్చి 19:—	
లివర్పూలుదూది ప్రారంభధర	మార్చి	8.74
,, ,,	అక్టోబరు	8.70
)నిలుకడ)		(రూటరు)

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, మార్చి 19:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం నేడు బాగాయుండెను. స్పెక్యులేటివు ఇంజనీరింగు వాటాలవెల హెచ్చెను. పారిశ్రామిక వాటాలవెల నిలుకడగా నుండెను. బొగ్గులు, తేయాకులు దూది నారమరలు గవర్నమెంటు సెక్యూరిటీలు తక్కువలో నిలుకడతో నుండెను.

చెన్నపురి ధరలు

మదరాసు, మార్చి 20:—

మారకము

బి. సి. టేటు తంతి	పె 17-29/32
బి. సి. టేటు దర్శనము	17-29/32
బ్యాంకు అమ్మకము తంతి	17-15/16 టు 17-31/32
బ్యాంకు అమ్మకము దర్శనము	17-15/16
బ్యాంకులు కొనుగోలు	17-31/32
డిటా డిటా	18-3/32

బ్యాంకులు కొనుగోలు టేటు 3 మాసముల వాయిదా 18¼ పెన్నీలు

స్ట్రెయిట్సుడాలర్సు బ్యాంకులు-అమ్మకము దర్శనం రు 158 లు 100 డాలరులకు

హాంకాంగ్ బ్యాంకు - అమ్మకం దర్శనము లేక టి. టి. రు 95¼ లు 100 డాలరులకు

షాంఘైబ్యాంకులు-అమ్మకం దర్శనము లేక టి. టి. రు 21¼ లు 100 డాలరులకు

జపాను బ్యాంకులు అమ్మకం దర్శనం లేక టి. టి, రు 81¼ లు ఎన్నులకు (నామకము) 100

జావా బ్యాంకులు అమ్మకము దర్శనం లేక టి. టి. 55½ గిల్డర్సు 100 రూపాయలకు

లండన్ న్యూయార్కు 4.02½ నుండి 4.03½ డాలర్సు స్టర్లింగుకు

ఇండియా రిజర్వుబ్యాంకి వడ్డీరేటు 3%

బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు 2%

ఇండియాప్రభుత్వ ఋణపత్రములు

			రు. ఆ. పై
3% ,,	1941		100-13-0
3% ,,	1951-54	99-3-0	99-5-0
3%	డిఫన్సు ఋణము 1946		101-1-0
3% ,,	1968-65	95-0-0	95-2-0
3½% జి. పి.			95-14-0
3½% ఋణము 1947-50		102-4-0	102-5-6
4% ,,	1943		104-10-0
4% ,,	1960-70		108-12-0
4½% ,,	1955-60	113-4-0	113-8-0
5% ,,	1945-55		112-0-0

మదరాసు ప్రభుత్వ ఋణములు

3% ఋణము 1952	97-10-0
3% ,, 1958	97-10-0
3% ,, 1959	95-8-0

మైసూరు ప్రభుత్వము

3% ఋణము 1956-61	103-12-0
3½% ,, 1951-58	107-8-0
4% ,, 1953-63	115-7-0
5% ,, 1955	126-2-0
6½% ,, 1941-51	102-8-0

కొచ్చిను ప్రభుత్వము

3½% ఋణము 1956-61	103-8-0 108-10-0
5% ,, 1948-58	105-4-0
6½% ,, 1956	108-14-0

వేరుసెనగలు

చెన్నపురి మార్చి 20:—

(851 పా॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెషీన్ పప్పు ఆఫీసురకం	22-12-0	23-0-0
స్థానిక రకం.		
గ్రామకొనుగోలు	21-4-0	21-8-0

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి)

పొండుచ్చేరి అండు కడలూరు కడప, పొద్దుటూరు రెడి	45-8-0	46-0-0
చెక్కురకం	49-8-0	50-0-0
పెంకాయనూనె కాండి కొచ్చిరకము 500 పౌనులు గలది వెల		
కొలంబో	62-8-0	63-0-0
ఆమదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది		65-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, మార్చి 20:—

ప్యారీ	27-6-9
మాండీయా బస్తా 1-కి	స్టాకులేదు
ఉయ్యూరు చక్కెర 9 మణుగుల	26-12-9
కౌన్పూరు	27-4-9 27-12-9
చంపరాన్	29-12-9

ముద్రాసు రేడియో

(21-3-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం : 7-30 గం. "స్వాగతం" (రికార్డులు), 7-35 గం. తెలుగులో వార్తలు. 7.45 గం. తమిళమున వార్తలు. 7-55 గం. శ్రీ కే. సుబ్రహ్మణ్యఅయ్యరు (మురళి) 8-25 గం. "ఇల్లాలు" "పాండురంగ" "భక్త" టాకీపాటల రికార్డులు. 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

(211 మరియు 31.35 మీటర్లు.) మధ్యాహ్నము : 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీమతి ప్రేమకళమోహేశ్వర్ (హిందూస్థానీ సంగీతం) 2-0 గం. శ్రీ పి. సుబ్రహ్మణ్య అయ్యరు (మురళి) 2-30 గం. యస్. జి. కిట్టప్ప, కే. బి. సుందరాంబాళ్ రికార్డులు. 2-45 గం. తమిళమున వార్తలు. 2-50 గం. తెలుగులో వార్తలు. 2-55 గం. వాద్యసంగీతం. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. శ్రీమతి ప్రేమకళమోహేశ్వర్ (హిందూస్థానీ సంగీతం.) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు). 5-0 గం. శ్రీ ఫి. రాజ అయ్యరు (గాత్రం) 5-45 గం. జంత్రసమ్మేళనం. 6-0 గం. ఆంగ్ల వార్తలు. 6-5 గం. శ్రీ కే. రామనాథన్ (గాత్రం) 6-30 గం. శ్రీమతి లలితా వెంకట్రామన్ (వీణ, గాత్రం) 7-0 గం. తమిళమున ప్రపంచ వార్తలవిమర్శ. 7-15 గం. వాణిజ్యవార్తలు 7-20 గం. తెలుగులోవార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీమతి లలితా వెంకట్రామన్ (వీణ, గాత్రం) 8-30 గం. ప్రపంచవిషయాలు (బి. బి. సి. ప్రసారం) 8-45 గం. శ్రీ డి. రాజఅయ్యరు (గాత్రం) 9-15 గం. స్థానికవార్తలు ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 10-0 గం. ఫిల్మ్ లోవలె. అసదాలిఖాన్ హిందూస్థానీ సంగీతం. 10-30 గం. ముగింపు.

(60.98 మీటర్లు.) సాయంకాలము : 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం. విరామం.

(87.34 మీటర్లు.) 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలో వలె. 6-5 గ్రామీయులకై ప్రసారం (తెలుగు) 6-30 గం. కన్నడమున వార్తలు. 6-40 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. యూరోపియను సంగీతం. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (396 మీటర్లు.) ఉదయము : 7-30 గం. సంగీతము. 7-45 గం. తమిళమున వార్తలు. 7-55 గం. శ్రీమతి టి. యస్. రంగమ్మాళ్ (గాత్రం) 8-20గం. కొరాన్ పఠనం. 8-30 గం. హిందూస్థానీ సంగీతం. 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యా : 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ ఇ. వి. రామచంద్రన్ (గాత్రం) 2-15 గం. గ్రామఫోను రికార్డులు. 2-45 గం. తమిళమున వార్తలు. 2-50 గం. హిందూస్థానీ పాఠం. 3-0 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం. వాద్యసంగీతము. 5-15 గం. శ్రీమతి మరగత వల్లిదురై పాండ్యన్ (ఫిడేలు) 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీమతి టి. యస్. రంగమ్మాళ్ (గాత్రం) 6-30 గం. గ్రామీయులకై ప్రసారం. 7-0 గం. యం. ఎ. హఫీజ్ గారి ప్రసంగం. 7-15 గం. వార్తా విశేషం. 7-30 గం. ప్రకటనలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ యస్. టి. పాండ్యన్ పార్టీ (గాత్రం) 8-30 గం. మాటపాపెటి. 8-40 గం. శ్రీ ఇ. వి. రామచంద్రన్ (గాత్రం) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 10-0 గం. ముగింపు.

(22-3-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం : 7-30 గం. "స్వాగతం" (రికార్డులు.) 7-35గం. తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 7-55 గం. పిల్లల యిష్టపరులు. బేబి సరోజ, బేబీరాణి రికార్డులు. 8-5 గం. పిల్లలకై ప్రసారం. (తమిళం) 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

(211 మరియు 31.35 మీటర్లు.) మధ్యాహ్నం : 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ కే. యస్. ముత్తయ్య (గాత్రం) 2-0 గం. పిల్లలకై ప్రసారం. (ఇంగ్లీషు) 2-30 గం. భక్తఅరుణగిరి టాకీ రికార్డులు. 2-45 గం. తమిళమున వార్తలు. 2-50 గం. తెలుగులో వార్తలు. 2-55 గం. వాద్యసంగీతం. 3-0 గం. ముగింపు

(211 మీటర్లు.)సాయంకాలం : 4-0 గం. స్త్రీలకై ప్రసారం (ఇంగ్లీషు) 4-30 గం. యూరోపియనసంగీతపు రికార్డులు. 5-0 గం. శ్రీమతి టి. వి. లక్ష్మి (గాత్రం) 5-45 గం. ఏ. ఐ. ఆర్. భజనగోష్టి. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ కే. యస్. ముత్తయ్య (గాత్రం) 6-30 గం. శ్రీమతి టి. వి. లక్ష్మి (గాత్రం) 7-0 గం. అచ్చ తెలుగు (ప్రసంగం) 7-10 గం. నందసమార్ రికార్డులు. 7-15 గం. వాణిజ్యవార్తలు. 7-20 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ కాదై కుడి సాంబశివయ్యరు (వీణ) 9-0 గం. ప్రపంచవార్తల విమర్శ. (శ్రీ యస్. శ్రీరామ్) 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. తదనంతరం 87.34 మీటర్లలో వలె. 10-30 గం. ముగింపు.

(60.98 మీటర్లు.) సాయంకాలం : 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం. విరామం.

(87.34 మీటర్లు.) సాయంకాలము: 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలో వలె6-5 గం. గ్రామీయులకై ప్రసారం. (తెలుగు) 6-30 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. యూరోపియను సంగీతం. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (396 మీటర్లు.) ఉదయం : 7-30 గం. సంగీతం. 7-45 గం. తమిళమున వార్తలు. 7-55 గం. గ్రామఫోను రికార్డులు. 8-20 గం. తేవార విలక్కం (శ్రీ వి. చిదంబర రామలింగంపిళ్లై) 8-30 గం భజన. 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యాహ్నం : 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. స్త్రీలకై ప్రసారం. 2-0 గం. చెంబై, అరియాకుడి, పల్లడం సంబీరావు, చౌడయ్య పట్టమ్మాళ్ రికార్డులు. 2-45 గం.తమిళమున వార్తలు. 2-50 గం.మన్నార్గుడి రాజగోపాల రికార్డులు. 3-0 గం. ముగింపు.

3 వ ప్రసారం సాయంకాలం. 5-0 గం. మదరాసులో వలె. 5-45 గం. కె. యల్. సైగల్ రికార్డులు. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. రామ రామ మహిమ టాకీ రికార్డులు. 6-15 గం. సంగీతపాఠం. 6-30 గం. గ్రామీయులకై ప్రసారం. 7-0 గం. చిత్రకళ గురించి - శ్రీ యస్. కే. గోవిందస్వామి ప్రసంగం. 7-15 గం. వసంత కోకిలం రికార్డులు. 7-30 గం. ప్రకటనలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. మదరాసులో వలె. 9-0గం. పద్మినినాటకం. 9-15 గం. గ్రామఫోను రికార్డులు. 9-20 గం ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 10-0 గం. ముగింపు.

మదరాసు హైకోర్టు

అమ్మకముల పన్ను చట్టం అశాస్త్రీయమా?

అప్పీలు హైకోర్టుకు టాన్సఫరు చేయబడెను

ప్రధాన న్యాయమూర్తి న్యా॥ గౌ॥ బి. సోమయ్యగార్ల ఎదుట

చెన్నపురి, మార్చి 19:—

న్యాయమూర్తులు విశాఖపట్నం జిల్లా కోర్టులో విచారణలో నున్న అప్పీలు ఎ. ఎస్. నెం. 27 ను హైకోర్టుకు మార్చించవలసినదిగ అడ్వొకేట్-జనరల్ గారు దాఖలు చేసిన దరఖాస్తునకు అంగీకరించిరి.

మద్రాసు రాష్ట్రములో తయారుగావింపబడిన వస్తువులమీద తయారుకు అమ్మకముపై పన్ను విధించుటకు యెంతవరకు రాష్ట్రశాసనసభకు అధికారమున్నది అను సందర్భమున విజయనగరం జిల్లా మునసబుగారు అమ్మకములపన్ను నిబంధనలు మద్రాసు రాష్ట్రశాసన సభవారి అధికారమును మించియున్నవని తెలుపుచూ వాది దగ్గరనుండి ప్రభుత్వము వసూలుచేసిన పన్నును తిరిగి యిచ్చివేయవలసినదిగ తీర్పు నిచ్చిరి. వేరుసెనగమూసె, వేరుసెనగపిప్పి వాది ఫ్యాక్టరీలో తయారు చేయబడుచుండెను.

విశాఖపట్నం జిల్లాకోర్టులో దానిపై ప్రభుత్వము తరఫున అప్పీలు దేబడెను. ఆ అప్పీలు విచారణను హైకోర్టుకు మార్చించవలసినదిగ అడ్వొకేటు జనరల్ గారు న్యా॥ లక్ష్మణరావుగారి ఎదుట కోరగా ఈ సందర్భమున మొదటి కోర్టులో వాదియు, రెండవకోర్టులో ప్రతివాదియు అయిన అతనికి నోటీసు ఇవ్వవలసినదిగ న్యాయమూర్తి ఉత్తరువు నిచ్చిరి. ఈ అప్పీలు జిల్లాకోర్టులో జరుగుచున్నది. ఈ విషయమై అనేక సమస్యలు తరువాత రావచ్చునని యందు వలన హైకోర్టు వారి నిర్ణయము అవసరమనియు అడ్వొకేట్ జనరల్ గారు దెలిపిరి. అందువలన ఈ అప్పీలును మదరాసు హైకోర్టుకు మార్చవలసినదిగ అడ్వొకేట్ జనరల్ గారు కోరిన దానికి న్యాయమూర్తులు అంగీకరించుచు వెలవుల ఆధారున విచారణ సాగించవచ్చునని రి.

ప్రభుత్వము తరఫున అడ్వొకేట్ - జనరలును, రెస్పాండెంటు తరఫున బి. గోవిందరాజాచారిగారును వాదించిరి.

మదరాసు హైకోర్టు

అమ్మకముల పన్ను చట్టం అశాస్త్రీయమా?

అప్పీలు హైకోర్టుకు టాన్సఫరు చేయబడెను

ప్రధాన న్యాయమూర్తి న్యా॥ గౌ॥ బి. సోమయ్యగార్ల ఎదుట

చెన్నపురి, మార్చి 19:—

న్యాయమూర్తులు విశాఖపట్నం జిల్లా కోర్టులో విచారణలో నున్న అప్పీలు ఎ. ఎస్. నెం. 27 ను హైకోర్టుకు మార్చించవలసినదిగ అడ్వొకేట్-జనరల్ గారు దాఖలు చేసిన దరఖాస్తునకు అంగీకరించిరి.

మద్రాసు రాష్ట్రములో తయారుగావింపబడిన వస్తువులమీద తయారుకు అమ్మకముపై పన్ను విధించుటకు యెంతవరకు రాష్ట్రశాసనసభకు అధికారమున్నది అను సందర్భమున విజయనగరం జిల్లా మునసబుగారు అమ్మకములపన్ను నిబంధనలు మద్రాసు రాష్ట్రశాసన సభవారి అధికారమును మించియున్నవని తెలుపుచూ వాది దగ్గరనుండి ప్రభుత్వము వసూలుచేసిన పన్నును తిరిగి యిచ్చివేయవలసినదిగ తీర్పు నిచ్చిరి. వేరుసెనగమూసె, వేరుసెనగపిప్పి వాది ఫ్యాక్టరీలో తయారు చేయబడుచుండెను.

విశాఖపట్నం జిల్లాకోర్టులో దానిపై ప్రభుత్వము తరఫున అప్పీలు దేబడెను. ఆ అప్పీలు విచారణను హైకోర్టుకు మార్చించవలసినదిగ అడ్వొకేటు జనరల్ గారు న్యా॥ లక్ష్మణరావుగారి ఎదుట కోరగా ఈ సందర్భమున మొదటి కోర్టులో వాదియు, రెండవకోర్టులో ప్రతివాదియు అయిన అతనికి నోటీసు ఇవ్వవలసినదిగ న్యాయమూర్తి ఉత్తరువు నిచ్చిరి. ఈ అప్పీలు జిల్లాకోర్టులో జరుగుచున్నది. ఈ విషయమై అనేక సమస్యలు తరువాత రావచ్చునని యందు వలన హైకోర్టు వారి నిర్ణయము అవసరమనియు అడ్వొకేట్ జనరల్ గారు దెలిపిరి. అందువలన ఈ అప్పీలును మదరాసు హైకోర్టుకు మార్చవలసినదిగ అడ్వొకేట్ జనరల్ గారు కోరిన దానికి న్యాయమూర్తులు అంగీకరించుచు వెలవుల ఆధారున విచారణ సాగించవచ్చునని రి.

ప్రభుత్వము తరఫున అడ్వొకేట్ - జనరలును, రెస్పాండెంటు తరఫున బి. గోవిందరాజాచారిగారును వాదించిరి.



గుండ్రని ఎరుపుగీతఉండే టయరునే కోరుడు

THE MARK OF SERVICE

INDIA SUPER CYCLE TYRES

ఇండియా సూపరు సైకిల్ టయరులు

ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా

స్థాపితము: డిసంబరు 1911. లిమిటెడ్. ప్రధానకార్యాలయము: బొంబాయి.

ఇండియా అంతటా 130-కి పైబడి బ్రాంచీలు, పే ఆఫీసులు గలవు.

సంపూర్ణముగా భారతీయులచే నిర్వహింపబడుచున్న జాతీయ సంస్థ. మూలధనము, డెపాజిట్లలో ఇండియాలోని జాయింటు స్టాకు బ్యాంకులలో అగ్రస్థానము వహించును.

హోం సేవింగ్సు సేఫ్ అకౌంటు-చెక్కులద్వారా పైకం తీసుకొన వచ్చును. వడ్డీ కలదు. హోం సేవింగ్స్ సేఫ్‌లు కూడ పుచ్చుకొనవచ్చును.

ఇండియాలో ఎచ్చట ప్రయాణం చేసినా రొక్కముగా మార్చుకొన వీలుగు చెక్కులివ్వబడును. వైద్యపరీక్ష లేకుండా భీమా పట్టాలు ఇవ్వబడును

ప్రతివారికి వీలగు పద్ధతిన బ్యాంకింగ్ పరుపాయములు ఏర్పాటు చేయబడును.

దక్షిణ ఇండియాలో బ్రాంచీలు:—అలప్పి, బెంగుళూరు, కొచ్చిన్, కోయంబత్తూరు, ఎర్నాకులం, మద్రాసు, మధుర, పొల్లాచి, తిరుప్పూరు, ఉడమాల్ పేట.

హెచ్. సి. కేవెన్, మేనేజరు.

వ్యాయామక్రీడలు

రంజీట్రోఫీ విజయములతో అఖిలభారత జట్టు పోటీ

పూనా, మార్చి 19:—

రంజీట్రోఫీని గెలిచిన మహారాష్ట్ర క్రికెటుజట్టుకును, అఖిలభారత క్రికెటుజట్టుకు క్రికెటుపోటీ యీస్టరు సెలవులలో జరుపవీర్పాటు గావించవలెనని మహారాష్ట్ర క్రికెటుసంఘము ఇండియా క్రికెటు క్లబ్బుకు వ్రాసినట్లు తెలుస్తున్నది. ఈ పోటీ జరుగుట నిశ్చయమైతే బొంబాయి బ్రాంతోర్ను స్టేడియమునందు జరుగునని కూడా తెలుస్తున్నది.

ఆగాఖాన్ హాకీ పందెములు

బొంబాయి, మార్చి 19:—

ఆగాఖాను హాకీ పందెముల ప్రిలిమినరీ రౌండులో యీవాళ ఖాటాస్పోర్టుక్లబ్బు బొంబాయి జింఖానాను 5-0 గోలులతో ఓడించెను. (అ. ప్రె.)

జీవకారుణ్య సంఘవార్షికసభ

యస్. పి. సి. ఏ వార్షికసభ రేపు 21 వ తేదీ సాయం 5-30 గం. బ్యాంక్వెటింగు హాలులో జరుగును. సర్ జార్జి బోగ్ గారు అధ్యక్షత వహింతురు.

శ్రీ సమర్థ సాంప్రదాయ భజనసభ:—వైదిక యాజమాన్యమున, మదరాసు గోవిందప్పనాయుని పీఠిలోనుండు శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయపు సత్రములో రేపు 21 తేది శుక్రవారం సాయంత్రం 6 గంటలకు మద్రాసు కాలేజి ఆఫ్ యిండియన్ మ్యూజిక్ విద్యార్థులచే సంగీతకచ్చేరి జరుపబడును.

ప్రిన్సిపాలుజానుగారికి సన్మానపు టేర్పాటులు

గుంటూరు, మార్చి 18:—

గుంటూరు ఆంధ్రక్రిస్టియన్ కళాశాల ప్రధాన ఆచార్యులగు శ్రీ. బి. సి. హెచ్. జాన్ యం. ఏ. గారు వారు పదవినుండి విరమించుకొనుటకు పూర్వము వారి గౌరవార్థము వారికి సన్మానము చేయ

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస సంఘాధ్యక్షుని అరెస్టు

ఆంధ్రపత్రిక

1941 సం. మార్చి 20 తేది గురువారము

మలబార్ వీగోనబ్బు

శ్రీకాకుళం మహిళాసంఘ వార్షికోత్సవము

అధ్యక్షురాలు సబ్ జడ్జీగారిసతి మధ్యనున్నారు.

ఫైనాన్సుబిల్లు

అసెంబ్లీలో చర్చ

సప్రూగారి సలహాను జేమ్సుగారు ప్రస్తుతించుట

ఢిల్లీ, మార్చి 18:—

ఢిల్లీ అసెంబ్లీలో బడ్జెటును గూర్చి జరుగుచున్న చర్చ సందర్భములో సర్ యస్. ఇ. జేమ్సుగారు తిరిగి యుపన్యసించును ఇట్లు చెప్పిరి.

సర్ తేజబహదూరు సప్రూగారు చెప్పినట్లుగా ఇంగ్లాండు ప్రభుత్వం తరఫున మాట్లాడగల్గిన ప్రతినిధులు ఇండియాకు రావలెను. ఇచ్చటి భారతీయ నాయకులతో వారు మాట్లాడవలెను. అట్టి సంప్రదింపులవల్లనే దేశములో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగిపోగలదు. ప్రతిష్టంభన తొలంగనియెడల యీదేశములోని ప్రజలతో డ్రాటు యుద్ధసహాయార్థం పూర్తిగా లభింపజాలదు ప్రజాప్రతినిధులను ప్రముఖులు ప్రభుత్వకార్యనిర్వాహకులుగా నియమింపబడవలెను. వారు ప్రభుత్వానికి అంతరంగికులుగా విశ్వాసపాత్రులుగా స్వీకరింపబడవలెను.

యుద్ధ విషయములో ఒక అడ్వయిజరీ కమిన్సిలు నైపాయికి ఏర్పడవలెను. ఈసలహాసంఘములో భారతీయప్రముఖులు నియమింపబడవలెను. యుద్ధమునకై జరుగుచున్న ఏర్పాటులను గూర్చి వారిద్వారా ప్రజలకు తెలియజేయబడుచుండును. ఈ విధంగా సంస్థానాలు, రాష్ట్రాలు ఏకముఖంగా నిలువబడినట్లుతాము వైషమ్యములు లేకుండా వృద్ధిపొందగలవు

సర్ జియా ఉద్దీనుగారు

సర్ జియా ఉద్దీనుగారు కొన్ని కొత్త పాటలనుపాడిరి. యుద్ధసమయంలో అప్పు తీర్చడమెగుకు? అన్నారు. లోటు వచ్చిన పైకం అంతా బుణంచేసి భర్తీచేయరాదు" అన్నారు "మనకు నీలయిన దే మనతీర్చవలెను మిగిలినది మన తరువాత తరాలవారు తీర్చాలి". అన్నారు. గవర్నమెంటువారి వ్యయము హెచ్చినకొలదీ ప్రజల ఆదాయము కూడా హెచ్చుచున్నదన్నారు. కనుక ప్రజలకు పన్నులు చెల్లించే సామర్థ్యం కూడా హెచ్చుచున్నది. యుద్ధావసరములకై సామగ్రులను సమకూర్చుచేసే డిపార్టుమెంటువారు 75 కోట్ల సరకును సాలీనా కొనుచున్నారు. ఆదేశం దేశంలోనివారికి అమ్మిస్తోంది. కనుక దేశంలో ప్రజల ఆదాయం వృద్ధియగుచున్నది. ఈ దేశంలో సంపాదించేవాడు ఒకడుండేవాని ని ఆశ్రయించుకొని జీవించే బంధువులు ఆప్తులు అగు నిరుద్యోగులు కొందరు ఉంటారు. ఇటువంటి ఖర్చు భారము కొనరాని పన్నువంటిది. ఇటువంటి భారం అయితోపాటాజ్యాలలో లేదు.

ఈ దేశంలో మందుగుండు సామానులను ఎక్కువగా తయారుచేయుటకు పూనుకొనుచున్నందున ఆర్థికంతో చాలా పనిఉన్నది. ఈ అత్రకం తెచ్చుటకై అమెరికాకు జోపలసిన అవసరంలేదు.

ఉక్కుపరిశ్రమకు, నేతపరిశ్రమకు పన్నులు

ఈ యుద్ధసమయంలో ఉక్కు ఫ్యాక్టరీలున్నూ, నేత పరిశ్రమయున్నూ, చాలా వృద్ధిలోకి వస్తు వ్యాపారం విజృంభిస్తోంది. కనుక, ఆ రెండు పరిశ్రమల ఉత్పత్తి సరకునకు పన్ను విధించవచ్చును.

దేశంలో జీవితావసరమైన వస్తువుల వెలలు [illegible] మూడవలెను. ఎప్పటికప్పుడు రేడియో ద్వారా ధరలను ప్రకటించవలెను.

బెంగాలు రాష్ట్రపు జనాభా లెక్కలు అక్రమమైనవి

బెంగాలులో మహమ్మదీయుల జన సంఖ్య ఎక్కువగా కన్పించవలెనను ఉద్దేశముతో దొంగ జనాభా లెక్కలు తయారు చేయబడెను. కనుక 1941 సం॥ము జనాభా లెక్కలు సరియైనవి కావని గ్రహించవలెను. ఆ లెక్కలను సర్కారు రిపోర్టులలో ప్రమాణముగా గ్రహింపరాదు. నేడు యీ అసెంబ్లీసభలో ప్రతిపాదింపబడిన క్రొత్త సుంక నిర్ణయ చట్టములను రెంటిని ప్రతిపాదించుట తగదు, అందుకు కాలము దాటిపోయినది.

ఫలాహారానంతరం తిరిగి ఉపన్యసించుచు జయాఉద్దీనుగారిట్లు చెప్పిరి.

యుద్ధానికి సరకులను సప్లయిచేసే డిపార్టుమెంటులోని ఆఫీసరులకు సైనికాధికారుల బిరుదులను యివ్వడం అక్రమం. ఆ బిరుదులకు గౌరవం అందువల్ల పోతుంది.

అమరేంద్రనాథ చటోపాధ్యాయగారు

దేశముయొక్క ఆర్థికాభివృద్ధికి ఒక నిర్ణీత కార్యక్రమము తయారు చేయబడవలెను. అట్టిది త్వరలో తయారు చేయబడునని వ్యాపార శాఖాసభ్యుడు నాగ్దానం చెయ్యవలెను. భారతదేశాన్ని రక్షించుటకు తగినంత ఆయుధ సామగ్రి యీదేశంలో ఉన్నదా? ఆసంగతి లెక్కచూచుకొన్న పిమ్మటనే ఎక్కువగాఉన్న ఆయుధ సామగ్రిని యుద్ధావసరములకై ఇండియానుండి గొనిపోవచ్చును. చటోపాధ్యాయగారు గంటకు మించి మాట్లాడిరి. ఇంకను మాట్లాడుచు ఇట్లు చెప్పిరి. కాంగ్రెసువాదులు వాక్స్వాతంత్ర్యంకొరకై పోరాడుచున్నారు.

సభలో కేకలు:—"సభలో కొందరు సభ్యులింకను మాట్లాడ గోరుచున్నారు. వారుకూడా వాక్స్వాతంత్ర్యం కావలెనను చున్నారు." (సభలో నవ్వు.)

చటోపాధ్యాయగారు గవర్నమెంటువారి డిపార్టుమెంట్లను ఒక్కొక్కటిగా పరిశీలిస్తే రెండుగంటల కాలం పట్టును. (సభలో మరింత నవ్వు).

అంతట సర్ జఫ్రుల్లాఖానుగారిట్లు చెప్పిరి. సభలో అన్నిపక్షాలవారును తమ యుపన్యాసములను గురువారం మధ్యాహ్నం ఫలాహారం వేళకు ముగించాలి. కాంగ్రెసు సేమనలిస్టు నాయకుడు అనీగారును, ముస్లింలీగు నాయకుడు సవాజ్జదాలి యాకతు ఆలిగారును తప్పతదితరులు పైరీతిగా ఉపన్యాసాలు ముగించాలి. ఆ నాడు ఫలాహారానంతరము వారిద్దరును ఖుజానాశాఖా సభ్యుడును ఉపన్యసించాలి. ఆర్థిక చట్టములోని క్లాజులనిమర్శ శనివారం నాటికి ముగియవలెను.

ఈపద్ధతికి సర్ హెన్రీగిడ్నీగారు ఆక్షేపించిరి. మిగిలిన సభ్యులను నోరుమూయించి అని ఆజ్ఞాపించినట్లుగా ఉన్నదన్నారు.

నుడ్డికాలీఖానుగారు ఉపన్యసిస్తు నైస్రాయికి నాయకులకు జరిగిన సంభాషణలను వివరించిరి.

ఆయనఉపన్యాసం ముగించక మునుపే సభముగిసెను.

సభ తిరిగి గురువారం సమావేశ మగును.

శ్రీ ఆంజనేయస్వామి ప్రతిష్ఠ

సెల్లూరు, మార్చి 17:—

శ్రీ మౌనానంద సరస్వతీ స్వాములవారిచే (కర్నూలు) చెప్పల్లిపన్నిహిత గ్రామమైన బెల్లంవారిపాళెంలో శ్రీ ఆంజనేయస్వామి ప్రతిష్ఠను లేబరు కమిషనరుగానైన శ్రీ రామకృష్ణ ఐ. సి. యస్. గారు చేయించినారు. ఈ తరుణమందు రామకృష్ణ ఐ. సి. యస్. గారు సుమారు 3000 మూడువేల మందికి అన్నప్రదానం గావించినారు. (స్వ. వి.)

సింధు అంసెబ్లీ

బుణపరిష్కార చట్టమున తామోదము

భూమితనఖాబ్యాంకు ఏర్పడవలసిన అవసరము

కరాచీ, మార్చి 18:—

సింధురాష్ట్రం అసెంబ్లీసభలో బుణపరిష్కారచట్టము మూడు ప్రతిపాదనలు జరిగినవి. 2 గంటలలో 2 వ ప్రతిపాదన, 3 వ ప్రతిపాదన ముగిసినవి. ఈ చట్టము ఆమోదింపబడింది.

వ్యవసాయదారులకును వారికి బుణము లిచ్చిన బుణదాతలకును గల బుణసంబంధమైన తగాదాలను పరిష్కరించుటకు యీ చట్టము ఉద్దేశింపబడినది. అసలున్ను వడ్డీయున్ను కలిసి అసలు రెండింతలు దాటివయెడల, రెండింతలకు మించిన మొత్తము బుణదాతకయిప్పించబడదు. అదివరకే అసలుకు రెట్టింపుమొత్తము బుణదాత వసూలుపొందియున్నయెడల ఇంకను వెల్లడింపబడక బాకీపడియున్న అసలుకు వడ్డీపుచ్చుకొనుటకు వీలులేదు. ఇట్టిబుణములను పరిష్కరించుటకు మధ్యవర్తిత్వాధికార మండలులు నియమింపబడును. ఇట్టి బుణ పంచాయితీబోర్డులో ఒక ఆఫీసరు ఉండును. అతనికి జిల్లాకోర్టులతాలూకు అడ్వయిజర్లు ఇద్దరు సహాయకారులుగా నుందురు. ఎంతవడ్డీ పుచ్చుకోవచ్చునో యీ బోర్డు నిర్ణయించును. నూటికి సాలుకు రు 9 లు చొ॥ వడ్డీ మాత్రమే కట్టబడును. ఈ రుణ పంచాయితీ మండలి రూ 50 వేలకు మించని బాకీ మొత్తమును పరిష్కరించుటకు అధికారం కలిగియుండును. రూ 8 వేలు తరకు భూశిస్తు చెల్లించే ఆసాముల తాలూకు వ్యవహారమును యీ పంచాయితీ బోర్డులు పరిష్కరించుటకు అధికారము కలిగియుండును.

రెవిన్యూ శాఖామంత్రి నికర్దాసు వజీరాణిగారిట్లు చెప్పిరి.

భూతనఖా బ్యాంకులు ఏర్పడిన యెడలనే యీచట్టము రైతులకు ఎక్కువ లాభకారి కాగలదు. (అ. ప్రె.)

బెజవాడతాలూకా ప్రథమ యువజనమహాసభ

పెనమలూరు, మార్చి 16:—

16—3—41 సాయంత్రం 3 గంటలకు పెనమలూరులో బెజవాడతాలూకా ప్రథమ యువజనమహాసభ కృష్ణాజిల్లా రైతుసంఘ ప్రధానకార్యదర్శి అనుమర్లపూడి సీతారామారావుగారి అధ్యక్షతను జయప్రదముగా జరిగింది. కృష్ణాజిల్లా మహిళాసంఘ సహాయ కార్యదర్శిని శ్రీమతి కాట్రగడ్డ హనుమాయమ్మగారు మహాసభను ప్రారంభించిరి. జిల్లా యువజనసంఘ అధ్యక్షులు, కార్యదర్శి మొదలగు యువజననాయకులు వుపన్యసించిరి. తాలూకాలోని వివిధ ప్రాంతములనుండి పరిసరగ్రామాదులనుండి 2 వేలకుపైగా యువకులు అరుదెంచిరి. పెడన యువజనసంఘం వారు వ్యాయామప్రదర్శనములు కావించిరి. రాబోవు సంవత్సరమునకు శ్రీ రావి వెంకట సుబ్బారావు (మద్దూరు) గారిని అధ్యక్షులుగాను శ్రీ గవిర్నేని వెంకట సుబ్బారావు (పోడవరం) గారిని కార్యదర్శిగాను శ్రీ ఆగవపల్లి కృష్ణమూర్తిగారిని సహాయకార్యదర్శిగాను మరి 6 గురు వర్కింగు సభ్యులను ఎన్నుకొనిరి. (జి. వి.)



విద్వాన్, ఉభయభాషా ప్రవీణ బ్ర॥ వే॥ వెల్లలూరు వేంకటరాఘవశర్మగారు ఎం. ఓ. ఎల్

"నన్నెచోడ మల్లిఖారునుల భాషాప్రయోగవిషయములను, వ్యాకరణదృష్టితో పరిశోధించుచు నన్నయ – పాల్కురికి సోమన్న తిక్కనాదుల భాషతోబోల్చి విమర్శించుచు నన్నయకంటె నన్నెచోడదేవుడే ప్రాచీనుడనదగియున్నది యని వ్రాసిన వీరివాద గ్రంథమునంగీకరించి మదరాసు విశ్వకళాపరిషత్తు వారు వీరికి యం. ఓ. యల్. Master of Oriental learning) అను పట్టమునిచ్చిరి. ఈపట్టము పి. హెచ్. డి పట్టమునకు సమానమును ప్రాచ్యవిద్యా పట్టములలో నత్యంతోత్తమమైనది. ఆంధ్రము గూర్చి పరిశోధించి పట్టముల బడసినవారితో వీరే ప్రథములు (ఆంధ్రవిశ్వకళాపరిషత్తువారు నిందాకా నెవ్వరుగాని యీపట్టము బొందినట్లులేదు.) వీరు ప్రకృతము బెంగుళూరు సెంట్రల్ కాలేజిలో నాంధ్రభాషోపన్యాసకులుగానున్నారు.

బొంబాయి రాజకీయనాయకుల సభ

నిర్మాణసూచనలు శూన్యం

డాక్టరు అరండేలు అభిప్రాయములు

మదరాసు, మార్చి 18:—

ఈ మధ్య బొంబాయిలో సర్ తేజ బహదరు సప్రూగారి అధ్యక్షతకింద జరిగిన రాజకీయనాయకుల సభలో ఆమోదింపబడిన తీర్మానాలనుగురించి న్యూ యిండియా లీగు అధ్యక్షుడు డాక్టరు జార్జి ఎన్. అరండేలుగారిలాగు ప్రకటించారు.

బొంబాయిలో జరిగిన రాజకీయ నాయకుల సభలో చేయబడిన తీర్మానాలు ఉపన్యాసాలు పిటి ప్రాముఖ్యతనుతగ్గించదగిన వక్కమాటనుకూడా నేను వ్రాయను. ప్రస్తుతం బ్రిటిషువారున్నూ, భారతీయులున్నూ చేయవలసిన ఘనకార్యాలు చాలా వున్నాయి గాని వాటినిగురించి యీసభవారెట్టి సూచనలను చేయలేదు. అందువల్ల నాకు చాలా ఆశాభంగం కలిగింది. ఈ తీర్మానంలో ప్రోత్సాహకరములున్నూ, నిర్మాణసాధకములున్నూ అయిన సూచన లేవీలేవు. ఇండియాప్రభుత్వ సంఘమునుగురించిన్నీ అసంఘంశాఖల నన్నిటినీ భారతీయులకు వశపరచడంగురించిన్నీ వీరు చేసిన సూచనలు చాలా ముఖ్యమైనవే. దేశరక్షణశాఖాధికారిగా వక భారతీయుడే వుండాలి. భారతదేశంలో వివిధపార్టీలవారు కలసి అంగీకరించి దేశానికి తగినరాజ్యాంగవిధానమును సిద్ధపరచవలసున్నూ బ్రిటను దొరతనంవారు ఇండియాస్వరాజ్యమును గురించి చేసిన వాగ్దానాలను నేరవేర్చవలసున్నూ కూడా వెంటనే జరగాలి.

ఇప్పుడు కొప్ప అవకాశం కలిగింది గనక ఘనకార్యాలన్నీ యిప్పుడే జరగాలి. ఈతీర్మానం ప్రస్తుతస్థితికి మాత్రమే సంబంధించినదిగా వుంది. దీనిలో ఉన్న తాళయాలు గురించి సూచనలేవీ లేవు. బ్రిటిషువారున్నూ భారతీయులున్నూ యీ కొప్ప అవకాశమును పోగొట్టకొనగూడదు.

యుద్ధం ముగియగానే ఇండియా ప్రభుత్వ స్వరూపం పూర్తిగా మారిపోతుంది. గనుక దీనిని గురించి ఆలోచించడం ముఖ్యమైన పనికాదు. యుద్ధం ముగిసిన తరువాత నియమితకాలంలోగా ఇండియాలో స్వపరిపాలనం యేర్పరచబడును అని వెంటనే దొరతనంవారు స్పష్టంగా ప్రకటించడమే మిక్కిలి ముఖ్యమైనపని.

ముస్లింలీగు కాంగ్రెసు హిందూమహాసభలును మూడుపార్టీలవారు కలిసి సమాధానం కుదుర్చుకోవాలని కోరడమనకండరికీ ముఖ్యకర్తవ్యమైవుంది. మనకోరికను వారు వింటారా? అని మనం ఆలోచించగూడదు. గాంధిమహాత్మునిఅహింసాసిద్ధాంతం తాత్కాలికమైపనికాదు. అది సుస్థిరమైనదిగనక మహాత్ముడు దానిని వదలడనే నాకు తోస్తుంది. కాంగ్రెసువారు తనతో సంబంధమును వదులుకొని బొంబాయిసభవారు చెప్పినరీతిగా పనిచేయడానికి మహాత్ముడంగీకరించవచ్చును గాని తాను అహింసనువదలడానికి కన్నుమూసి అంగీకరించడు. భారతప్రభుత్వసంఘంలో మార్పులను మహాత్ముడసలే లెక్కచెయ్యడు. అహింస ప్రపంచానికంతటికి సంబంధించిన శాశ్వతమయిన దివ్యజ్యోతి. మహాత్ముడు దానిమీదనే ఆధారపడివున్నాడు గాని ఇండియాప్రభుత్వసంఘంమీదను, ఇండియా బ్రిటను దేశాలసంబంధంమీదను ఆధారపడివుండలేదు. మహాత్మునికి అహింస యెంత ముఖ్యమో జిన్నాగారికి పాకిస్థానుకూడా అంత ముఖ్యమయినది. మహాత్ముడు అహింసను వదలడు, జిన్నాగారు పాకిస్థానును వదలరు. కాబట్టి మహాత్ముడున్ను జిన్నాగారున్ను కలసి మాట్లాడదగినసమానవిషయం లేవిలేవు. వీరుకలిసిమాట్లాడరు.

ప్రస్తుతం భారతీయులకుతగిన నాయకుడు లేడు. దేశంలో మిక్కిలి హెచ్చుమంది ప్రజలకు సత్యాగ్రహంమీద నమ్మకంలేదు. భారతీయుల సక్కును గురించి ఈ నాయకులు బొంబాయిలో నిష్కర్షగా ఒక ప్రకటన చేసివుంటే కోట్లకొలది భారతీయులు వీరి పక్షమున చేరివుందురు. ఆ ప్రకటన కొద్దిగాను సంక్షిప్తంగాను సమగ్రంగాను వుండవలెను. దానిని తరువాత ఆచరణలోకి తీసుకొని రావలెను.

నెత్తురు కారే చిగుళ్లయెడ అశ్రద్ధగా నుండకుడు

★

....అవి పయోరియాను దారితీయవచ్చును!

★

ఫర్హాన్సు తో మీ పండ్లను కాపాడుకొనుడు

ఫర్హాన్సు వాడించో పయోరియా రాదు తిమ్మిరి పదార్థం గలదు

చిగుళ్లు నెత్తురుకారుట చిన్నతనములోనే పండ్లు ఊడుటకు కారణభూతమైన ఆ భయంకర వ్యాధి పయోరియా యొక్క ప్రథమచిహ్నములు కాకుమ్మును. పయోరియాను నివారించుటకు చిగుళ్లు చాలా ఆరోగ్యంగా వుండాలని మీ దంతవైద్యుడు చెప్పును. డా॥ ఆర్. జె. ఫర్హాను గారి సూత్రప్రకారం, చిగుళ్లను బలపరచగల ఒకానొక వస్తువు ఒక ఫర్హాన్సు టూత్ పేస్టునందు మాత్రమే కలదు. ఇదేవస్తువును అనేక దంతవైద్యులు వాడుతూ ఉంటారు. మీ దంతవైద్యుని కలుసుకొని సలహాప్రకారం నడుచుకోండి. ప్రొద్దునా, సాయంత్రం, ఫర్హాన్సు వాడండి. ఈ టూత్ పేస్టు పండ్ల పైమకిలిని కూడ తొలగించి మత్యములవలె చేయును. ఫర్హాన్సు వాడుట ఇవాళే ప్రారంభించండి. 40F12

Forhan's TRADE MARK FOR THE GUMS "BRUSH YOUR TEETH WITH IT"

"BRUSH YOUR TEETH NOW WITH FORHAN'S" R.J. Forhan D.D.S

మహాత్ముడు మూడు హరిజన పత్రికలను మళ్లీ ప్రకటిస్తాడు

మార్చి ఆఖరువారంలోనో, ఏప్రిలు మొదటివారంలోనో వెలువడుతాయి

వార్ధా, మార్చి 20:—

గాంధిమహాత్ముని కార్యదర్శి మహాదేవదేశాయిగారు బొంబాయిలో యీవాళ ప్రొద్దున్న యిక్కడికి వచ్చారు.

గాంధిమహాత్ముడు ఇంగ్లీషులోను, గుజరాతీలోను, హిందీలోను మళ్లీ హరిజనపత్రికలను మార్చినెల ఆఖరువారంలోగాని, ఏప్రిలునెల మొదటివారంలోగాని ప్రకటిస్తాడు అని రూఢిగా తెలిసింది.

గుజరాతీ హరిజన వారపత్రిక యీనెల 22 వ తేదీని, ఇంగ్లీషు హరిజన వారపత్రిక యీ నెల 23 వ తేదీని వెలువడుతాయి అని ముందువచ్చినవార్తలో ఉన్నది.

తేదీలసంగతి పూనాలో హరిజనపత్రికల కార్యాలయంలో విచారించగా యింకా నిర్ధారణగా తెలియలేదని చెప్పిరి. (అ. ప్రె.)

సత్యాగ్రహం

(*)

శ్రీ ప్యారీలాలుగారికి 6 నెలల విడిఖైదు

వారు తనచర్యను సమర్థించుట

(బి) తరగతి సిఫారుసుచేయబడిరి

వర్ధాగంజ్, మార్చి 19:—

గాంధిమహాత్ముని కార్యదర్శి శ్రీ ప్యారీలాలుగారు దేశరక్షణ నిబంధనలక్రింద 6 నెలల విడిఖైదు విధింపబడిరి మేజిస్ట్రేటువారికి (ఎ) క్లాసు సిఫారుసుచేసెను.

మహాత్ముని కార్యదర్శి శ్రీ ప్యారీలాలుగారి కేసులో మేజిస్ట్రేటు సబ్ ఇన్‌స్పెక్టరు బాపూరావుగారిని విచారణజేసి దేశరక్షణ చట్టం సెక్షను 38 దానితో నిబంధన 34 కలిపి వాటిక్రింద నేరం మోపెను.

కోర్టువారి యెదుటి దాఖలుచేయబడిన దీర్ఘమైన వ్రాత వాఙ్మూలంలో శ్రీ ప్యారీలాలుగారు యిట్లు దెలిపిరి మూడునెలలు జెయిలులో చింతనజేయుటవల్ల వెనుక నేను తీసుకొన్న వైఖరియును యుద్ధంపట్ల కాంగ్రెసువైఖరియును సరియైనదనినాకు బాగా విదితమైనది. దౌర్జన్యము నంతటిని అహింసా పద్ధతితోనే ప్రతిఘటించవలె నని విశ్వాసంస్థిరమయ్యెను. నాజీతత్వం ఫాసిజం అత్యంత ఉపద్రవకరమేగాని, బ్రిటిషుసామ్రాజ్యతత్వం తాపివచనాలతో నిజస్థితిని మరుగుపరచి మనలమోసపోవునట్లుజేస్తున్నది. మనలోసాంఘిక విభేదాలుండుటల నిజమే అయినప్పటికిని యీచీలికలుపెంచి దానివల్ల లాభం పొందునట్టి మూడో పక్షము యుండువరకు యీపరిస్థితి తప్పనిసరి యగుచున్నది. బ్రిటిషుప్రభుత్వం కంటె కాంగ్రెసు నిమ్నజాతులయోగక్షేమాన్ని బాగా కాపాడుటకు సంసిద్ధతనూపియున్నది. బ్రిటిషువారిహక్కులను కాపాడుకోవలసియుండు!ననువాదనను ఆలోచిస్తే దానివల్ల భారతీయుల యోగక్షేమానికి తప్పక భంగ మగునని విదితమగును. ఈయుద్ధములో సహాయపడుటవల్ల భారతదేశానికి యేమిప్రయోజనం చేకూరను. సర్వదౌర్జన్యమును అహింసాపద్ధతి మూలముననే ప్రతిఘటించుట యుక్తము. అట్టిపద్ధతియే సత్యాగ్రహానికి సాధనముగా నున్నది. అహింసామార్గమున విశ్వాసంగల భారతీయులందరికి కారాగృహములలోతప్ప వేరే తావులేదు. (అ. ప్రె.)

* * *

పండిత డబ్ల్యూ. వి. బి రామలింగంగారికి శిక్ష

రెండునెలలకఠినశిక్ష రూ 50 జరిమానా

కటకం, మార్చి 19—

ఒరిస్సాలో కాంగ్రెసు ప్రభుత్వం తోజాలలో సహకార శాఖయందు వెనుక సలహాదారుడుగా నుండునట్టియు కార్మిక నాయకుడు నగు పండిత డబ్ల్యూ. వి. బి. రామలింగంగారికి సత్యాగ్రహ నేరమునకై బరంపురం జాయింటు మేజిస్ట్రేటు రెండునెలల కఠినశిక్షు రూ 50 జరిమానా ప్రత్యామ్నాయముగా మరొకనెల శిక్షు విధించెను.

పండిత రామలింగంగారు కోర్టులో యీ క్రిందివాఙ్మూలము నొసగిరి. యుద్ధంప్రారంభం కాగానే బ్రిటిషు ప్రభుత్వాన్ని యిబ్బంది పరుచుకుండుటకు కాంగ్రెసువారు మంత్రి పదవులనుండి విరమించి రాజకీయ ఆందోళనమునకూడా కొంతవరకు మానిరి: ప్రభుత్వంతో సమాధానమార్గమురి కాంగ్రెసు రాజీ దేసికొనయత్నించెను. కాని ప్రయోజనంలేకపోయెను. ప్రభుత్వం కాంగ్రెసుకోర్కెలనుతృప్తిపరుపక పోయెను. దానివల్ల అహింసామార్గమున కాంగ్రెసు పోరు సాగింపవలసివచ్చినది. దేశీయులహక్కులను రక్షించుకొనునిమిత్తం ప్రస్తుత సత్యాగ్రహోద్యమం జరుపబడుచున్నది. దౌర్జన్యము, యుద్ధమును ప్రతిఘటించుటకు ప్రతి భారతీయునకు అహింసతో కూడిన సత్యాగ్రహ మొనర్చుటతప్ప వేరు సాధనంలేదు. (అ. ప్రె.)

* * *

సినీమా ఆపరేటరు పరీక్షకులు

మద్రాసు, మార్చి 19:—

మదరాసు రాష్ట్రమునందు సినీమా ఆపరేటరుల పనితీరులు చేసి, వారికి అర్హతా సర్టిఫికేటులను యిచ్చుటకు యీ దినువారిని బోర్డు సభ్యులుగ మార్చి 15 తేదీనుండి ప్రభుత్వంవారు నియమించిరి.

చీఫ్ ఎలెక్ట్రికలు ఇంజనీరు లేదా వారు నియమించు యింకొకరు, డింపా టెహరానిగారు (న్యూ టోనుస్టూడియోసు) సి. పుల్లయ్యగారు, బి. ఎన్. రెడ్డిగారు, ఇ. జె. జగన్నాథం (వేలుపిక్చర్సు).

క్రొత్త ప్రకటనయొక్క మరతులు

1. యుద్ధం ముగిసినతరువాత నిర్ణీతకాలంలోగా యిండియాలో సంపూర్ణ బాధ్యతాయుత స్వపరిపాలనం యేర్పరచబడునని బ్రిటనుదొరతనంవారు వెంటనే స్పష్టంగా ఒక ప్రకటన చేయవలెను.

2. యుద్ధం ముగియగానే భారతదేశంలో వివిధపక్షాల నాయకులు కలిసి దేశానికి తగిన రాజ్యాంగవిధానమును సిద్ధపరచవలెను.

ఇప్పుడు జరుగుతూవున్న యుద్ధం భారతదేశానికి సంబంధించినదే గనుక భారతీయులందరు వెంటనే సర్వవిధములా యుద్ధంలో మనఃపూర్వకంగా దొరతనంవారికి సహాయం చేయవలెను. ప్రపంచంలోఅన్ని దేశాలలోను స్వపరిపాలనం యేర్పడవలెనని మనం కోరుతున్నాం గనక మనకోరిక నెరవేరడానికి యుద్ధంలో సహాయం చెయ్యడమనకుముఖ్య కర్తవ్యమే. యుద్ధం ముగిసిన తరువాత ఇండియాలో అధినివేశన స్వపరిపాలనము యేర్పరచబడునని బ్రిటనుప్రభుత్వ ప్రతినిధులు ప్రకటన చేసినమాట నిజమే కాని అవిశ్వాసపు బొగాని నిర్ధారణంగా వారు మళ్లీవక ప్రకటన చెయ్యవలెను. అమెరికా అధ్యక్షుడు చేసిన గంభీరమైన ప్రకటనవంటి ప్రకటనను బ్రిటను ప్రధానమంత్రి యిండియాను గురించి చెయ్యవలెను"

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.